సాహితీ గత వారంలోకి తొంగి చూద్దాం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 64, పేజీలు : 12 వెల : 6.50

పెళ్లికానుకలో హోమ్ థియేటర్ బాంబు..
వరుడు సహా ఇద్దరు మృతి
ఇంగ్లీషు మాట్లాడితే రూ.89 లక్షల జరిమానా
5లో


మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్

## భారత్ భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

### ప్రధాని మోడీతో వాంగ్చుక్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** భారత్‌లో రెండురోజుల పర్యటనకు వచ్చిన భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్ ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. విభిన్న రంగాల్లో ఆర్థిక పరస్పరసహకారం కూడా పెంపొందించుకునేందుకు ఈ భేటీలో చర్చలు జరిగాయి. థింపుప్రాంతంలో చైనా తన పరిధిని విస్తరించు కోవడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో భూటాన్‌రాజు రెండురోజుల భారత్ పర్యటన ఇపుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. లోటే త్సే రింగ్ ఇటీవల డోక్లామ్ ట్రైజంక్షన్‌పై చేసిన వ్యాఖ్యలు కొంత వివాదాస్పదంగా మారిన సంగతితెలిసిందే. హిమాలయదేశంగా చెపుతున్న భూటాన్ ఇపుడు చైనాకు చేరువ అవుతున్నట్లుగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే పైకి మాత్రం సరిహద్దు వివాదంపై తమ ≫2

# సాగుకు మరింత సాయం



### సేంద్రియ విధానాలకు ప్రోత్సాహం
### వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు
### సహకార సంఘాల ద్వారా వ్యవసాయ పరికరాల కొనుగోలు: సీఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్4 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి కీలక ఆధాయ వనరుగా వ్యవసాయరంగం ఉందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక ఫలితాలను సాధించాలన్నదే ప్రభుత్వ కీలక ఉద్దేశమని తెలిపారు.సాగు విధానాల్లో సేంద్రీయ పద్దతులను ప్రోత్సహిస్తునే, యాంత్రిక సాగు పద్దతులకు సహకారిస్తాన్నారు.రైతు భరోసా కేంద్రాల పరిధిలో వైఎస్సార్ యంత్రసేవ కింద ఇస్తున్న పరికరాలు,యంత్రాలు అన్ని కుడా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.రైతులకు దేశచరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను,పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.సాగువిధానాల్లోను రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీక సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సేంద్రీయ వ్యవసాయ విధానాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ వ్యవసాయ ఉత్పత్తులను సాధించే దిశలో నూతన సాగుపద్దతులను ప్రోత్సహిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులు బాటు కలిపించామన్నారు.ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు,రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్ఠంగా రూ.12 లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్ఠంగా రూ.1.20 కోట్లు నుంచి రూ. 1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది.యంత్రిక పరికరాలను రాయితీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు.వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించాలన్నారు.ఆ దిశలో అవస రమైన చేయూతను రైతులకు ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్స హిస్తునే,ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్దతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు..ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లును సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు.గత ప్రభుత్వాలు వ్యవసాయ పని ముట్లుకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంబించాయో, ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియవలసి ఉందన్నారు.పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా, ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ≫2

# లెక్కతప్పని 'సంక్షేమం'

### ముందుగా ప్రకటించినట్లే పథకాలు అమలు
### 2023-24 సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఎం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఎక్కడా లేని విధంగా ముందుగానే ఫలనా నెలలో సంక్షేమ పథకాల లబ్దిని అందిస్తామని ప్రకటించి అమలు చేస్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు),సమాచార,పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డితో కలిసి జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డీబీటీ,నాన్ డీబీటీ) రూ.2,96,148.09 కోట్లు అన్నారు.నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఏప్రిల్2023లో జగనన్న వసతి దీవెన,వైఎస్సార్ ఈబీసీ నేస్తం,మే2023లో వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన(మొదటివిడుత), వైఎస్సాఆర్ కల్యాణమస్తు, షాదీతోపా(మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్సకార భరోసా, జూన్‌లో 2023లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజన దారులకు లబ్ది అందజేస్తారు. జూల్2023లో జగనన్న విదేశీవిద్యాదీవెన(మొదటి విడుత), వైఎస్సార్ నేతన్న నేస్తం,ఎంఎస్ఎంఈ ప్రోత్సహకాలు, జగనన్న తోడు(మొదటి విడుత),వైఎస్సార్ సున్నా వడ్డీచ, వైఎస్సార్ షాదీతోపా(రెండవ త్రైమాసికం) అందజేస్తారు. ఆగస్టు2023లో జగనన్న విద్యాదీవెన(రెండో విడుత), వైఎస్సార్ కాపు నేస్తం,వైఎస్సార్ వాహనమిత్ర, సెప్టెం బరు 2023లో వైఎస్సార్‌చేయూత. అక్టోబరు 2023లో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(రెండవ విడత),జగనన్న వసతిదీవెన(మొదటి విడుత), నవంబరు2023లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు,కల్యాణమస్తు- షాదీతోపా(మూడవ త్రైమాసికం),జగనన్న విద్యాదీవెన అందజేస్తారు. డిసెంబరులోజగనన్న విదేశీ దీవెన(రెండవ విడుత), జగనన్న చేదోడు,ఆయా సంక్షేమ పథకాల్లో మిగిలి పోయినలబ్దిదారులకు ఆయా మొత్తాలు డిబిటీ ద్వారా చెల్లింపు చేస్తారు.జనవరి ≫2


మంగళవారం సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్, మంత్రి వేణుగోపాలకృష్ణ, సమాచారశాఖ కమిషనర్ విజయకుమార్



# ట్రంప్ అరెస్టు

### పోర్న్‌స్టార్‌కు చెల్లింపుల కేసులో చిక్కుకొన్న అమెరికా మాజీ అధ్యక్షుడు
### న్యూయార్క్‌కోర్టు ఆవరణలోనే అదుపులోకి తీసుకొన్న పోలీసులు

**న్యూయార్క్, ఏప్రిల్ 4:**అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌జేమ్స్‌ట్రంప్ మంగళవారం వ్యూహాత్మకంగా కోర్టులో లొంగిపోయారు. పోర్న్‌స్టార్ కేసులో లంచం ఇచ్చి ఎన్నికల్లో తనకు ప్రతికూల ప్రచారం లేకుండా చేసుకోవ ≫2


మంగళవారం విద్యుత్ కాంతులతో మెరిసి పోతున్న ఒంటిమిట్ట కోదండరామాలయం

# సీతారాముల కల్యాణం నేడే

### కనీవిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు
### విద్యుత్‌కాంతుల్లో మెరిసిపోతున్న కోదండరామాలయం

**ఒంటిమిట్ట, ఏప్రిల్4ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణనికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారంరాత్రి సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ పురవీదులు, కల్యాణ వేదిక చూస్తే వైకుంఠమే ఒంటిమిట్టకు దిగి వచ్చిందా అని అనిపిస్తోంది. ఈ ఏడాది ఆలయాన్ని అన్నిరకాలుగా అలంకరించారు.ఆలయంలోవివిధరకాలపూలతో సుందరంగా అలంకరించారు. ≫2

# అమృత్‌భారత్ కింద 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అమృత్‌భారత్ పథకం కింద 72 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 1275 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తుండగా అందులో 72 ఏపీలో ఉన్నాయన్నారు. ఇప్పటికే వీటిలో 53 రైల్వేస్టేషనుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీలో వివిధ రైల్వే ప్రాజెక్టులపై రాజ్యసభలో బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖమంత్రి అశ్విని ≫2

# మహిళలపై సైకో దాడి

### ఓ మహిళ మృతి
### ప్రాణాపాయ స్థితిలో మరో మహిళ

**అమలాపురం బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని ఎఎంజి కాలనీలో ఒక ఉన్మాది ఇద్దరు మహిళలపై దాడి చెయ్యడంతో మన్నే శ్రీదేవి (28) అనేమహిళ అక్కడికక్కడే మృతిచెందగా కమ్మిడి వెంకటరమణ (45)అనే మహిళ తీవ్రగాయాలు పాలవ్వడంతో అమలాపురం ఏరియా ఆసు ≫2

# బిజెపితో కలిసి నడకకు సిద్ధమే

### మా విధానంపై ఆపార్టీ ఆలోచించుకోవాలి: పవన్
### ఢిల్లీలో కొనసాగుతున్న జనసేన అధినేత పర్యటన
### ఇద్దరు కేంద్రమంత్రులు, బిజెపి చీఫ్ నడ్డాతో భేటీ


మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ విముక్త ప్రభుత్వం రావాలని కోరు కుంటున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ విషయంలో తమ స్ట్రాటజీ బిజెపి నేతలకు తెలిపామన్నారు.వారితో కలిసి నడవటానికి సిద్దంగా ఉన్నాం, అయితే మా ఆలోచన విధానంపై ఆ పార్టీ చర్చించుకోవాలన్నారు.అధికార సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గత రెండు రోజులుగా బిజెపితో తమ చర్చలు భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తాయని భావిస్తున్నామన్నారు. తమ పార్టీ విధానాలపై ఆ పార్టీకి ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఢిల్లీలో మంగళవారం రెండవరోజు పర్యటించారు.ఇప్పటికే ఆయన ఆంధ్రప్రదేశ్ బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జ్జి మురళీధరన్‌తోను, కేంద్రజలశక్తిశాఖమంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలు సు కున్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై వారితో పవన్ కల్యాణ్,నాదెండ్ల చర్చించినట్లు ≫2

# ఇది ట్రైలర్.. అసలు సినిమా త్వరలో

### జగన్ నాలుగేళ్లలో ప్రాజెక్టులకు ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమే: అనంత బహిరంగ సభలో లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో :** మేము యువగళం పాదయాత్ర ప్రారంభించకముందు జగన్మోహన్‌రెడ్డి పొగరు పీక్స్‌లో ఉంది. పోటుగాడిలా యాత్రను అడ్డుకోవడానికి వచ్చారు. నేను అప్పుడే చెప్పా.. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని అయినా వినలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూత్ కొట్టిన దెబ్బకు వైఎస్ జగన్ అహంకారం తగ్గిందని, అయ్యా మీ సీట్లు మీకే అని..నన్ను ఒంటరి చేసి పోకండని ఎమ్మెల్యేలను బ్రతిమిలాడుతున్నారు. ఇది ట్రైలర్ మాత్రమేనని అసలు సినిమా రాబోయే రోజుల్లో చూపిస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారా లోకేష్ నిప్పులు చెరిగారు. మంగళవారం అనంతపురం నగరంలోని విజయనగర్ లా కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకంచౌదరి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో టీడీపీనేతలు కాలవ శ్రీనివాసులు, బిటి నాయుడు, ఉన్నం హనుమంతరాయచౌదరి, ఉమా మహేశ్వర నాయుడు,భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగన్ వేరు..తరువాత జగన్ వేరన్నారు. అన్ని రంగాల్లో సీఎం జగన్ ఫెయిల్ అయ్యారని, అప్పులు, గంజాయిసాగు, పెట్రోల్ డీజిల్‌ధరలు పెంచడంలో నెంబర్ వన్ అయ్యాడని ఆయన విమర్శించారు.


మంగళవారం ప్రభాకర్‌చౌదరితో కలిసి సభకు హాజరైన జనంతో సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

వైసీపీ పాలనలో రైతులు పండించిన పంటలకు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు కానీ గంజాయి పంటకు మాత్రం గిట్టుబాటు ధర ఇస్తున్నారన్నారు. రాయలసీమ రైతులకు టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం మిగిలిన వారికి 90 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ సీఎం అయిన తర్వాత దానికి కూడా ఎగనామం పెట్టారని విమర్శించారు. హంద్రీనీవా గాలేరు నగరి తదితర ప్రాజెక్టులకు రాయలసీమలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11వేల కోట్లు ఖర్చు చేస్తే సీఎం జగన్ నాలుగేళ్లలో ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమేనని ఆయన విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టుకు గేట్లు మరమ్మత్తు కూడా మర్చి పోయారని, దీంతో ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారని ఆయన విమర్శించారు.రైతులను ఆదుకోకపోగా ఇప్పుడు వ్యవసాయ విద్యుత్‌కనెక్షన్లకు మీటర్లు పెడతానని ప్రభుత్వం చెబుతోంది. రాయలసీమలో వెయ్యి అడుగుల వరకు బోర్లు వేస్తే.. నీళ్లు రాని పరిస్థితి నెలకొంది. మరి కరెంటు బిల్లుఎంత వస్తుందో మీరే ఆలోచించండి.ఈపరిస్థితుల్లో వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగిస్తే రాయలసీమ రైతులకు ఉరితాళ్లుఅవుతాయని ఆయన విమర్శించారు. **యువత ఆశయాలను గాలిలో కలిపారు:** రాష్ట్రంలో ≫2

# 7నుంచి 20 దాకా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మంత్రులు మెరుగు నాగార్జున, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలతో కలిసి 'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టరును ఆవి ≫2




మంగళవారం న్యూఢిల్లీలో మహావీర్ జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రతినిధులతో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# సాగుకు మరింత సాయం

>> ముందుకు వేస్తున్నామన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. రైతు పండించిన పంట అమ్ముకునే విషయంలో దళారుల ప్రమేయం, పంటలకు తగిన గిటుబాటు ధర రాకపోవడం, ప్రకృతి వైపరీత్యాలతో కలిగే పంట నష్టం అని ముఖ్యమంత్రి జగన్ వివరించారు. తమ ప్రభుత్వ పాలనలో రైతుసమస్యల పరిష్కారం కోసమే అధికంగా కృషిచేసామన్నారు. రాష్ట్రంలో 19.70లక్షల పంపుసెట్లు ఉండగా, వ్యవసాయానికి పగటి పూటే తొమ్మిదిగంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడం ద్వారా రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గిందని ఏటా రూ.8,800 కోట్లు ఖర్చు చేస్తున్నామని దీని కోసం రెండేళ్లలో దాదాపు 17,600 కోట్లు ఖర్చు చేసామన్నారు. ఫీడర్ల నాణ్యత కోసం రూ.1700కోట్లు ఖర్చు చేసామన్నారు. రైతుకు వ్యవసాయ తరుణాల్లో మూడు వాయిదాలుగా అందిస్తున్న ఈ పెట్టుబడి సాయం వారికి 80శాతం వరకు ఉపయోగపడుతుందన్నారు. ఏడాదికి రైతు భరోసా- పీఎం కిసాన్ సమ్మాన్ కింద రైతులకు రూ.13,500లు అందజేస్తున్నామని తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఈ పథకం కింద 51.29లక్షల మంది రైతులకు రూ.13,101కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. రూపాయి కడితే చాలు రైతులకు బీమా సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ- క్రాప్ డేటా నమోదు చేసుకునే సదుపాయం ఉందన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద ఇప్పటి వరకు 15.67లక్షల రైతులకు ఇంచుమించు మూడేళ్ల కాలంలో రూ.1,968 కోట్లకు పైగా బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందనా న్నరు, సున్నా వడ్డీ పథకం కింద రైతులకు గతంలో చెల్లించిన బకాయిలుకాక, ఖరీఫ్‌కు సంబంధించి రూ.289కోట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇవి కాక ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే రైతులకు అండగా నిల్చేందుకు ప్రకృతి వైపరీత్యాల సహాయనిధి రూ.2వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధికి రూ.3వేల కోట్లు కేటాయించడమే కాకుండా, కనీస మద్దతు ధరలేని పంటలకు కూడా గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామన్నారు. ఈ దిశలో అక్షరాల రూ.4,761 కోట్లు ఖర్చు చేసి పలు పంటలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇది కాకుండా ధాన్యం కొనుగోలు కోసం రూ.18,344 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. పాడి ద్వారా రైతులు బాగు పడాలని చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఏపీ అమూల్ పాలవెల్లువ ద్వారా నాలుగు జిల్లాల్లోని దాదాపు 600 గ్రామాల్లో పాలసేకరణ, ఒక్కో లీటరుపై పాడి రైతులకు దాదాపు రూ.7 లీటరుపై మార్కెట్ ధరకన్నా ఎక్కువ గిట్టుబాటు అవుతుందన్నారు. జగనన్న జీవన క్రాంతి పథకంలో 1.20లక్షల అక్కచెల్లెమ్మలకు మేయతలో పాడి గేదెలు ఇస్తున్నామన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్తును రూ.1.50కే అందిస్తున్నామన్నారు. ఇందు కోసం ఏటా దాదాపు రూ.780 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సౌగసికి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో వ్యవసాయానికి అవసరమైన జలవనరులు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ పనిముట్ల విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు., మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల రైతులకు యాంత్రీక పరికరాలు అందించామన్నారు. గతంలో ఎన్నడులేని రీతిలో పంటల నష్టానికి ఎప్పటికప్పుడు ఇన్‌పుట్ సబ్సీడీ అందిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

# లెక్కతప్పని 'సంక్షేమం'

>> 2024లో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(మూడవ విడత), వైఎస్సార్ ఆసరా, జగనన్నతోడు(రెండో విడత), లానేస్తం(రెండవ విడత), రూ.3000కు పెంచిన పెన్షనుల పంపిణీ ప్రారంభం కార్యక్రమాలుంటాయి. ఫిబ్రవరి2024లో జగనన్న విద్యా దీవెన(నాల్గవ విడత), కల్యాణమస్తు - షాదీతోఫా(నాలుగవ త్రైమాసికం), మార్చి2024లో జగనన్న వసతి దీవెన(రెండవ విడత), ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహకాలు అందజేస్తారు. నిర్దేశిత నెలల్లో ఆయా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి అర్హత కలిగిన వారికి అందుతుందని సీఎం జగన్ తెలిపారు. **ఇంటింటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వివరించాలి:** రీజనల్ కోఆర్డినేటర్లు ప్రభుత్వ సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలను వివరించే దిశలో పార్టీ క్యాడర్‌పై పర్యవేక్షణ కలిగి ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. రీజనల్ కోఆర్డినేటర్లు తమ నిర్దేశిత బాధ్యతలను నిర్వర్తించడమంటే పార్టీని బలోపేతం చేయడమన్నారు. గడప, గడపకు మన ప్రభుత్వాన్ని విజయవంతంగా అమలు చేయడం, ఆగస్టు మాసాంతానికి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా ఉండాలన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజలను గుర్తించిన సమస్యలు పరిష్కరించడం కీలకంశంగా తీసుకోవాలన్నారు. గృహసారథులు, సచివాలయాల కన్వీనర్, జోనల్ కన్వీనర్లతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందించాల్సిన అంశంపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. విపక్షాల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టడం, వారు చేసే విష ప్రచారాలను అసత్యాలు ప్రజలకు వివరించడం చేయాలన్నారు. కోఆర్డినేటర్లు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

# మహిళలపై సైకో దాడి

>> పత్రికి తరలించారు. నెల్లూరుకి చెందిన మత్తులో ఉన్న ఒక ఉన్మాది ఎంజీబీ కాలనీలోని ఒక ఇంట్లోకి చొరబడి ఇద్దరు మహిళలపై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేయడంతో మన్నే శ్రీదేవి అక్కడికక్కడే మృతిచెందగా, మరో మహిళకు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన కమ్మిడి వెంకటరమణ అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. డీఎస్పీ ఎం. మాధవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందుతున్ని స్థానికులు పోలీసులకు అప్పగించారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు చేరుకుని మృతిచెందిన శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. సైకో గురించి దర్యాప్తు జరుగుతుందని పోలీసులు అన్ని విషయాలు వెల్లడిస్తారని మంత్రి చెప్పారు. ఆదేవిధంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరమణను మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి, మంత్రి తనయుడు శ్రీకాంత్, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి, సత్యనాగేంద్రమణి, వైఎస్సార్‌సిపి నేతలు చెల్లుబోయిన శ్రీను, వంటెద్దు వెంకన్నాయుడు, సంసాని బులినాని, కౌన్సిలర్లు తదితరులు పరామర్శించారు.

# అమృత్‌భారత్ కింద 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

>> వైష్ణవ్ సమాధానం ఇచ్చారు. 2022 ఏప్రిల్ నెల వరకు రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సంబంధించి 16 కొత్త లైన్లు, 15డబ్లింగ్ లైన్లు మొత్తం 31ప్రాజెక్టులు కేటాయించామన్నారు. వాటి దూరం 5,581 కిలో మీట ర్లు అన్నారు. రూ.70,594 కోట్లుతో ఈపనులు చేపట్టామన్నారు. ఈ నిర్మాణాలు వివిధదశల్లో ఉన్నా యన్నారు. మార్చి2022 వరకు 636 కిలో మీటర్లు దూరాన్ని రూ.19,414 కోట్లుతో నిర్మించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంతో పోలిస్తే 2014-19మధ్య 219శాతానికిపైగా రైల్వేబడ్జెట్‌లో కేటాయింపులు పెంచడంజరిగిందని తెలిపారు.

## ఇది ట్రైలర్.. అసలు సినిమా త్వరలో

>> సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యువతి, యువకుల ఆశలను గాల్లో కలిపివేశాడని, టిడిపి యువనేత నారా లోకేస్ ఆరోపించారు. **పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన పాదయాత్ర : ప్రభాకర్ చౌదరి:** యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అనంతపురంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, మండుటెండను సైతం లెక్క చేయకుండా నారా లోకేష్ చేస్తున్న కఠోర దీక్ష తప్పకుండా ఫలిస్తుందని టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి వెల్లడించారు. ఈ సభలో అనంతపురం మాజీ మేయర్ స్వరూప, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ, టీడీపీనాయకులు సరిపూటి రమణ, దేవళ్ల మురళీ, విజయశ్రీరెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## 7నుంచి 20 దాకా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

>> ష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ నినాదాలు ప్రజల నుంచి వచ్చిన వన్నారు. ప్రజల నుంచి వచ్చిన నినాదాన్నే కార్యక్రమం పేరుగా నిర్ణయించామన్నారు. ఈ నెల 7 నుంచి 20వరకు 14 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని వర్గాల అబివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రావాలన్నదే జగన్ లక్ష్యమన్నారు. ప్రజలకు జవాబుదారీగా రాజకీయ పార్టీలు ఉండాలన్నారు. 14 రోజుల్లో 1.60 కోట్ల కుటుంబాల వద్దకు గృహ సారథులు, తమ పార్టీ కార్యకర్తలు వెళ్తున్నారని చెప్పారు. ఆ కుటంబాలకు వాలంటీర్లు లాగే, వైకాంగ్రెస్ పార్టీ నుంచి గృహసారథులుంటారని తెలిపారు. జగన్ సంక్షేమ రథానికి అడ్డుడాలనే ప్రతిపక్షాల పేరుతో కొన్ని శక్తులు చేస్తున్న కుట్రకు ఈ కార్యక్రమంతో చెక్‌పడుతుందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడాన్ని బాధ్యతగా భావించే కార్యకర్తలున్న పార్టీగా ప్రజల సంతృప్తి రేటును ఎప్పటికప్పుడు ఎసెస్ చేసుకునే పార్టీగా వైకాంగ్రెస్ ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా పనిచేసే అధ్యక్షుడు ఉన్న పార్టీ తమదన్నారు. గృహసారథుల వ్యవస్థను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది వరకు కార్యకర్తలు, ఒక్కొక్కరు 100మందిని కవర్ చేస్తారని చెప్పారు. వలంటీర్ వ్యవస్థను ఆధారంగా చేసుకుని గృహసారథుల వ్యవస్థను ప్రారంభించామని తెలిపారు. గృహ సారథులపైన సచివాలయ కన్వీనర్లు వ్యవస్థ, ఆ పైన మండల ఇన్‌చార్జీల వ్యవస్థ, రాష్ట్ర స్థాయిలో జోనల్ కోఆర్డినేటర్లు ఉంటారన్నారు. మొత్తం యంత్రాంగం కదులుతుంది. ప్రజల్లోకి వెళ్తుందని వివరించారు. రాజకీయ పార్టీలకు జవాబుదారీతనం ఉండాలన్నారు.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:04/04/23 | | ROSA DEAR SUPER TUESDAY DrawDate on:04/04/23 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:181 | DAY - KUIL SERIES Dr No:181 | DAY - ROSA SERIES Dr No:181 | DAY - DEAR SERIES Dr No:181 |
| 1st Prize Rs.100000/- 957285 | 1st Prize Rs.100000/- 174239 | 1st Prize Rs.100000/- 315728 | 1st Prize Rs.100000/- 243494 |
| 2nd Prize Rs.7000/- 34293 | 2nd Prize Rs.7000/- 42302 | 2nd Prize Rs.7000/- 79052 | 2nd Prize Rs.7000/- 34849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 38598 41607 43146 43220 44443 | 12058 24511 27930 60204 65197 | 02964 26543 40851 42626 48738 | 03088 25283 28144 32269 48882 |
| 58607 63926 83766 91999 93209 | 78363 87736 88439 92177 94594 | 50619 65741 71622 96500 99752 | 61522 68525 70772 73168 73665 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4815 4882 5040 5529 6031 6915 7656 | 0695 1702 2751 3813 4698 4875 6407 | 0092 1560 1733 1967 4638 5246 5310 | 1314 1622 2815 3921 4132 4466 6699 |
| 7971 8827 9371 | 8473 9283 9706 | 6094 8201 9012 | 7004 7941 8031 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0112 1547 2411 4255 4374 4535 4823 | 0496 1190 2189 2868 6049 6869 7745 | 1832 2712 3937 4398 4792 4851 5143 | 0334 1910 2563 3892 4249 8371 8589 |
| 5497 8028 9479 | 8722 8947 9610 | 8341 9822 9996 | 8846 9111 9908 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1750 3164 4821 6339 7571 8996 | 0049 1653 2704 4055 5101 7148 8927 | 0200 1664 2197 3750 5847 7418 8922 | 0027 1683 3336 4901 6276 7237 8506 |
| 0064 1774 3165 4886 6638 7572 9166 | 0107 1689 2787 4100 5126 7352 8950 | 0210 1678 2223 3798 5912 7509 9028 | 0054 1759 3478 4930 6331 7425 8509 |
| 0245 1952 3179 5002 6699 7647 9264 | 0285 1840 2817 4138 5235 7614 9139 | 0295 1784 2529 4078 5958 7548 9029 | 0094 2161 3536 4932 6460 7500 8673 |
| 0353 2115 3285 5188 6709 7708 9276 | 0293 1888 2842 4193 5381 7809 9193 | 0463 1786 2599 4285 6021 7632 9113 | 0173 2256 3600 5228 6527 7666 9064 |
| 0358 2224 3322 5310 6761 7804 9283 | 0572 2047 2895 4205 5558 7882 9195 | 0529 1791 2777 4343 6023 7799 9137 | 0366 2375 3602 5235 6620 7671 9379 |
| 0731 2496 3680 5413 7013 7836 9377 | 0638 2103 3019 4208 5731 7931 9249 | 0693 1823 2900 4419 6306 7839 9400 | 0377 2457 3645 5269 6631 7673 9419 |
| 0816 2550 3759 5769 7025 7967 9419 | 0641 2225 3148 4310 5738 7957 9516 | 0764 1824 2933 4429 6410 7858 9457 | 0677 2536 3732 5281 6757 7801 9439 |
| 0887 2709 3889 5860 7085 7988 9755 | 0754 2234 3358 4401 5917 7986 9651 | 0772 1872 2976 4452 6485 7947 9780 | 0804 2783 3807 5601 6769 8014 9489 |
| 1107 2910 3933 5877 7209 8004 9869 | 1113 2255 3377 4502 5940 8307 9862 | 0796 1880 3178 4460 6561 7949 9789 | 0892 2786 3826 5618 6886 8093 9593 |
| 1210 2940 4122 5935 7311 8100 9932 | 1129 2307 3592 4542 6009 8539 9930 | 0883 1950 3258 4747 6816 8032 9871 | 0919 2803 3860 5661 7015 8191 9657 |
| 1324 2945 4357 6030 7334 8113 | 1150 2313 3614 4547 6321 8558 | 1041 1971 3309 4863 6990 8235 | 0965 2973 4312 5889 7089 8201 |
| 1549 3066 4532 6108 7457 8500 | 1176 2327 3642 4556 6815 8757 | 1206 2076 3331 5174 7107 8283 | 1041 3068 4342 5920 7162 8254 |
| 1664 3137 4562 6151 7484 8567 | 1245 2450 3666 4659 6872 8793 | 1435 2107 3407 5548 7129 8569 | 1412 3108 4548 6138 7223 8307 |
| 1708 3157 4588 6212 7508 8755 | 1488 2614 3696 4661 6943 8878 | 1492 2119 3469 5643 7174 8650 | 1466 3154 4683 6165 7233 8400 |
| 1747 3159 4797 6229 7540 8816 | 1559 2648 3763 4727 7147 8893 | 1589 2189 3719 5730 7357 8890 | 1487 3219 4791 6169 7236 8454 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:04/04/23 | | NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:04/04/23 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:181 | DAY - VAIRAM SERIES Dr No:40 | DAY - NALLANERAM SERIES Dr No:181 | DAY - MANI SERIES Dr No:40 |
| 1st Prize Rs.100000/- 426137 | 1st Prize Rs.50000/- 375874 | 1st Prize Rs.50000/- 687369 | 1st Prize Rs.50000/- 381592 |
| 2nd Prize Rs.7000/- 22235 | 2nd Prize Rs.7000/- 18453 | 2nd Prize Rs.7000/- 28928 | 2nd Prize Rs.7000/- 60401 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03229 07363 10479 13254 51348 | 03367 13718 30013 35137 51013 | 01101 05739 27683 36245 48135 | 09742 10915 38446 46851 51923 |
| 51413 54512 73995 76359 77342 | 52027 60942 67749 73089 77126 | 56819 66113 71635 85579 92589 | 58075 72420 76473 81905 84683 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1833 2608 3980 4852 4876 7094 7368 | 0689 0865 1213 4136 5429 5999 6126 | 0066 0130 2109 3036 3824 4366 4622 | 1019 1563 5189 5876 6705 7169 7561 |
| 8248 8629 8902 | 6646 9253 9641 | 5406 8063 8632 | 8276 8713 9794 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0722 2033 2059 2559 2715 4258 4348 | 0236 0763 1783 2208 2663 3044 4335 | 0024 0238 0534 1780 1847 2260 6460 | 0522 2263 3193 4564 4837 5662 5768 |
| 6624 8843 9600 | 4510 5602 6807 | 7166 7277 8261 | 9009 9389 9517 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1531 3149 4477 5938 7266 8424 | 0131 1624 2954 4528 5761 7408 8829 | 0033 1604 2364 4165 6094 7081 8644 | 0158 1465 2949 4312 6231 7821 9243 |
| 0146 1593 3161 4619 6039 7270 8510 | 0138 1822 3090 4613 5782 7423 8865 | 0075 1618 2390 4171 6161 7379 8850 | 0188 1571 2994 4329 6321 7896 9396 |
| 0151 1698 3249 4702 6054 7283 8635 | 0151 1923 3118 4674 5820 7495 9196 | 0099 1727 2412 4194 6179 7461 8955 | 0223 1617 3153 4467 6351 8045 9419 |
| 0368 1720 3305 4884 6178 7566 8719 | 0505 2005 3157 4801 5917 7595 9367 | 0106 1730 2999 4278 6295 7732 9196 | 0320 1795 3405 4738 6370 8091 9574 |
| 0386 1744 3571 4945 6608 7581 8908 | 0527 2032 3230 4840 6099 7607 9490 | 0120 1953 3146 4581 6301 7745 9409 | 0388 1814 3454 4788 6384 8110 9616 |
| 0400 1875 3785 5079 6681 7585 8996 | 0571 2050 3465 4901 6128 7704 9506 | 0290 1975 3160 4645 6372 7943 9521 | 0483 1841 3512 4799 6399 8250 9649 |
| 0768 2315 3805 5080 6763 7668 9114 | 0584 2052 3526 5050 6164 7754 9647 | 0842 2055 3175 5112 6458 8002 9594 | 0543 1898 3607 4845 6573 8353 9672 |
| 0782 2322 3893 5094 6766 7718 9262 | 0734 2068 3586 5095 6202 7916 9708 | 0856 2107 3194 5247 6595 8091 9616 | 0576 2047 3657 5332 6641 8440 9738 |
| 0878 2353 3944 5212 6811 7750 9278 | 0885 2093 3847 5110 6585 7946 9984 | 0892 2118 3333 5275 6715 8214 9620 | 0649 2452 3754 5506 6677 8461 9756 |
| 0911 2492 3976 5235 6954 7845 9345 | 0918 2106 3902 5153 6769 7957 9990 | 0920 2126 3507 5491 6718 8337 9834 | 0662 2523 3759 5552 6961 8587 9878 |
| 0969 2503 4092 5368 6983 7918 | 0953 2384 4002 5269 6987 8002 | 1267 2167 3539 5681 6720 8406 | 1079 2534 3910 5837 6990 8675 |
| 0984 2522 4206 5731 7156 8026 | 0976 2532 4150 5280 7236 8120 | 1334 2174 3682 5743 6803 8517 | 1091 2656 3984 5844 7187 8790 |
| 1118 2795 4265 5761 7165 8237 | 0993 2580 4157 5303 7263 8169 | 1367 2189 3686 5879 6991 8570 | 1180 2679 4055 5975 7491 8809 |
| 1177 2893 4280 5838 7185 8240 | 1094 2645 4390 5518 7278 8408 | 1379 2282 3851 5933 7004 8602 | 1237 2686 4076 6152 7706 8810 |
| 1391 2966 4333 5894 7224 8333 | 1124 2652 4507 5718 7336 8413 | 1508 2326 4007 6066 7011 8628 | 1411 2878 4194 6183 7771 9237 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:04/04/23 | | SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:04/04/23 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:181 | DAY - VISHNU SERIES Dr No:181 | SWARNALAXMI SERIES Dr No:181 | DAY - LION SERIES Dr No:40 |
| 1st Prize Rs.50000/- 169484 | 1st Prize Rs.50000/- 465765 | 1st Prize Rs.50000/- 598625 | 1st Prize Rs.50000/- 218151 |
| 2nd Prize Rs.7000/- 28769 | 2nd Prize Rs.7000/- 32675 | 2nd Prize Rs.7000/- 21116 | 2nd Prize Rs.7000/- 86794 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11564 38742 41788 49643 54533 | 04413 09641 34700 39327 40422 | 13960 18457 27536 33574 42474 | 17568 23857 34523 48382 57681 |
| 59065 68017 86421 97646 99547 | 43191 46224 54391 69812 91189 | 57851 69402 75215 81364 95649 | 68358 78976 79633 84681 95755 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0079 1957 4179 4453 5409 5820 6101 | 1167 2358 5625 8337 8343 8421 8609 | 0217 0477 0628 0898 1392 1598 3014 | 0985 1537 1782 2565 4521 4973 5501 |
| 8230 8629 9110 | 9422 9684 9786 | 6161 6235 8401 | 5892 6539 7000 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0177 2381 2948 2994 5359 5959 6599 | 0545 1893 2312 2785 4178 4287 4312 | 1742 3158 3461 3830 4099 4373 4538 | 0490 0700 3392 5059 5883 6483 7886 |
| 8022 9452 9775 | 5784 7296 8108 | 8229 8501 9640 | 7970 8501 9453 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1805 2912 4527 5997 7315 8834 | 0022 1529 2828 5189 6549 8098 9566 | 0037 1749 3383 4812 6324 7883 9596 | 0227 1752 2554 4706 6609 7491 8934 |
| 0286 1932 3103 4619 6029 7527 8878 | 0120 1608 2986 5220 6650 8290 9627 | 0148 1773 3558 5249 6398 7905 9605 | 0346 1778 2655 4972 6634 7494 8936 |
| 0481 1976 3111 4958 6035 7690 8894 | 0533 1660 2992 5410 6756 8303 9661 | 0357 1815 3565 5487 6524 7944 9616 | 0497 2042 2678 5169 7006 7707 9119 |
| 0491 1993 3139 4991 6119 7853 9018 | 0590 1688 3547 5468 6825 8368 9705 | 0393 2032 3603 5600 6528 8109 9641 | 0597 2069 2682 5174 7040 7876 9156 |
| 0610 2045 3183 5050 6123 7877 9035 | 0627 1713 3668 5489 7047 8380 9879 | 0522 2065 3632 5634 6637 8663 9669 | 0604 2107 3055 5265 7076 7896 9539 |
| 0620 2063 3353 5218 6324 7892 9122 | 0830 1779 3706 5711 7156 8429 9907 | 0728 2139 3684 5673 6670 8764 9741 | 0631 2115 3067 5272 7118 7969 9786 |
| 0851 2101 3472 5237 6369 8164 9225 | 0831 1962 3751 5861 7375 8457 9959 | 0983 2236 3868 5677 6912 8772 9773 | 0654 2155 3133 5522 7214 8185 9845 |
| 0900 2255 3660 5300 6618 8243 9427 | 0964 1989 3813 5894 7406 8509 9987 | 1036 2292 3932 5713 7079 9152 9788 | 0686 2204 3234 5748 7224 8387 9919 |
| 1043 2332 3823 5402 6640 8264 9541 | 0987 2040 3985 5976 7407 8571 9988 | 1048 2307 3936 5738 7118 9190 9899 | 0900 2397 3326 5786 7253 8448 9946 |
| 1257 2340 3864 5501 6847 8400 9900 | 1199 2088 4159 6063 7410 8883 9997 | 1058 2451 4017 5859 7240 9208 9922 | 1010 2400 3340 5863 7301 8555 9977 |
| 1317 2393 3919 5560 6888 8407 | 1236 2282 4643 6111 7441 8925 | 1109 2727 4058 6030 7319 9223 | 1122 2414 3494 6020 7308 8563 |
| 1320 2505 4169 5661 6965 8443 | 1363 2478 4781 6243 7478 8934 | 1255 2737 4154 6082 7528 9287 | 1348 2481 3684 6169 7330 8703 |
| 1380 2806 4178 5709 7129 8489 | 1380 2756 4905 6277 7494 8986 | 1417 2804 4227 6136 7597 9325 | 1349 2497 3762 6216 7409 8762 |
| 1681 2860 4368 5848 7261 8500 | 1386 2780 4939 6380 7906 9203 | 1655 2894 4605 6171 7813 9413 | 1427 2498 4398 6481 7451 8865 |
| 1714 2909 4504 5968 7301 8705 | 1474 2816 5099 6404 8048 9445 | 1705 3171 4798 6258 7841 9510 | 1492 2511 4475 6515 7467 8903 |



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన భూటాన్‌రాజు వాంగ్చుక్

# సీతారాముల కల్యాణం నేడే

>> ఆలయ మాఢవీదులు కూడా ప్రత్యేకంగా ఆలంకరించారు. కల్యాణ వేదికను వివిద రకాల పూలతో, పలురకాల పండ్లతో కూడా ఆలంకరించారు. కాల్యాన ం సందర్భంగా పోలిసులు బారీ భద్రతను ఏర్పాటు చేశారు. కాల్యాణ సందర్బంగా ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి రానున్నరు. బుధవారం మద్యాహ్నం 3 గంటలకు ఆలయానికి విచ్చేస్తున్నారు. కల్యాణనికి సూమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆదికారులు ఆంచానా. ఆందుకు తగినట్లు కల్యాన వేదిక వద్ద అన్ని ఏర్పటుచేశారు. భక్తులకు వివి ద రకాల గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్యాలరీకి ఒక్కో ఆదికారిని ఇన్‌చార్జ్‌గా నియమించారు. కాల్యాణనికి విచ్చేసే భక్తులకు గ్యాలరీలోమొదలులోనే వారికి ముత్యాలు, పసుపు కుంకుమ ప్యాకెట్‌లు, ఆలాగే ఆన్న ప్రసాదం బ్యాగ్ ఆందిస్తారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకుతాగునీరు. మజ్జిగ ప్యాకెట్‌లను కూడా పంఫిణ చేస్తారు. కల్యాణం సందర్బంగా గ్యాలరీలోని భక్తులకు ఆన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆదికారులు తెలిపారు. కాల్యాణం ఆనంతరం భక్తులు బయటికి వెళ్లేందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆందరూ ఒక్కసారిగా కాకుండా ఒక్కో గ్యాలరీలోని భక్తులు బయటికి పోయేలా ఏర్పాటు చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో గ్యాలరీల్లో కూలర్‌ల్‌ను ఏర్పాటు చేశారు. కల్యాణానికి రాష్ట్ర గవర్నర్, రా ష్ట్రమంత్రులు రానున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ఒంటిమిట్టలో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం కల్యాణ వేదిక, రామాలయంను సియం బస చేయనున్న గెస్టుహౌస్‌ను జిల్లా కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ ఆన్బురాజన్‌లు పరిశీలించారు. ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం రామాలయానికి విచ్చేస్తున్నారు. ఆందుకు సంబందించిన ఏర్పాట్లును ఆలయంలో అధికారులతో చర్చించారు. గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# బిజెపితో కలిసి నడకకు సిద్ధమే

>> సమాచారం. బిజెపి అభ్యర్థి మాధవ్ గెలిచేందుకు అవకాశం ఉనా న జనసేన పార్టీ ఉద్దేశపూర్వకంగా సహకరించలేదన అంశంప మురళీధరన్ పవన్ సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం. బిజెపితో పొత్తు దిశలో ముందుకు సాగాలనుకుంటున్న మీరు రూట్‌మ్యాప్ సాకుగా చెప్పడం సరికాదని పవన్‌ను మురళీధరన్ వ్యాఖ్యానించారంటున్నారు. అయితే పవన్ టీడీపీతో మైత్రితో వ్యవహరిస్తూ అధికార పార్టీ వ్యతిరేక ఓటు చీలకుండా వ్యవహరించాలన్నదే పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల్లో తమ వ్యూహమని నచ్చచెప్పినట్లు చెబుతున్నారు. పోలవరం విషయంలో గజేంద్రసింగ్ షేకావత్‌తో పవన్ కల్యాణ్ మాట్లాడారంటున్నారు. ఈ సందర్భంలో పోలవరం పూర్తి సహకరించాలని కోరినట్లు చెబుతున్నారు. గత ప్రభుత్వ హాయంలో 75శాతం ప్రాజెక్టుపూర్తయితే, ఈ ప్రభుత్వ హాయంలో మూడుశాతం పనులే జరిగినట్లు షేకావత్ దృష్టికి పవన్ తెచ్చినట్లు సమాచారం. సాంకేతికంశాల్లో మీడియాపై ఆధారపడకూడదని గజేంద్రసింగ్ షేకావత్‌కు పవన్ తెలిపినట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పనులు పురోగతిలోనే ఉన్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ పవన్‌కు వివరించినట్లు చెబుతున్నారు. 2019 తరువాతే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకనిర్మాణాలు జరిగాయనే విషయాన్ని పవన్ గుర్తించాలని కేంద్రమంత్రి పవన్‌కు వివరించినట్లు తెలిపారు. కేంద్రమంత్రులతో రాష్ట్ర పరిస్దితులు, తాము అనుసరించాలను కుంటున్న వ్యూహం తదితరంశాలపై పవన్ మాట్లాడినట్లు సమాచారం. పలు అంశాలపై వచ్చిన విమర్శలపై తన వివరణతో పవన్ వారికి నచ్చచెప్పినట్లు చెబుతున్నారు. పవన్ కేంద్రమంత్రులతో బేటీ అంశాలను మొదట మీడియాకు వెల్లడించలేదు. భారతీయ జనతాపార్టీ ముఖ్యనేతలందరినికలిసిన తరువాత అన్ని విషయాలు మాట్లాడతానని ఆయన తెలిపారు., బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశమయ్యారు. ఆయనతో పలు అంశాలు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు ఢిల్లీకి రావడంలో ప్రత్యేక ఏమీ లేదన్నారు. తాము రాజకీయాల్లో ఎటువంటి పరిణామాలు రావాలని మొదటి నుంచి చెబుతున్నామో అదే విషయాన్ని బిజెపి నేతలకు తెలిపామన్నారు. రాష్ట్రంలో మేము బలోపేతం అవుతున్నాం, చేసుకుంటున్నాం, భారతీయ జనతాపార్టీ సంస్థాగతంగా బలోపేతం కావాలన్నారు. అయితే పవన్ అమిత్‌షాతో ఈ రాత్రికి కలుస్తారని ప్రచారం జరుగుతుంది.

# ట్రంప్ అరెస్టు

>> దంతో పాటు 1.30 లక్షల డాలర్లు ఇవ్వడంపై అభియోగాలను ఎదుర్కొన్న ట్రంప్ చివరకు న్యూయార్క్ సిటీకోర్టులో లొంగిపోయారు. ముందు తన నివాసంనుంచి కోర్టువరకూ వచ్చిన ట్రంప్‌ను పోలీసులు అరెస్టుచేసినట్లుప్రకటించారు. ట్రంప్ టవర్ ఫ్లోరిడానుంచి న్యూయార్క్ సిటీ కోర్టువరకూ పెద్ద ర్యాలీగా వచ్చినట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో జడ్జి ఆదేశాలమేరకు ట్రంప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2016 ఎన్నికల సందర్భంగా ఒక పోర్న్‌స్టార్‌తో లైంగిక వాంఛలు తీర్చుకున్నారని, ఆసందర్భంగా బయటికి పొక్కకుండా ఉండేందుకుగాను 1.30 లక్షల డాలర్లు మధ్యవర్తులద్వారా చెల్లించినట్లు కూడా బయటికి వచ్చింది. ఈ సమాచారం మొత్తం ఆ పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ తన స్వీయరచనలో వెల్లడించడంతో మొత్తం బయటకు వచ్చింది. అమెరికా సీక్రెట్‌సర్వీస్ రక్షణమధ్య ట్రంప్ మోటార్‌కేడ్ కోర్టుకు చేరుకుంది. నిఘా కెమేరాలు, గాలిలో హెలికాప్టర్లు కింద ఉన్న ట్రంప్ కాన్వా య్‌కు రక్షణగా గస్తీ తిరిగాయి. ముందుప్రాథమికంగా వేలిముద్రలు తీసుకుని తర్వాత ఫోటోలు తీసారు. తాను ఎలాంటినేరంచేయలేదని, తనపై కుట్రపూరితంగా ఈ అభియోగాలునమోదుచేసారని వాదించిన ట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ట్రంప్ మద్దతుదారులు, వ్యతిరేకులు అనేకమంది అక్కడకు చేరుకుని నినాదాలుచేసారు. వాస్తవానికి ట్రంప్ కొన్ని క్రిమినల్ విచారణలను ఎదుర్కొంటున్నారు. 2020 ఎన్నికల నష్టంతో జార్జియాలో రహస్యపత్రాలను ధ్వంసంచేసారని, అమెరికా పార్లమెంటు కాపిటల్‌పై 2021 జనవరి ఆరవ తేదీ దాడులకు పురిగొలిపారన్న ఆరోపణలు కూడా ఆయనపై నమోదయ్యాయి. వీటన్నిటంటితోపాటు ఇపుడు స్టార్మీడేనియల్స్ రూపంలో ట్రంప్‌ను వెంటాడిన ఈ పోర్న్‌స్టార్ చెల్లింపుల వ్యవహారం చివరకు కోర్టులో లొంగిపోవడం తర్వాత అరెస్టు వంటి అంశాలకు దారితీసాయి. దీనితో 2024 ఎన్నికల్లో తాను అధ్యక్ష ఎన్నికల రేసులో ఉన్నానన్న ట్రంప్ ఆశలకు నీళ్లుచల్లినట్లయింది. అభియోగాలు రుజువైతే ట్రంప్‌కు జైలుశిక్ష జరిమానా ఖాయం అన్న న్యాయ నిపుణుల నివేదికలతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా అధ్యక్షపదవి రేసునుంచి ట్రంప్ తప్పుకున్నట్లేనని భావించక తప్పదు.

## భారత్ భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

>> వైఖరి మారేప్రశ్నేలేదని చెపుతూ వస్తోంది. భూటాన్‌రాజు, ప్రధానిమోడీ మధ్య ఇపుడు ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతపైనే చర్చలు జరిగాయని విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్రమంత్రి జైశంకర్ ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భూటాన్‌రాజుకు స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూటాన్ భారత్‌కు వ్యూహాత్మక మిత్రదేశమని రక్షణ, భద్రత సంబంధాల్లో రెండుదేశాలమధ్య మరింతశక్తివంతమైన సహకారం కొనసాగు తోందని, గడచిన కొన్నేళ్లలో రెండుదేశాలు ఈ దిశగానే పనిచేస్తున్నట్లు తెలిపారు. 2017లో డోక్లాం ట్రైజంక్షన్‌లో 73 రోజులపాటు జరిగిన సైనిక ప్రతి ష్టంభనే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డోక్లాం పీఠభూమి భారత్‌కు ఇపుడు చైనా ప్రవేశించకుండా అడ్డుపడటం అత్యంత కీలకమైన అంశంగా భావి స్తోంది. భూటాన్ ప్రాదేశిక ప్రాంతంలో చైనా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించింది. 2017లో ఇందుకోసమే డోక్లాం ట్రైజంక్షన్‌లో రెండుదేశాల సైనిక స్థావరాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భద్రతాపరంగా ఈ రోడ్డు ఎంతో ముప్పు తెస్తుందని భారత్ ఇప్పటికే తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2021లో భూటాన్ చైనా మూడంచెల సంప్రదింపులతో ఒక ఒప్పందానికి వచ్చింది. సుదీర్ఘకాలంగా ఉన్న తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలని నిర్ణయించింది.

## వారం - వర్జ్యం

**5-4-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి

చతుర్దశి ఉ.08-59; ఉత్తర ఉ.11-06

వర్జ్యం రా.07-59 ల 09-40

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆదాయం సంతృప్తినిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**వృషభం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** వృథా సంచారం చేస్తారు. ఒత్తిడికి లోనవుతారు.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలుంటాయి.

**సింహాం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురవుతాయి. ఖర్చులు అధికం.

**కన్య:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**ధనస్సు:** సామాన్య ధన లాభాలుంటాయి. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శత్రు బాధలు సమసిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**మీనం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సహాయకులు లేకుండా 10వ తరగతి పరీక్షలు రాసిన అంధ విద్యార్థులు

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో :** అంధ విద్యార్థులు పరీక్షలను సహాయకుల సాయంతో పరీక్షలు రాసేవారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలను పరీక్షలలో సహాయకులు రాసేవారు. ఈ విధంగా అంధ విద్యార్థులు ఇంత వరకు పరీక్షలకు హాజరయ్యేవారు. కానీ, మొట్టమొదటి సారిగా సహాయకులు అవసరం లేకుండా సొంతంగా పరీక్షలు రాసేందుకు అంధ విద్యార్థులకు అవకాశం లభించింది. నూతనంగా ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ప్రవేశ పెట్టారు. ఆర్డిటి అంధుల పాఠశాలలోని ఆరుగురు విద్యార్థినులు దివ్యశ్రీ, ఎం.శ్రీధాత్రి, పి.చైత్రిక, యు. నాగరత్నమ్మ, ఇ.సౌమ్య, సి.పావని సొంతంగా పదో తరగతి పరీక్షలు రాశారు. సోమవారం ప్రారంభమైన ఈ 10వ తరగతి పరీక్షలను, ల్యాప్ ట్యాప్ వినియోగించి రాశారు. ల్యాప్‌ట్యాప్‌లో ఉన్న ప్రశ్న పత్రాన్ని హెడ్ ఫోన్ ద్వారా విని, సమాధానాలను ల్యాప్‌టాప్‌లోనే టైప్ చేశారు. సాంకేతిక సమస్యల క ఆరణంగా ప్రశ్నలు వినిపించకపోతే సహాయంగా రీడర్లను సైతం ప్రభుత్వం సిద్ధం చేసింది. అంధుల కోసం ప్రత్యేకంగా ఎన్‌వీడిఏ సాఫ్ట్‌ఏవర్ రూపొందించి, వినియోగిస్తున్నారు. కేరళకు చెందిన సాఫ్ట్‌వేర్ నిపుణుడు రామ్ కమల్ వీరికి సాంకేతిక సలహాలు అందిస్తున్నారు. సోమవారం తెలుగు పరీక్ష రాయగా, ఆంగ్లం, గణితం, సాంఘీక శాస్త్రం, పరిసరాల విజ్ఞాన పరీక్షలను రాయనున్నారు. పలు కారణాలతో హిందీ పరీక్షను వీరికి మినామించారు. ల్యాప్‌ట్యాప్‌పై పరీక్షలు రాసేందుకు వీరు మూడు నెలలుగా సాధన చేశారు. ల్యాప్ ట్యాప్‌లో టైప్ చేసిన సమాధానాలను, పరీక్షలు ముగియగానే ప్రింట్ తీసి ఓఎంఆర్ షీట్‌కు జత చేశారు.

# నేను పార్టీ మారడమేమిటి! ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడమేమిటీ, ఎం దుకీ తప్పుడు ప్రచారమంటూ మండిపడ్డారు మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ళ రామ కృష్ణారెడ్డి. చిన్నపాటి అనారోగ్య సమస్యలు,ఇంట్లో శుభకార్యం ఉం డటంతోనే తాను సీఎం జగన్ నిన్న నిర్వహించిన గడప,గడపకు మన ప్రభు త్వం సంక్షేమ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానన్నారు. తాను సీఎం జగన్‌కు అనుచరుణ్ని అని స్పష్టం చేసారు. ఆయన మాట జవదాటే పనే లేదని ఖరాఖండిగా తెల్చిచెప్పారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసినా, చేయక పోయినా జగన్ వెన్నంటి ఉంటానన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దంత సమస్యలకు సంబంధించి చిన్న శస్త్రచికిత్స జరిగింది, ఇంట్లో శుభకార్యం పెట్టుకున్నామన్నారు. దాంతో వీలు కుదరక సీఎం జగన్ నిర్వహించిన సమావేశానికి వెళ్ళలేదన్నారు. ఆ మేరకు సమాచారం పంపించామన్నారు. తనకు ఎప్పటికి నాయకుడు జగన్మోహనరెడ్డే అన్నారు. అవస రమైతే పొలం దున్నుకుంటాను తప్పించి నాయకుడికి ఎదురు తిరిగే ప్రసక్తి లేదన్నారు. సీఎం జగన్ నిర్దేశిత పనులు నేను కచ్చితంగా చేస్తున్నానన్నారు. తాను అనివార్య కారణాలతో సమావేశానికి వెళ్ళక పోతే కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు కట్టుకథలు అల్లేసాయన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేసాయన్నారు. ఇది వాస్తవవిరుద్ధమన్నారు. తనకు సీఎం జగన్‌కు ఉన్న అనుబంధాన్ని చెడగొట్టడానికి ఈ కుట్ర అంతా అన్నారు. తమను సీఎం జగన్ విడదీయగలరా ? అని ప్రశ్నించారు. గడప,గడపకు మన ప్రభుత్వానికి నిన్న ఆళ్ల హాజరు కాలేదు. దాంతో ఆయన సీఎం జగన్‌పై అసంతృప్తితో ఉన్నారని,పార్టీ మారుతున్నారనే ప్రచారం జరిగింది. ఆళ్ళఈఅంశంపైస్పష్టతనివ్వడంతో ఆప్రచారాలకు తెర దింపినట్లయింది.

# కాంగ్రెస్ పార్టీకి నులుకుర్తి రాజీనామా

## త్వరలో ఏ పార్టీలోకి వెళ్లేది తెలియజేస్తా



**కాకినాడ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్టు కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. తాను సుమారు 26యేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థా యిలలో పనిచేస్తూ నేటితో ఆ పార్టీతో ఉన్న బంధంను తెంచుకుంటున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కాకినాడలోని ఓ హోటల్లో తన రాజీనామాకు సంబంధించిన విషయాలను వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ 1998లో అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. అప్పటి నుంచి తాను కాంగ్రెస్ పార్టీలో అంచ లంచెలుగా ఉన్నత పదవులలో చేసినట్లు చెప్పారు. 2001లో కాకినాడ రూరల్, 2006లో పెదపూడి నుండి జడ్పిటిసిగా రెండు మార్లు గెలుపొం దినట్లు చెప్పారు. అప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్‌గా అవకాశం కొద్ది ్దలో చేజారినట్లు తెలిపారు. 2009, 2019లో కాకినాడ రూరల్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందానన్నారు. అప్పటి నుంచి పార్టీలో పని చేశానని రాష్ట్రంలో వైకాపా, టిడిపి, జనసేన వంటి ప్రాంతీయ పార్టీల ప్రభావం వల్ల కాంగ్రెస్‌లో ఉండి తనను నమ్ముకున్న పార్టీకి, కార్యకర్తలకు ఎటువంటి పనులు చేయ లేనని గ్రహించడంవల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తన రాజీ నామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిడిగు రుద్రరాజుకు పంపిం చానని తెలిపారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటి స్తానని వెల్లడించారు. సుమారు ఈ 26 ఏళ్ల కాలంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలను నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**కాకినాడ, ఏప్రిల్4, ప్రభాతవార్త:** కాకినాడజిల్లా పెదపూడిలోని కృపా ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీదుకాణంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఇద్దరికి తీవ్రగాయాలు, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పెదపూడి తహసీల్దార్ సుభాష్, ఎస్సై పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం పెదపూడి గ్రామశివారున కృప ఫైర్ వర్క్ పేరుతో దూలపల్లి శ్రీను అనే వ్యక్తి ఫైర్‌వర్క్స్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో విద్యుదాఘాతం కారణంగా ఫైర్ వర్క్స్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న డోకు బుర్రరాజు (45) పల్లంపాటి శేషరావు(35)లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పెదపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. సామర్లకోటకు చెందిన డోకు బుర్రరాజు (45) పల్లంపాటి శేషరావు (35) వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఫైర్‌వర్క్స్ యజమాని దూలపల్లి శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి. పెదపూడి ఎస్సై పి.వాసు, తహసీల్దార్ సుభాష్‌లు ప్రమాద స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాద ఘటనపై పెదపూడి గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మంటలను అదుపు చేసేందుకు కాకినాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది శాయశక్తుల కృషిచేసి మంటలను అదుపు చేశారు.

# గురుకుల కాలేజీల్లో ఇంటర్ ప్రవేశ పరీక్ష

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ(ఏపీఆర్ఇఐఎస్) నిర్వహణలో ఉన్న జూనియర్ కళాశాలల్లోల ఇంటర్ ప్రవేశాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపీఆర్‌జేసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఏపీఆర్‌జేసీ సెట్2023)కు మంగళవారం నుంచి ఈ నెల 24వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు, ఎపీఆర్ ఇఐఎస్ కార్యదర్శి ఆర్.నరసింహారావు ఈ విషయాన్ని నేడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్ష హాల్ టిక్కెట్లును మే12నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మే 20న మధ్యాహ్నం 2.30గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షాఫలితాలను జూన్ 8న ప్రకటిస్తారు. అపంతరం ఇంటర్ కోర్సుల వారిగా సీట్లు భర్తీ చేసేందుకు తొలివిడుత కౌన్సిలింగ్ జూన్ 12 నుంచి 16 వరకు నిర్వహిస్తారు. జూన్ 19నుంచి 21వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. జూన్ 26నుంచి 28 వరకు మూడో విడుత కౌన్సెలింగ్ జరుగనుంది.

# సీఎం జగన్ కార్యాలయంలో ఘనంగా మహావీర్ జయంతి



మంగళవారం మహావీరునికి నివాళి అర్పిస్తున్న సీఎం జగన్, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** భగవాన్ మహావీర్ జయంతి సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఘనంగా జరిగింది. భగవాన్ మహావీర్‌జైన్ చిత్రపటానికి సీఎం జగన్ పూలమాల వేసి, నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా మహావీర్‌ను సీఎం జగన్ స్మరించారు. జైన మత విశిష్టతను గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, రమేష్ జైన్, రవి కొఠారి, నిర్మల్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ,ప్రతినిధులు సీఎం జగన్‌ను ఘనంగా సత్కరించారు. వారి సమస్యలను వారికి వివరించారు. వారి సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సీఎం జగన్ వారికి తెలిపారు. రాష్ట్రంలో జైన్ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రూ.380 కోట్లకు పెరిగిన అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం: మంత్రి నాగార్జున

**సచివాలయం, ఏప్రిల్4, ప్రభాతవార్త:** బీఆర్ అంబేద్కర్ స్మృతీవనం నిర్మాణ వ్యయం రూ.268 కోట్ల నుంచి రూ.380 కోట్లకు చేరిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ మేరుగు నాగార్జున వెల్లడించారు. నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జరగుతున్న స్మృతీవనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను జూలై నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున అంబేద్కర్ స్మృతీవనం పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడో మారుమూలన రూ.100 కోట్ల వ్యయంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారని చెప్పారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ విజయవాడలో వేల కోట్ల రూపాయల విలువైన పీడబ్ల్యూడీ గ్రౌండ్స్ భూములను అంబేద్కర్ స్మృతీవనంకు కేటాయించడంతో పాటుగా రూ.286 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అయితే స్మృతీనంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా మరికొన్ని భవనాలను నిర్మించాలని నిర్ణయించడంతో అదనంగా మరో రూ. 106 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాటికి పనులను పూర్తి చేయాలనుకున్నా అనివార్యకారణాలతో జూలై నాటికి స్మృతీవనం పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ, సోషల్ వెల్ఫేర్ డైరక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమరవాణాలో 8మంది నిందితులు జిల్లా బహిష్కరణ?

## తిరుపతి ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి నిర్ణయం



**తిరుపతి,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాకు ప్రత్యేకత ఉందని...ఇక్కడ పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలు నెలకొని ఉండటంతో పవిత్రతను కాపాడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తోంది. ఇప్పటికే తిరుపతి జిల్లాను మాదకద్రవ్యాలు,గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో పోలీసుయంత్రాంగంకూడా సెబ్ అధికారులతో కలసి సిద్ధమైంది. ఇదివరకే ప్రజాసంఘాలు, రాజకీయపార్టీల నాయకుల నుంచి వచ్చిన ఆరోపణలు, విమర్శలతో మరింత గట్టిగా గంజాయిపై నిఘా ఉంచారు. గత పదిరోజుల క్రిందట పుణ్యక్షేత్రమైన తిరుమలకొండపైనే ఏకంగా సులభకాంట్రాక్టు ఉద్యోగి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనే 125గ్రాముల గంజాయి తీసుకువచ్చి పట్టుబడిన విషయం తెలిసిందే. తాజాగా తిరుపతి జిల్లాశ్రీకాళహస్తి సమీపంలో భారీ ఎత్తున గంజాయి కలిగిఉన్న, విక్రయాలకు సిద్ధంగా ఉన్న 22కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 20మంది నిందితులను అరెస్టు చేయడంతో సంచలనంగా మారింది .ఈ నేపథ్యంలో పట్టుబడిన వారిలో 8మంది గంజాయి అక్రమరవాణాలో గతంలోనూ ముద్దాయిలుగా ఉన్నారని, వారిపై పీడి యాక్ట్ నమోదు చేశామని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తెలిపారు. అవసరమైతే 8మందిని జిల్లా బహిష్కరణ కూడా చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో గంజాయి రవాణా, విక్రయించే ప్రాంతాలు,గంజాయి సేవించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ,పోలీసుశాఖ అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టిందన్నారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తిరుపతి జిల్లాలో గంజాయి అనే మాట వినిపించకుండా,అక్రమరవాణాతో ఇక్కడకు రాకుండా ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# విద్యావంతులే రాజకీయాల్లో ఉండాలి: ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్




ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి డా॥అరుణ్‌కుమార్, వేదికపై వీసి ఆచార్య రాజశేఖర్, తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్4, ప్రభాతవార్త:** ఉత్తమ రాజకీయాలు కావాలంటే విద్యాధికులే రాజకీయాల్లో ఉండాలని ఎంఎల్‌సి డా॥ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. వర్సిటీలోని బాబూ జగ్జీవన్‌రాం చైర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం 115వ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. వేడుకలకు చైర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.మధుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కీలకోపన్యాసం చేసిన డా॥అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సమాజానికి కావల్సిన రాజకీయాలు ఉన్నత ఆలోచనలతో సంస్కరణలతో కూడినవై ఉండాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడేవారు యుగాంతం గుర్తుండిపోతారన్నారు. అటువంటి కోవలోకి వచ్చే వ్యక్తుల్లో బాబూ జగ్జీవన్‌రాం ఒకరని అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఓటమి ఎరుగని నేతగా రాజకీయల్లో ఉండి అనేక మంత్రిపదవులను నిర్వహించారన్నారు. ఇందులో ప్రజలకు మేలుచేసేలా జగ్జీవన్‌రాం పాలన అందరి మన్ననలు పొందిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా॥అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తుచేశారు. తనకు ఉన్న అపార రాజకీయ అనుభవంతో దేశ రాజకీయాల్లో 3దశాబ్దాలపాటు చక్రం తిప్పారని కొనియాడారు. ఇదంతా చేయడానికి ఒకేఒక్క కారణం అధిక విద్యావంతుడు కావడమే అన్నారు. విద్య ద్వారా అనేక సామాజిక రుగ్మతలు రూపుమాపవచ్చునన్నారు. నాయకుల ఎంపిక మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. నేడు రాజకీయాలు కూడా వృత్తిగా మారిపోయాయన్నారు. తనను ప్రభావితం చేసిన వారిలో డా॥బి. ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీగవన్‌రాం ఆశయాలే అని అన్నారు. నేటితరం పరిశోధకులు సమాజంలో ఉన్న లోటుపాట్లను పూడ్చేలా అధ్యయనాలు చేయాలని అందుకు తన ఎంఎల్‌సి వేతనంలో ఈఏడాది నుంచి ప్రతీ ఏడాది రెండు నెలలు వర్సిటీలోని అంబేద్కర్ చైర్, పూలే చైర్, జగజ్జీవన్‌రాం చైర్‌లకు అందిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలోని ఉన్న అంబేద్కర్ చైర్, పూలే చైర్, జగజ్జీవన్‌రాం చైర్‌లు కలిసి ఒకేవిభాగంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా పరిశోధకులు యూనివర్సిటీ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి ఎదిగేలా అధ్యయనాలు చేయాలన్నారు. దేశవిదేశాల్లో ఉన్న దళితులు అక్కడ రాణిస్తున్నారని ఇది కేవలం విద్య ద్వారా మాత్రమేసాధ్యమన్నారు. వర్సిటీలో ఉన్న ఈ అధ్యయన కేంద్రాల్లో డిప్లమో కోర్సులను ఏర్పాటుచేయాలని కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌పై తరగతులు నిర్వహించాలన్నారు. నేటి రోజుల్లో మేధోసంపత్తి రూపాంతరం చెందాలన్నారు. అది విశ్వవ్యాప్తం కావాలని సూచించారు. సభాధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ వర్సిటీలోని జగ్జీవన్‌రాం చైర్ ఆధ్వర్యంలో నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆయన ఆలోచనా విధానంను సమాజంలోకి తీసుకెళ్ళాలా అకడమిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, ఉద్యోగ సంఘ నాయకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పని చేయటానికి అధికారులు పోటీ పడతారు!

## ఆర్‌డిఓ కార్యాలయ వార్షికోత్సవ సభలో ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో పని చేయటానికి అధికారులు పోటీ పడుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయ వార్షికోత్సవ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్‌డిఓ కెయస్ రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ రామారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక దివ్య క్షేత్రమైన శ్రీకాళహస్తిలో పని చేయటం అదృష్టమన్నారు. ఇక్కడ సమస్యలున్నాయని అన్ని సమాలోచనలు, సమీక్షలతో పరిష్కరిస్తున్నామన్నారు. అయితే నిత్యం అభివృద్ధికి సంబంధించి ఆలోచించే శాసనసభ్యుని బియ్యపు మధుసూధనరెడ్డి పరిపాలనలో పని చేయటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అభివృద్ధి గురించి ఆలోచించే ఒకే ఒక్క అధికారి ఆర్‌డిఓ రామారావు అన్నారు. శ్రీకాళహస్తికి సంబంధించి ఏ పథకం కోరినా ఏ అభివృద్ధి కోరినా లేదనకుండా మంజూరు చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్‌డిఓ కార్యాలయానికి సంబంధించి ఎందరో పోటీ పడ్డారు. అయితే ముఖ్యమంత్రి శ్రీకాళహస్తిని ఖరారు చేసి తనకు చెప్పారన్నారు. తాను ఏది తీసుకెళ్ళినా లేదనకుండా మంజూరు చేస్తున్నారన్నారు. ఈ సభలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మరో సంచలన ప్రకటన చేసారు. త్వరలో శ్రీకాళహస్తిలోని కలెక్టరేట్ వస్తుందని ప్రకటించారు. అందుకు పది ఎకరాల స్థలం కోరారని దానిని కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉంటే పారిశ్రామికంగా గణనీయ అభివృద్ధి జరుగుతుందని ఎంఎల్ఏ అన్నారు. ఇది ప్రకటనలు కాదు. సాధించే ప్రగతి అని వివరించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తెచ్చామన్నారు.

**13 వేల మంది పూజారులతో యాగాలు:** శ్రీకాళహస్తి ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రపంచంలో ఏ ప్రాంతంలోనూ జరపని విధంగా 13వేల మంది పూజారులతో యాగం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. మనం ఎంత కాలం పని చేసామన్నది కాదు. పని చేసినపుడు నిరుపేదలకు, ప్రజలకు ఏం అందించామన్నది ప్రధానం అన్నారు. ఈ సభలో శ్రీకాళహస్తీశ్వరాలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య,ఎంవి ఇన్స్‌పెక్టర్ దామోదరం నాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల తహశీల్దార్‌లు జరీనా,సుధీర్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది,అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.



ఆర్‌డిఓ కార్యాలయం వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ మధుసూదన రెడ్డి

# వసంతోత్సవాల వేళ ఉభయదేవేరులతో స్వర్ణరథంపై మలయప్ప



**తిరుమల,ఏప్రిల్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిపిస్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగారు. వేంకటేశ్వరునికి శ్రీదేవిభూదేవులు ఇరువైపులా ఉంటారు. శ్రీదేవి(లక్ష్మి)బంగారు. స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్తప్రసరణ చక్కగా జరుగుతుంది. బంగారం మహాశక్తివంతమైన లోహం. వెంకన్నకు ఇల్లు, ఇల్లాలు బంగారం. ఇంటపాత్రలు బంగారం. సింహాసనము బంగారమే. స్వర్ణరథం శ్రీనివాసునకి అత్యంత ప్రీతిపాత్రమైంది. స్వర్ణరథాన్ని దర్శించడం వల్ల లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలు, భూదేవి కరుణతో సమస్తధాన్యాలు, స్వామివారి కరుణతో సర్వశుభాలు, సుఖాలు కలుగుతాయని విశ్వాసం. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడు భక్తుల కొంగుబంగారం శ్రీవేంకటేశ్వరస్వామి మంగళవారం ఉదయం తనకెంతో ఇష్టమైన స్వర్ణరథంపై ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ఉభయదేవేరులతో కలసి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. స్వర్ణాభూషిత అలం కృతుడై ధగధగమెరిసే ఆభరణాలతో బంగారు రథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీ తులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. స్వర్ణరథంలో పెద్దజీయర్ స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ సతీ మణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యుడు మారుతీప్రసాద్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగ దీశ్వర్‌రెడ్డి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రెండవరోజూ మలయప్ప ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజనం



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార ప్రతినిధి:** ఏడుకొండల్లో ఆనందనిలయానికి పశ్చిమాన వసంతోత్సవ మండపంలో మలయప్పస్వామి ఉత్సవర్లకు ఆగమోక్తంగా నిర్వహి స్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం మధ్యాహ్నం విశేష స్నపన తిరుమంజనం జరిపించారు. వసంతరుతువులో వేసవి వేడి నుంచి ఉపశమనం కోసం చైత్ర శుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా మూడురోజులు జరిపే వసంతోత్సవాల్లో మంగళవారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో ఆలయ అర్చకులు స్నపనతిరు మంజనం వేదోక్తంగా చేపట్టారు. అనంతరం అక్కడ నుంచి స్వామివారు మం గళమేళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. మూడురోజుల వేడుకకు వసంతమండపాన్ని సహజప్రకృతిసిద్ధంగా పలు రకాల జంతువులు, చెట్ల ప్రతిరూపాలతో తీర్చిదిద్దారు. 250కిలోల వట్టివేర్లు, 500కిలోల సంప్రదా యపుష్పాలు, 10వేలు కట్‌ఫ్లవర్స్‌తో సుందరంగా రూపొందించారు. పచ్చనిచెట్లు, పుష్పాలతో జంతవులు పులి, చిరుత, కోతులు, పునుగుపిల్లి, కొండచిలువ,కోబ్రా, నెమలి, హంసలు,బాతులు, హమ్మింగ్‌బర్డ్స్, మైనా,చిలుకలు ఉన్నాయి. ఈ వేదోక్త కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఓ అల్లం సురేంద్ర, అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

**నేడు ముగ్గురు ఉత్సవర్లకు స్నపనం:** ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు చెంత సన్నిధిలో కొలువై ఉన్న ఉత్సవమూర్తులు వసంతోత్సవాల్లో చివరిరోజు బుధవారం పూజలందుకోవడం విశేషం. చివరిరోజు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.



# వేదవిశ్వవిద్యాలయంలో ఔషధీవనం అభివృద్ధిపనులు మరింతగా చేపట్టండి: గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఔషధీవనం ఏర్పాటు, పలు అభివృద్ధి పనులు దిశగా విశ్వవిద్యాలయం అధికారులు చర్యలు తీసుకోవడం మంచిదని కులాధిపతి, రాష్ట్రగవర్నర్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. ప్రపంచానికి వేదవిద్య ప్రధానమని, వేదాలను కాపాడుకోవాల్సిన బాధ్యత,అవసరం ఉందనిఅన్నారు. సనాతన హిందూ ధర్మంలో వేదాలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. రాష్ట్రగవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్‌నజీర్‌ను ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి , కులసచివులు డాక్టర్ ఏవి రాధేశ్యామ్‌తో బాటు విజయవాడలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వ కంగా మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న వేదవిశ్వవిద్యాలయం ఏడవ స్నాతకోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. విశ్వవిద్యాలయం ప్రగతిని, విద్యావిధానాన్ని వివరించారు.

# తిరుపతి ఎస్‌జిఎస్ ఆర్ట్సుకళాశాలకు న్యాక్ ఎ గ్రేడ్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి::** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థల్లో తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలలో ఉత్తమవిద్యాబోధనకుగాను న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్ గుర్తింపు లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత గోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశా లలో ఉత్తమ విద్యాబోధన, కళాశాల నిర్వహణ, గ్రంధాలయం, వసతి గృహాలు, కళా శాల ఆవరణలో పచ్చదనం పెంపొందించి పర్యావరణం పరిరక్షణ, ఇతర అన్ని అం శాల్లో ఉత్తమ విధానాలు అమలు చేస్తున్నందుకు న్యాక్ సంస్థ ఈ సర్టిఫికెట్ అందించింది. టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం ఉదయం జరిగిన టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సమీక్షలో టిటిడి జెఇఓ సదా భార్గవి, డిఇఓ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఇఓ గోవిందరాజన్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్ సర్టిఫికెట్ అందుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

సంఖ్య: 712/2022-పి1, వేలం ప్రకటన తేది: 27.03.2023

శాఖీయంగా సేకరించబడిన అటవీ ఫలసాయము ఉన్నది ఉన్నట్లుగా ప్రభుత్వ కలప డిపో, రాజమహేంద్రవరంలో టేకు, మారుజాతి మరియు వెదుర్ల ఫలసాయమును ఉ.10.30 గంటలకు 21.04.2023, 21.05.2023 మరియు 21.06.2023 తేదీలలో బహిరంగ వేలం వేయబడును. ఇతర వివరాలను ఈ కార్యాలయపు పనివేళల్లో సంప్రదించవచ్చును.

సం/- జిల్లా అటవీశాఖాధికారి, తూర్పుగోదావరి డివిజను, రాజమహేంద్రవరం

DIPR.No.9028/CL/Advt/1/1/2022-23, తేది: 04.04.2023

వార్త


ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతివ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

-థామస్ జఫర్సన్

# అవినీతి పాపం ఎవరి పుణ్యం?

చేసింది చెప్పుకోవడం చాలా సులభం. కానీ చెప్పింది చేయడం ఎంతో కష్టతరం. అది అందరి వల్ల సాధ్యమయ్యే పని కాదు. అందులో రాజకీయాల్లో మరింత కష్టం. ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికార పీఠం ఎక్కేందుకు ఎన్నో ఆపదమొక్కులు, వాగ్దానాలు చేస్తుంటారు.అవన్నీ అమలు చేయలేరని, చేయరని అటు చెప్పేవారికి ఇటు వినేవారికి స్పష్టంగా తెలుసు. అయినా వారు చెప్తూనే వుంటారు, వీరు వింటూనే వుంటారు. దేశంలో మహావృక్షంలా పెరిగి పట్టిపీడిస్తున్న అవినీతి అంతమొందించే విషయంలో స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచీ తిరుగులేని పోరాటం చేస్తున్నామని, కూకటివేళ్లతో సహా పెకిలించి వేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని పెద్దపెద్ద ప్రకటనలు చేస్తూనే వున్నారు. సందర్భం వచ్చినా రాకపోయినా అవినీతి గురించి అధికారంలో వున్న నాయకులుగానీ, ప్రతిపక్ష నాయకులుగానీ అందరూ మాట్లాడే మాటలే ఇవి. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ (సిబిఐ) వజ్రోత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా ప్రసంగిస్తూ అవినీతిపరులు ఎంతటి శక్తివంతులైనా కర్తవ్య దీక్షలో ముందడుగు వేసి తిరుగులేని పోరాటం చేయాలని సిబిఐ అధికారులకు కర్తవ్యబోధ చేసారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అవినీతిని ఎదుర్కొనేందుకు రాజకీయ సంకల్పానికి కొదవ లేదని ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాలు అందుతాయని సిబిఐ అధికారులు చేయాల్సి ందల్లా అవినీతిపై పోరాటం చేయడమొక్కటేనని స్పష్టం చేసారు. ప్రజాస్వామ్య న్యాయాలకు అవినీతి పెద్ద అవరోధంగా మారిందని దాన్నించి దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత సిబిఐ అధికారులపైనే ఉందని స్పష్టం చేసారు. ప్రభుత్వం ద్వారా నిజమైన లబ్ధిదారులకు దక్కాల్సిన రేషన్, ఇళ్లు, పింఛన్, స్కాలర్‌షిప్పులను లూటీ చేస్తున్నారని ప్రధాని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని వ్యక్తం చేసిన అభిప్రాయాల్లో ఎంతో వాస్తవం ఉంది. అందులో మరో వాదనకు చోటు లేదు. దేశవ్యాప్తంగా నిరుపేద సంక్షేమం కోసం లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న అనేక పథకాలు దళారుల ప్రమేయంతో నీరుగారిపోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణాలు, ఇతర నిర్మాణాత్మక పథకాలు కూడా ఈ అవినీతి నుంచి బయట పడలేకపోతున్నాయి.ఇక అవినీతిపరులైన అధికారులను అటు కేంద్ర స్థాయిలో సిబిఐ, ఇటు రాష్ట్రాల స్థాయిలో అవినీతి నిరోధక శాఖలు(ఎసిబి) వలవన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులున్న అక్రమార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. సంఖ్యాపరంగా తక్కువేమీ కాదు. ఒక్కొక్కరి దగ్గర కోట్లాది రూపాయల విలువైన ఆదాయానికి మించిన ఆస్తులను కనుగొంటున్నారు. మరికొందరు లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొంటూ రెడ్‌హాండెడ్‌గా పట్టుపడుతున్నారు. కేసు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో విస్తారంగా ప్రచారం అవుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తునదాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్న ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకూబొంకూ లేకుండాపోతున్నది. లంచాలు తీసుకునేందుకు వెనుకాడ్డం లేదు. సిబిఐ, ఎసిబి దాడులను పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో సిబిఐ,ఎసిబి దాడులంటే భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్ట్ అయితే సమాజంలో విలువవుండదనే భయం ఉండేది. ఇప్పుడవేమీ లేవు. జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి వచ్చినవారు కూడా మళ్లీ అదేబాటలో పయనిస్తున్నారు. ఇందుకు కారణాలుఏమిటి, కారకులెవరు తదితర కోణాల్లో ఆలోచించాల్సి న తరుణమిది. అన్నిటికంటే మించి చట్టాల్లో వున్న లొసుగులు, రాజకీయ అండదండలుంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమను ఎవరూ ఏమీ చేయలేరని ధైర్యం అంతకంతకూ పెరిగిపోతున్నది. దీనికి తగినట్లు కొందరు రాజకీయ నాయకులు ఈ అవినీతిపరులకు రక్షణగా నిలబడుతున్నారు. వీటన్నింటికంటే మించి దేశంలో రాజకీయ అవినీతి ప్రబలిపోతున్నది.పరాకాష్టకు చేరిందన్నా తప్పులేదు. రాజకీయ అవినీతిని కట్టడి చేయడంలో పాలకులు విఫలమవుతున్నారేమోనని అనిపిస్తున్నది. నేతలే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్నారు. మొన్నామధ్య పశ్చిమ బెంగాల్ మంత్రి ఒకరు ఉపాధ్యాయ నియామక కుంభకోణంలో భారీఎత్తున లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కోట్లాది రూపాయలు తీసుకువెళ్లి తన ఆప్త మిత్రురాలి ఇంట్లో భద్రపరిచారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈ గుట్టును రట్టుచేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించారు.టెండర్లు, వస్తువుల కొనుగోళ్లలో ఒక శాతాన్ని మంత్రి అడుగుతున్నారని చెప్తూ తన మంత్రివర్గ సహచరుడు విజయ్‌సింగ్లాపై పంజాబ్ సిఎం భగవత్ సింగ్ మాన్ ఆ మధ్యవేటు వేసారు.ఇంకోమంత్రి తన చావుకు కారణమని స్పష్టంగా రాసి ఆ మధ్య కర్ణాటక ఓ యువకాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు.దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది.ఆ రాష్ట్రాన్ని గతంలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో "పది శాతం కమీషన్ సర్కార్" అని ప్రతిపక్షంలో వున్న బిజెపి పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. కానీ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ లంచాల శాతం ముప్పైనుంచి నలభైశాతానికి ఎగబాకిందని స్థానిక కాంట్రాక్టుల సంఘం బహిరంగంగా ఆరోపించింది. ఇలా చెప్పుకుంటూపోతే దేశంలో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతున్నదో రాజకీయ అవినీతి పరాకాష్టకు చేరుకున్నదో నిఘాఏజెన్సీలకు తెలియందికాదు. ఉన్నతస్థాయిలో రాజకీయ అవినీతికి ఫుల్‌స్టాప్ పెట్టించగలిగితే కింది స్థాయిలో కొంతవరకైనా ఈఅవినీతికి మంగళం పాడగలుగుతాం.

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

## ప్రజావాక్కు



### విద్యావాక్కు చట్టంలో లొసుగులు

పదమూడేళ్లక్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం తీసుకురావడం వెనుక ముఖ్యోద్దేశ్యం అందరుపిల్లలు స్కూళ్లకు వెళ్లడం,చేరినవారు కనీసం 10వ తరగతి వరకు కొనసాగడం,వారందరూఅర్థవంతంగా చదువునేర్చుకోవడానికి అనువైన, ప్రోత్సాహకరమైన,స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడం.6-14వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈచట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ స్కూళ్లన్నీ 25శాతంసీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే నిబంధనను బేఖాతరు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది.విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దేశంలో ఆరు కోట్లమంది పిల్లలు పాఠశాల ముఖమే చూడటం లేదని,25 శాతం బాలబాలికలు ఐదో తరగతిలోనే బడి మానివేస్తున్నట్లు జాతీయ సాక్షరమిషన్ వార్షికనివేదిక తెలియచేస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతుల, సిబ్బందిలేమి ఇందుకు ముఖ్య కారణం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి!

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రమంత్రి కెటిఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాయడం అందరూ స్వాగతించాలి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీ వెళ్లినా ప్రైవేటీకరణ వద్దని కేంద్రాన్ని కోరడం లేదు. ప్రైవేటీకరణ తమకు ఆమోదయోగ్యమైతే అదే విషయం ప్రజలకు చెప్పాలి. ఇది తెలుగుప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇప్పటికే ఆంధ్రా బ్యాంక్ కనుమరుగైపోయింది. తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అందరినీ కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయండి

రాష్ట్రంలో 11యూనివర్సిటీలలో బోధన, పరిశోధన తగినంత మంది ప్రొఫెసర్లులేక ఉన్నత విద్యారంగం యూనివర్సిటీలలో కుంటుపడుతుంది.నియామకాలు జరగక చాలా సంవత్సరాలు అవుతుంది. పి.హెచ్.డి పట్టాలు పొందిన డాక్టరేట్ అర్హత కలిగిన నిరుద్యోగులు ప్రొఫెసర్ నియామకం కోసం సంవత్సరాల కొద్దీ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో అన్ని పోస్టులు నింపుతున్నారు కానీ ప్రొఫెసర్ పోస్టులను నింపకపోవడం బాధాకరం.

-రాపాక రవీందర్, జనగాం

### మరో పెద్ద స్కాం?

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో పాలకులు మరో మోసానికి తెరలేపారు.నిన్ననే మంత్రిగారు అమరావతిలో గోతులు పూడ్చడానికి రూ.లక్షల కోట్లు గుమ్మరించాలా అని ప్రశ్నించారు. సామాన్యులకు దీని వెనుక దాగున్న కుతంత్రం అర్థం కాదు.కానీఇప్పుడు ఆఇళ్లస్థలాల గోతులు పూడ్చేనెపంతో ప్రజల సొమ్ము కైంకర్యం చేయడానికి వేసిన ఎత్తుగడ మాత్రమే. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఇలా స్థలాలు ఇచ్చిన ప్రతిచోటా భారీగా దోచుకున్నారు. కొండలు,గుట్టలు,అడ్డంగా తవ్వుకుపోయి ప్రజాధనం కొల్లగొట్టారు.ప్రతి సంక్షేమపథకం వెనుక భారీ కుంభకోణాలుదాగి ఉంటున్నాయి. కేంద్రపెద్దల అండదండలు ఉన్నంత వరకు ఈ కార్యక్రమాలు నిరంతరం, నిర్విఘ్నంగా కొనసాగుతాయనడంలో ఎటువంటి సందేహంలేదు. ఢిల్లీ పర్యటనల చిదంబర రహస్యంకూడా ఇదే. అప్పుతెచ్చుకోవడం, అక్కడి వారికి కావలసిన ఎన్నికల నిధులు సమకూర్చడం? ప్రజలందరూ ఇప్పుడిప్పుడే ఈ వాస్తవాలను గ్రహిస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎవరొచ్చినా చేసేదేమీ ఉండదు

తెలంగాణలో బి.ఆర్.ఎస్ పాలనముగియడానికి మరో తొమ్మిది నెలలు మిగిలి ఉంది. అధికారంలో ఉన్న ఈ తొమ్మిదేళ్లలోను బి.ఆర్.ఎస్ నాయకులు రాష్ట్రానికిమంచి చేయాలని తపించారు.ప్రజలకు చేయగలిగిదంతా చేశారు. తమపాలనలో వినూత్న పథకాలన్నింటినీ ప్రవేశపెట్టారు. దేశమంతా తెలంగాణవైపు చూసేలా చేశారు.మెట్రో సర్వీసులు, ఫ్లైఓవర్లు ఎటువైపు చూసినా కనబడుతున్నాయి. బి.ఆర్.ఎస్ నాయకులు గతంలో ఎన్నడూలేని విధంగా విద్య, వైద్య, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేశారు. అయితే ఇవేమీ చూడలేక కళ్లు మూసుకున్న బిజెపి కాంగ్రెస్‌లు సాధారణ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి మేము వస్తామంటే మేము వస్తామని కొట్లాడుకుంటున్నారు. ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జరిగేవి కొట్లాటలు. మతకలహాలేకానీ అభివృద్ధి కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

ఈ నెలలో ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ప్రారంభం అయింది. ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం సహిరి, ఇఫ్తార్ వేళలలోకరెంట్ కోతలేకుండా చూడాలి. అలాగే ప్రార్థనా మందిరాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ముస్లింలకు అవసరమయ్యే వస్తువులు మార్కెట్లో విరివిగా దొరికే విధంగా చూడాలి. రంజాన్ నెలలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# కర్షక జీవితాలు కన్నీటి జలపాతాలు!

**దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి.మరో సంవత్సరంలో జరగ బోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీ లు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి.ఉద్యోగులకు ఇస్తున్న సదుపా యాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

వర్తమాన పరిస్థితుల్లో వ్యవసాయరంగం మనుగడ అత్యంత ఆందోళనకరంగా మారింది. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిసంవత్సరం పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండాపోయింది. వ్యవసాయరంగానికి సంబంధించిన అన్నిరకాల ఖర్చులు పెరిగిపోయాయి. పెట్టుబడులకు, రాబడికి హస్తిమశకాంత మంత వ్యత్యాసముంది. తిండిపెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు. ఆరుగాలం శ్రమించి దేశానికే కాదు ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజల కడుపు నింపుతున్న కర్షకుల కడుపులు ఆకలితో అలమటిస్తున్నాయి. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనే నాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. రైతు జీవితం నిరంతరం కష్టాలకు గురవుతున్నది.అప్పుల బాధలు అధికమవుతున్నాయి.అనుకూలమైన పరిస్థితులు రైతన్నలను నిండా ముంచుతున్నాయి. వాతావరణం మీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. వ్యవసాయం తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న వాస్తవం విస్మరించలేం. రైతుల జీవితాలు అప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేట్ అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, ఒత్తిళ్లు భరించలేక అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. మరికొంత మంది రైతులు ఉరితాళ్లతో ఊపిరిని తీసుకుంటున్నారు. రైతులపై అప్పుల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు. అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు?వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్షత? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచి లభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలిచావులు సంభవిస్తున్నాయి. పెరిగిన చమురు ధరలు కూడా వ్యవసాయరంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా పెరిగిన ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్న పరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు. దీనిపై విస్తృత మేథోమధనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కొవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది.కొవిడ్ సంక్షోభం సుమారు రెండు సంవత్సరాలు అత్యంత తీవ్రంగా కొనసాగి జనజీవితాలను అనేక అష్టకష్టాలకు గురిచేసింది. సరఫరా వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. సామాన్య ప్రజలపై తీవ్రప్రభావం చూపింది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా సుమారు 67 లక్షల మంది కొవిడ్ వలన మరణించారు. కరోనా సంక్షోభం నుండి కుదుటపడి, ప్రపంచ జనజీవనం సాధారణస్థితికి వచ్చి, ఊపిరిపీల్చుకుంటున్న తరుణంలో పుండుమీద కారం చల్లినట్లు రష్యా,ఉక్రెయిన్‌ల మధ్య సంవత్సరకాలంపైగా కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధఃపాతాళానికి దిగజార్చింది. ప్రపంచ ప్రజల బతుకులను ఛిద్రం చేసింది. చమురుపై ఆధారపడిన ప్రపంచ రష్యా,



ఉక్రెయిన్ మధ్య యుద్ధంతో కకావికలమై ఆర్థిక మాంద్యంలోకి జారిపోయింది. పలు దేశాలు ఆకలికేకలతో అలమటిస్తున్నాయి. ఆకలి కేకలు ప్రతిధ్వనులతో మారుమోగుతున్న ప్రపంచాన్ని ఆదుకోవాలి. ఆకలితో అలమటిస్తున్న వివిధ దేశాల పరిస్థితిని అవగాహన చేసుకుని, ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయరంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. దురదృష్టవశాత్తు వ్యవసాయ రంగం తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నది. భారతదేశంలో సగం మందికి జీవనాధారం వ్యవసాయం. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎంతో మందికి జీవనోపాధి కలిగిస్తున్న వ్యవసాయం రంగం తీవ్ర సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నది.వ్యవసాయరంగమంటే నష్టాలకు, కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చేవరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధరలేక సొంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హాలాలను వదిలేసి పొలాలను అమ్ముకుని నగరాలకు వలసపోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. ఇప్పటికే రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారెవరూ వ్యవసాయం చేయడం లేదు. భవిష్యతరాలకు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని రోజులు సమీపించాయి. ఇలాంటి అస్తవ్యస్తమైన స్థితిలో వ్యవసాయం కనుమరుగైపోయే దుర్దినాలు దాపురిస్తున్నాయి. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా?ప్రపంచం ప్రస్తుతం ఆహారకొరతను ఎదుర్కొంటున్నది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్, యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది. ఆహార సరఫరాలో ఏర్పడిన ఆటంకాలు నీటికొరత వలన ప్రజలు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను అధిగమించిన భారత్ ప్రపంచంలో ఐదో బలమైన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించినట్లు బ్లూంబర్గ్ నివేదిక చెబుతున్నప్పటికీ బ్రిటన్ తలసరి ఆదాయంతో పోల్చిచూస్తే భారత్ తలసరి ఆదాయం చాలా తక్కువ. భారతదేశంలో కూడా పౌష్టికాహార సమస్య పెరిగింది. వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఇబ్బడి ముబ్బడిగా ఆహార ధాన్యాలు పండుతున్నాయి. అయినా చాలా మంది ప్రజలు ఇంకా ఆహారం లేక అలమటిస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి సన్నగిల్లుతున్నది.ద్రవ్యోల్బణం స్థాయి పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలి బాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురుచూస్తున్నారు.పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.మార్కెట్లో మాత్రం ఆహార ధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒకదానికొకటి పొంతనలేని పరిస్థితుల మధ్య దగాపడుతూ దిక్కుదోచని రైతులు రుణమాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. ఎన్నో రంగాలకు ఉదారంగా రాయితీలిస్తూ వారి అప్పులను మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతుల రుణాలను మాఫీ చేయడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నాయో అర్థంకావడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల పాలయితే వాటిని ఆదుకోవడంలో అలసత్వంవహిస్తూ, ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ వ్యవస్థలు నష్టపోతే, వాటిని ఆదుకోవడానికి ముందుకు రావడంలో గల ఔచిత్యం అర్థం కావడం లేదు. దశాబ్దాల తరబడి సాగుతున్న ప్రహసనానికి స్వస్తి చెప్పాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే రైతాంగం వ్యవసాయానికి పూర్తిగా స్వస్తిచెప్పక తప్పదు. ఈ విషయంలో కేంద్రం పెద్ద మనసుతో ఆలోచించాలి. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి.మరో సంవత్సరంలో జరగబోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి.ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. ●

# ఆర్థికాభివృద్ధిలో జలరవాణా కీలకం

యేచన్ చంద్రశేఖర్

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో జరుపుకునే జాతీయ నేవీ దినోత్సవంలా కాక ప్రధానంగా పౌర షిప్పింగ్‌కు సంబంధించి జరుపుకునే వేడుక. ప్రపంచంలోని ఒక మూల నుండి మరొక మూలకు వస్తువులను రవాణా చేయడంలో అత్యంత చక్కటి వ్యవస్థీకృత, సురక్షితమై, బలమైన పర్యావరణహితంగా ఖండాంతర వాణిజ్యం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో అవగాహనను విస్తరించడానికి జాతీయ సముద్ర దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. భారతదేశానికి సంబంధించినంత వరకు మొట్టమొదటిసారి 5 ఏప్రిల్ 1919న సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ వారి నౌక ఎస్ఎస్ లాయల్టీ ముంబై నుండి లండన్ వరకు జరిపిన ప్రయాణం జ్ఞాపకార్థం. జాతీయ సముద్రయాన దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జరుపుకుంటారు. ఈ సందర్భంగా 30మార్చి నుండి 5 ఏప్రిల్ వరకు మర్చంట్ నేవీ వీక్‌గా భారత ప్రభుత్వం హోం వ్యవహారాలు, ఓడరేవుల మంత్రిత్వశాఖలు ప్రకటించాయి. భారతీయ సముద్ర పరిశ్రమ అభివృద్ధికి మరింత దోహదపడాలనే లక్ష్యంతో 22 ఫిబ్రవరి 2021న ప్రధాన మంత్రి మారిటైమ్ ఇండియా విజన్ 2030ని ప్రకటించారు. గత సంవత్సరం జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ సహాయమంత్రి ఈ దృక్పథాన్ని నెరవేర్చడానికి ప్రపంచ భాగస్వామ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రపంచ వాణిజ్యం సముద్ర పరిశ్రమకు జీవనాధారం. అది లేకపోతే ఈ పరిశ్రమకు ఉనికే లేదు. ప్రపంచవాణిజ్యంలో




భాగంగా 95 శాతం కంటే ఎక్కువ సరుకు రవాణా అంటే సాలీనా దాదాపు 11 బిలియన్ టన్నులు జలమార్గం ద్వారానే జరుగుతుంది. ఒకింత నమ్మశక్యం కానప్పటికీ ఇదంతా కూడా కేవలం 50వేల వాణిజ్య నౌకల ద్వారా జరుగుతుంది. వాణిజ్య నౌకల నిర్మాణం, పటిష్టత, ఓడరేవుల సామర్థ్యం ప్రపంచ వాణిజ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. ఇందుకు ఉదాహరణంగా 2020లో సుజాయ్ కెనాల్‌లో ఎవర్ గివెన్ వాణిజ్య నౌక మునక గురించి ప్రస్తావించవచ్చు. సముద్ర గర్భం నుండి ఈ నౌక విడుదలయ్యే వరకు 60బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ వాణిజ్యం స్తంభించిపోయింది. మిగతావాటితోపాటు ఈనౌకలో ప్రత్యేకించి టాయిలెట్ కాగితం తయారీకి కావలసిన కలప గుజ్జు ఉండడంతో టాయిలెట్ పేపర్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ కొరత కొవిడ్-19మహమ్మారి కారణంగాకాక జలరవాణాలో ఉత్పన్నమైన సంక్షోభం కారణంగా ఏర్పడిన ప్రత్యక్ష ప్రభావం. పర్యావరణ పరిరక్షణకు సముద్ర పరిశ్రమ అత్యంత కీలకమైనది.90 శాతం ప్రపంచ వాణిజ్యం జలరవాణా ద్వారా జరుగుతున్నప్పటికీ ప్రపంచ జిహెచ్‌జి ఉద్గారాలలో షిప్పింగ్ పరిశ్రమ నుండి వెలువడేది కేవలం 1.7 శాతం మాత్రమే. దీని అర్థం టన్ను కిలోమీటర్‌కు జిహెచ్‌జి ఉద్గారాల విషయానికి వస్తే షిప్పింగ్ అత్యంత సమర్థవంతమైన రవాణా విధానం అన్ని స్పష్టమవుతోంది.పర్యావరణ ప్రభావాన్ని మరింత తగ్గించేందుకు పరిశ్రమ తీవ్రంగా కృషి చేస్తోంది. 2008 స్థాయిలతో పోలిస్తే 2050 నాటికి షిప్పింగ్ నుండి జిహెచ్‌జి ఉద్గారాలను కనీసం 50శాతం తగ్గించాలని 2015లో ఐఎమ్ఒ లక్ష్యంగాపెట్టుకుంది. 2008-2018మధ్య ఉద్గారాలు 3.2శాతం తగ్గడంతో ఈ లక్ష్య సాధనలో విజయం సాధిస్తుందని ఆశిద్దాం. ప్రస్తుతం భారతదేశ తీర భద్రత మూడుఅంచెల నిర్మాణం ద్వారా నిర్వహించబడుతుంది. ఇండియన్ నేవీ ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌లో గస్తీ నిర్వహిస్తుంది. అయితే ఇండియన్ కోస్ట్‌గార్డ్ 200 నాటికల్ మైళ్ల వరకు పెట్రోలింగ్ నిఘాను నిర్వహిస్తుంది. ●

# కోర్టులు ప్రజాస్వామ్యానికి గొడుగులు!

పూసాల సత్యనారాయణ

కంచే చేను మేస్తే దిక్కెవ్వరు? పాలకులే అవినీతికి పాల్పడితే ఇంకెక్కడిది ప్రజాస్వామ్యం? కరుడుగట్టిన నేరస్తులే ముఖ్యమంత్రులు, మంత్రులుగా ఎన్నికై రాజ్యాంగం కాపాడుదామని ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజలకు నిస్వార్థ నిష్పక్షపాత సేవ చేస్తామని త్రికరణశుద్ధిగా చేసిన ప్రమాణాలు నిలిస్తే ఒట్టు. భారత రాజ్యాంగం తెలిసిన ప్రజాప్రతినిధులు ఎంత మంది ఉన్నారు? వారిలో పరిపాలన దక్షత ఉందా? న్యాయవ్యవస్థపై కనీస పరిజ్ఞానం ఉన్న రాజకీయ నాయకులు అసలు ఉన్నారా? కేంద్రమంత్రి కిరణ్‌రిజిజూ చేసిన వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదులు ఎందుకు తీవ్ర నిరసన తెలియచేస్తున్నారు. అత్యున్నత కార్యాలయంలో న్యాయశాఖ మంత్రిగా ఉండి న్యాయవాదులను యాంటీ ఇండియా గ్యాంగ్ అని సంబోధించి వారిని కించపరచడం ఎంతవరకు సమంజసం? చట్టాలను పరిరక్షించుటకు జీవితాలను అంకితం చేస్తున్నవారిపై బాహాటంగా విమర్శించడం ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని న్యాయవాదులు మూకుమ్మడిగా గళం ఎత్తారు. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే ఇలాగే ఉంటుంది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఎందుకు ఎదురుదెబ్బ తగిలింది?తనకు బెయిల్ మంజూరీ చేయాలని వేసిన పిటిషన్ రోస్ అవెన్యూకోర్టు ఎందుకు నిరాకరించింది? ఆయనపై అభియోగాలు చాలా తీవ్రమైనవని బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని సాక్షులను బెదిరించే అవకాశం కూడా ఉందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడం సరైనదని విశ్లేషకుల అభిప్రాయం. ఉన్నతమైన పదవిలో ఉండి ఢిల్లీ లిక్కర్ స్కాంలో అభియోగాలు ఎదుర్కోవడం ప్రజాస్వామ్యం నవ్వుల పాలవుతుంది. వార్త ఆగదు నిజం దాగదు. దానికి ఎంతటి వారైనా మూల్యం చెల్లించుకోకతప్పదు.నీతివంతమై నిజాయితీకి నిలువెత్తుగా ఉండే ఆమ్ ఆద్మీ పార్టీకి ఢిల్లీ ప్రజలు అధికారం కట్టబెడితే చేసే నిర్వాకంఇదేనా? ఇటువంటి గడ్డు కాలంలో ప్రజాస్వామ్యం ఎక్కిఎక్కి ఏడుస్తుంటే కన్నీరు తుడిచి తల్లిలా అక్కున చేర్చుకొని రక్షించేది కోర్టులు మాత్రమే. తెలంగాణ కొరకు తెగించి కొట్లాడి సాధించింది. అంతటి చరిత్ర ఉన్న బిఆర్ఎస్ తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతి సాధించి రికార్డులు బద్దలుకొట్టింది అనడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్‌కు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది బిఆర్ఎస్ మాత్రమేనని ఘంటాపథంగా చెబుతున్న తరుణంలో ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ముఖ్య



మంత్రి కుమార్తె కవితను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలుమార్లు ప్రశ్నించడం తెలంగాణ రాజకీయాలలో గాలిదుమారం సృష్టించింది. నిప్పు లేనిది పొగరాదు అన్నట్లు కవిత నీతి నిజాయితీని సంకోచిస్తున్నారు. ఈ తీవ్రమైన ఆరోపణలు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి ప్రయత్నించదని ఒక్కొక్క ఎమ్మెల్యేకు వంద కోట్లతో పాటు పదవులు కాంట్రాక్టులతో బేరంకుదిర్చే ప్రయత్నం చేశారని, అడ్వాన్స్ డబ్బుతో మొయినాబాద్‌లోని ఫైలెట్ రోహిత్‌రెడ్డి హౌస్‌కు వచ్చారని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇది దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గట్టి ఎదురుదెబ్బతగిలింది. ఈ ఆరోపణలపై విచారణలు పూర్తి అయి కోర్టులో తేలేవరకు ఏది నిజమో ఏది అబద్ధమో చెప్పలేని పరిస్థితి ఉంది. స్వామీజీలకు ఆధ్యాత్మికవేత్తలకు రాజకీయాలతో సంబంధం ఎందుకు? పరిపాలకులకు మతాధికారులతో చేతులు కలపడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమే. అటువంటి ప్రభుత్వం పేకమేడల్లా కూలిపోక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడగట్టుకొని కేంద్ర ప్రభుత్వంపై యుద్ధాలు ప్రకటించడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ఆవులు ఆవులు కుమ్ములాడితే మధ్యన లేగల కాళ్లు విరిగినట్లుగా ఉంది. నేటిరాజకీయ పరిస్థితి. ఇటీవల చోటు చేసుకున్న టిపిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజి రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఒకవైపు విచారణలు మరోవైపు అరెస్టులు కొనసాగుతున్నాయి. రోజు రోజుకు అనేక కొత్త విషయాలు వెలుగులోనికి వస్తున్నాయి. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఉంది నేటి భారతదేశ రాజకీయాలు. ఉన్నతాధికారులు మంత్రులు నీతి నిజాయితీగా ఉంటే అవినీతికి అర్రులు చాచకుండా ఉంటే దర్యాప్తు సంస్థలకు పోలీసు వారికి కోర్టువారికి చేతి నిండా పనిఉండేనా?పరిపాలకుల నీతి నిజాయితీ ఏ పాటి ఉందో తేటతెల్లం అవుతుంది. ప్రశ్నపత్రాల లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రతిభ ఉన్నవారికి అన్యాయం జరగకుండా చూడాలి.దీనికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలి. డబ్బున్న అనర్హత వ్యక్తి అధికారంలోనికి వస్తే దొంగకు తాళాపు చెవి ఇచ్చినట్లే అవుతుంది. దేశం గురించి లెక్చర్ ఇచ్చేవారు తన సొంత రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది. ఉట్టి కెగురనమ్మ స్వర్గానికి ఎలా ఎగురుతుంది. అధికారం పీఠం కొరకు అహర్నిశలు కొట్లాడుకునే రాజకీయ పార్టీలు ప్రజాక్షేమాన్ని పట్టించుకునేదెక్కడా?ఆర్థిక సంక్షోభం ఒకవైపు, సామూహిక హత్యాచారాలు మరోవైపు, కొమ్ముకాస్తున్న కాలుష్యం ఇంకొకవైపు, సందట్లో సడేమియాలా విజృంభిస్తున్న కరోనా మనిషి ఊపిరి తీస్తుంది. కోట్లు కుమ్మరించి నిర్వహించుతున్న ఉప ఎన్నికలు దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని రక్షించేది అవినీతిపరులను శిక్షించేది న్యాయస్థానాలు మాత్రమే. ప్రజలు చైతన్యవంతులై ఓటునే ఆయుధంగా చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పట్టాలపై ఎక్కించే సమయం ఆసన్నమయింది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## కాట్రేనికోనలో ఆసరా చెక్కులు పంపిణి

6 లో..





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## చిన్న జిల్లాల ఏర్పాటుతో సత్వర సమస్యలకు

# పరిష్కారం

### వార్షిక వేడుకల్లో కలెక్టర్ కృతిక శుక్ల



**కాకినాడ ఏప్రిల్ 4, ప్రభాతవార్త బ్యూరో :**

పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా చిన్న జిల్లాల ఏర్పాటుతో ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. కాకినాడ జిల్లా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తొలుత కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియలను వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఆర్వో కె శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ పి శ్రీనివాస్ తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ అధికారులు బృంద స్ఫూర్తితో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు సాధించగలిగామని పేర్కొన్నారు. ఇందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గతేడాది కాలంలో జిల్లా సాధించిన పురోగతి స్ఫూర్తితో బాగా పనిచేసి మరింత పురోగతి సాధించేందుకు కృషిచేయనున్నట్లు వెల్లడించారు. వివిధ అంశాలను తమ

తరువాయి 6లో..




## వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్

**అల్లవరం, ఏప్రిల్ 04, ప్రభాత వార్త:** ప్రతి మహిళ ఆర్థికంగా పరిపుష్టి సాధించేందుకు మహిళల పేరున అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళల పక్షపాత ప్రభుత్వంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. అల్లవరం

తరువాయి 6లో..



## అక్రమనిర్మాణం కూల్చివేసే వరకు పోరాడుతా

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన

మండపేట ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో మండపేట కలువపువ్వు సెంటరులోనీ జామియా మసీదుకు చెందిన స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ ప్రభుత్వ ఉత్తర్వులు ( జీవో) జారీ చేసినట్లు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు మీడియాకు తెలిపారు.

తరువాయి 6లో..

## మహిళలపై సైకో దాడి

# ఒక మహిళ మృతి

### ప్రాణాపాయ స్థితిలో మరో మహిళ





**అమలాపురం టౌన్, ఏప్రియల్ 04 ప్రభాతవార్త :**

డా.బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని ఎఎంజి కాలనీలో ఒక ఉన్మాధి ఇద్దరు మహిళలపై దాడి చేయడంతో మన్నే శ్రీదేవి(28) అనే మహిళ అక్కడి కక్కడే మృతిచెందగా కమ్మిడి వెంకట రమణ(45) అనే మహిళ తీవ్ర గాయాలు పాలవ్వడంతో అమలాపురం ఏరియా ఆసుపత్రి కి తరలించారు.. నెల్లూరు కి చెందిన మత్తులో ఉన్న ఒక ఉన్మాది ఎఎంజి కాలనీ లోని ఒక ఇంట్లోకి చొరబడి ఇద్దరు మహిళలపై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేయడంతో మన్నే శ్రీదేవి అక్కడ కక్కడే మృతి చెందగా మరోహిళకు తీవ్రంగా గాయాలయ్యాయి.. తీవ్ర గాయాలైన కమ్మిడి వెంకటరమణ అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. డిఎస్పీ ఎం.మాధవ రెడ్డి ఆద్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..

తరువాయి 6లో..



## ఆహార పరిశ్రమల స్థాపనకు విరివిగా రుణాలు అందించాలి

- కలెక్టర్ శుక్లా

**అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** :ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం ద్వారా ఆహార సంబంధిత పరిశ్రమలకు విరివిగా రుణాల అందించి యూనిట్లు నెలకొల్పుతూ సంబంధిత వర్గాల జీవనోపాది మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టర్ కార్యాలయం లో మగళవారం జిల్లాస్థాయి ఉద్యాన

తరువాయి 6లో..

## కారు బోల్తా..

- ఐదుగురికి తీవ్ర గాయాలు




**ముమ్మిడివరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ముమ్మిడివరం మండలం కొమానపల్లి వద్ద 216 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యానాం వైపునుండి పాలకొల్లు వైపు వేగంగావెళ్తూ అదుపు తప్పి జాతీయ రహదారి పై అదుపుతప్పిపల్టీలు

తరువాయి 6లో..

### ప్రజా రంజక పాలన

## జగనన్నతోనే సాధ్యం

- జక్కంపూడి రాజా



**కోరుకొండ ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)** : ప్రజా రంజక పాలన జగనన్నతోనే సాధ్యమని, మళ్లీ ఆయనే ముఖ్యమంత్రిగా చేయాలని, అక్క చెల్లెమ్మలు ఆశీర్వదిం చాలని రాజనగరం నియో జవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు. కోరుకొండ జూనియర్ కాలేజ్ ఆవరణలో నిర్వహించిన భారీ ఆసరా మూడో విడత చెల్లింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో మరోసారి ప్రజారంజక పాలన అందించాలంటే జగనన్నతోనే సాధ్యమవుతుందని, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని,సంక్షేమం,

తరువాయి 6లో..



## సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు

- ఎంపీపీ పర్వత రాజబాబు

**శంఖవరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు కింద వివిధ సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని.. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి ప్రజలకు వీటిని అందించేందుకు కృషి చేయాలని శంకవరం ఎంపీపీ పర్వత రాజబాబు కోరారు . మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ ప్రగతిని తెలియజేశారు అన్నవరం కత్తిపూడి వజ్ర కోటం సర్పంచ్ లు కుమార్ రాజా సత్తిబాబు గుర్రాజు లు మాట్లాడుతూ గ్రామాలను కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో

తరువాయి 6లో..

## అక్రమనిర్మాణం కూల్చివేసే వరకు పోరాడుతా

ఈ మేరకు వక్ఫ్ బోర్డ్ సీఈఓ జిల్లా ఎస్పీ, మండపేట మున్సిపల్ కమిషనర్లకు జారీ చేసిన జీవో కాపీ నకళ్ళను మీడియాకు అందజేశారు. ఈ అక్రమ నిర్మాణం పై గత నెల 20 నుండి తాను పోరాటం. చేస్తున్నట్లు తెలిపారు. గతం లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా నామ మాత్రంగా నాలుగు రోజులు నిలిపివేశారన్నారు. అయితే ఆ తరువాత మామూలుగానే పనులు ప్రారంభించడంతో రాజమండ్రి ఆర్జేడీ కి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం విజయవాడ వెళ్లి అక్కడ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటర్, ప్రిన్సిపల్ సెక్రటరీ లకు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా వక్ఫ్ బోర్డ్ సీ ఈ ఓ ను కలసి సమస్యను వివరించగా ఆయన వక్ఫ్ బోర్డు రికార్డులు పరిశీలించి సదరు స్థలం మసీదు కు చెందినదిగా తీర్మానిస్తూ తక్షణం అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముస్లిం లకు ఎదురైన ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యే వరకు తాము ముస్లిం ల వెన్నంటే వుంటానని కామన హామీ ఇచ్చారు.

## మహిళలపై సైకో దాడి ఒక మహిళ మృతి



నిందుతున్ని స్థానికులు పోలీసులకు అప్పగించారు.. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు చేరుకుని మృతి చెందిన శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. సైకో గురించి దర్యాప్తు జరుగుతుందని పోలీసులు అన్ని విషయాలు వెల్లడిస్తారని మంత్రి చెప్పారు. అదేవిధంగా ఆస్పత్రిలోని చికిత్స పొందుతున్న వెంకటరమణ ను మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పి సుధీర్ కుమార్ రెడ్డి, మంత్రి తనయుడు శ్రీకాంత్, ఎంఎల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు,మున్సిపల్ చైర్మెన్ రెడ్డి సత్యనాగేంద్రమణి,వైయస్సార్ సిపి నేతలు చెల్లుబోయిన శ్రీను,వంటెద్దు వెంకన్నాయుడు, సంసాని బులినాని,కౌన్సిలర్లు తదితరులు పరామర్శించారు.



## కారు బోల్తా.. ఐదుగురికి తీవ్ర గాయాలు

కొట్టి తిరగబడిన కారు అందులో ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఉన్నట్టు సమాచారం కారులో ప్రయాణిస్తున్న అయిదు గురుకు తీవ్రగాయాలు కాగా ముగ్గురి పరిస్థితి విషమం ఉన్నట్లు తెలిసింది. క్షత గాత్రులను అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు. పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్రకు చెందిన రాపాక డానియల్, నక్క జయశ్రీ సఖినేటిపల్లి కి చెందిన ఏ మమతా శ్రీ ఎం సత్యసాయి లతోపాటు మరో వ్యక్తి ఉన్నారు. కారులో ప్రయాణిస్తున్న అయిదు గురుకు తీవ్ర గాయాలయ్యాయి అందులో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలించారు ఈ మేరకు ముమ్మిడివరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆహార పరిశ్రమల స్థాపనకు విరివిగా రుణాలు అందించాలి

కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార సంబంధమైన పరిశ్రమలకు 35% సబ్సిడీ అందు తుందని ఇందులో భాగంగా ఫిసాంద్ర పథకం ద్వారా షెడ్యూల్ కులాల మహిళల కేటగిరీకి 60 శాతం సబ్సిడీ 30% అందించడం జరుగుతుందన్నారు. వెరసీ 90% సబ్సిడీ లభిస్తుందన్నారు. మిగిలినవ కేటగిరీల వారికి 70% సబ్సిడీ లభిస్తుం దన్నారు. జిల్లాకు ఫిసాంద్ర కింద 216 ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజస్ కింద 51 యూనిట్లు మంజూరయ్యాయని, వీటి మంజూరు కు ఆయా వర్గాల వారి నుండి దరఖాస్తులు స్వీకరించి సద్వి నియోగపరుచుకునేటట్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మల్లికార్జునరావు, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, ఎల్ డి ఎం లక్ష్మీనారాయణ, మెప్మా పీడీ ప్రియంవద తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట..

మండలం కోడూరుపాడు లో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం మూడో విడత నిధులు విడుదల కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలకు అగ్ర తాంబూలం వేస్తూ వారి పేరుని సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతుందన్నారు.అక్క చెల్లెమ్మ ఖాతాల్లో పొదుపు సంఘాల రుణాలు మొత్తం సొమ్మును నాలుగు దఫాలుగా నేరుగా వారి చేతికి అందిస్తామని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన ప్రకారం మూడు విడతలు అందించడం జరిగిందన్నారు. మహిళా పక్షపాతి అయిన ముఖ్యమంత్రి జగన్ కు మహిళలు అండగా నిలవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ , ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్, వైసీపీ ముఖ్య నాయకులు కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. పలువురు మహిళలకు ఆసరా చెక్కులను మంత్రి విశ్వరూప్ తదితర అధికారుల చేతుల మీదుగా అందజేశారు. మండలంలో మూడు విడతలుగా వైఎస్సార్ ఆసరా మొత్తం రూ. 34,41,48,281 విడుదలైనట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు సాధనాల వెంకటరావు, వైస్ ఎంపీపీలు వడ్డి గంగ, ముత్యాల రామకృష్ణ, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కర్రి వెంకట రామరాజు, ఎంపీడీవో జి.సరోవర్ రావు, తహసీల్దార్ ఎస్ ఎస్ ఎస్ ప్రసాద్, ఏపీఎం షేక్ సయ్యద్ హుస్సేన్, డ్వాక్రా మహిళలు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ లు పాల్గొన్నారు.

## చిన్న జిల్లాల ఏర్పాటుతో సత్వర సమస్యలకు పరిష్కారం

దృష్టికి తీసుకొచ్చి ప్రజా సేవల విస్తృతికి కృషిచేసినందుకు మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. అదే విధంగా ఏడాది కాలంలో జిల్లాలో వివిధ శాఖలు సాధించిన ప్రగతిని కలెక్టర్ వివరించారు. జిల్లాస్థాయి స్పందన కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రతి నెలా మొదటి సోమవారం మండల,నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని, అర్జీలను 99 శాతం మేర నిర్దేశ గడువులోగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కీలక ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న కాకినాడలో విమానాశ్రయం ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. కాకినాడ ఎంపీ ఇప్పటికే ఈ విషయమై కృషిచేస్తున్నారన్నారు. రబీ 2021, ఖరీఫ్ 2022 సీజన్లలో రైతుల నుండి 1,100 కోట్ల విలువైన 5 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణపై రైతులు పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారన్నారు. రైజ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఆంగ్లభాషా నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నామని తుని, కాకినాడ అర్బన్, కాకినాడ రూరల్, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు 5,310 మంది విద్యార్థులకు ఈ శిక్షణ ఇచ్చామన్నారు. మిగిలిన నియోజకవర్గాల్లోనూ ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు గత సంవత్సంరం నిర్వహించిన కంబైన్డ్ రిక్రూట్ మెంట్ ద్వారా ఉమ్మడి జిల్లా పరిధిలో మొత్తం 717 సిబ్బంది పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. తొండంగి మండలంలో రెండువేల ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతున్న బల్క్ డ్రగ్ పార్క్ జిల్లా పారిశ్రామిక ప్రగతిలో మైలురాయిగా నిలవనుందన్నారు. దేశంలో న్యూఢిల్లీ, కోల్‌కతాలో మాత్రమే ఉన్న ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ) క్యాంపస్ కాకినాడలోనూ ప్రారంభించామని త్వరలో కోనపాపపేట వద్ద 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వసతులతో శాశ్వత ప్రాంగణం నిర్మాణానికి శంకుస్థాపన జరగనుందని తెలిపారు. వ్యాపారాలు దిశగా నడిపించి, ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో నాలుగు చేయూత మహిళా మార్టులతో పాటు సామర్లకోట టీటీడీసీ ప్రాంగణంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో వస్త్ర బ్రాండ్‌తో రెడీమేడ్ వస్త్ర తయారీ యూనిట్ పనిచేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలోనూ, మత్తు పదార్థాలకు అడ్డుకట్ట వేయడంలోనూ పోలీసు శాఖ బాగా పనిచేసిందని కలెక్టర్ వివరించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద కాకినాడ జిల్లాలో ఇప్పటికే 14,587 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. వందేళ్ల తర్వాత చేపట్టిన సమగ్ర భూ సర్వేలో భాగంగా 149 గ్రామాల్లో సర్వే ప్రక్రియను పూర్తిచేసినట్లు కలెక్టర్ కృతికా శు క్లా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం ఆర్‌డీవోలు బీవీ రమణ, జె సీతారామారావు, డీఎస్పీ అంబికా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేనికోనలో ఆసరా చెక్కులు పంపిణి



**కాట్రేనికోన ఏప్రియల్ 4 (ప్రభాతవార్త) :** పేద ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రని స్థానిక శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు మంగళవారం కాట్రేనికోన ఎంపీడీవో కార్యాలయం పక్కన మండల కన్వీనర్ నల్లా నరసింహ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన వైయస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు ముందుగా వైయస్ రాజశేఖర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతూ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటున్నాం అన్నారు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల అమల్లో గల తేడాలను ప్రజలు గమనించాలన్నారు సంక్షేమ పథకాల ద్వారా సుమారు రెండు లక్షల కోట్లు నేరుగా ప్రజలకు పంపిణీ చేశామని ఎక్కడా కూడా లంచాలకు అవకాశం లేకుండా చేశామన్నారు ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు ఇచ్చిన మాట ప్రకారం రెండు విడతల ఆసరా ఇచ్చామని నేడు మూడో విడతలో భాగంగా మండలంలోని 1351 మహిళా సంఘాలకు 8 కోట్ల 98లక్షల ,39 వేల 172 రూపాయలు అక్క చెల్లెమ్మల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు దానికి సంబంధించిన చెక్కును మహిళలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏడిద చక్రపాణి రావు, కాశి బాల ముని కుమారి, ఎమ్మెస్ ఎంఈ డైరెక్టర్ నల్లా బేబీ జానకి, జడ్పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నడింపల్లి సూర్యనారాయణ రాజు( సూరిబాబు), పాలెపు ధర్మా రావు, స్థానిక సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, నాతి అలివేణి సత్యనారాయణ, ఏడిద సుబ్బు, చల్లగల వెంకటలక్ష్మి అప్పారావు , అక్కల శ్రీధర్,గుత్తులవీరవెంకటసత్యనారాయణ ,బొమ్మిడి శ్రీనివాస్, అక్కలశివరాం, పాకలపాటి సత్యమాంబికావర్మ ,మల్లాడి ఆదినారాయణ, తిరుమాని సత్తిబాబు, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ కే కామేశ్వరరావు, ఏ పి ఓ ఎం.వెంకటేశ్వర రావు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, సొసైటీ అధ్యక్షులు, నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## అవసరమైన వారికి కోవిడ్ పరీక్షలు తప్పనిసరి

### అడిషనల్ డీఎంఅండ్ హెచ్ ఓ సుమలత..



**అంబాజీపేట, ఏప్రియల్ 04, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న కారణంగా డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన వారికి కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని కొత్తపేట అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ ఎం.సుమలత చెప్పారు. అంబాజీపేట పీహెచ్ సీలో వైద్యాధికారి వి. గౌతమి అధ్యక్షతన ఎఎన్ఎంలు, ఆశాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ ప్రస్తుతం మన డివిజన్ పరిధిలో కోవిడ్ కేసులు కొత్తగా నమోదు కాలేదన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకై ప్రతీ పీహెచ్సీలోను రోజూ ఐదు రాపిడ్ కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారు పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. వాతావరణంలో మార్పులు కారణంగా ప్రతీ ఒక్కరూ జ్వరం, దగ్గు, రొంపతో బాధపడుతున్నారని, అటువంటి వారిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కాలంలో చిన్నారులకు టీకాలు వేసేలా వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డెలివరీలు ప్రభుత్వ ఆస్పత్రిలోనేవేసుకునేలా గర్భిణీలను ప్రోత్సహించాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఇంటింటా సర్వే చేసి రోగులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో సీహెచ్ ఓ బి.అప్పారావు, పీహెచ్ఎన్ రత్నకుమారి, స్టాఫ్ నర్స్ విజయ తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు

విలీనం చేయడం వల్ల గ్రామాలు ఆర్థిక పరిపుష్టి కోల్పోతున్నాయని గృహ నిర్మాణాలు అప్రూవల్ కు14 శాతం ఆదాయం వచ్చేదని నేడు మూడు శాతం మాత్రం వస్తుందని , ఆ వచ్చే ఆదాయం కూడా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, దీనివల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుతుందని, గృహ నిర్మాణాలు అప్రూవల్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచాయతీలకి వదిలేయాలని తమ సమస్యను జిల్లా దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దీనిపై ఎంపీడీవో రాంబాబు స్పందించి సర్పంచుల సమస్యను మండల పరిషత్ ద్వారా తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఐసిడిఎస్ పిడి పద్మావతి మాట్లాడుతూ తల్లి గాని తండ్రి గాని లేని పిల్లలు ఒకటి నుండి పదో తరగతి వరకు చదువుతున్న పిల్లలకు కేంద్ర ప్రభుత్వం స్కాలరు అందిస్తుందని తెలపడంతోమిషన్ వాత్సల్య దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని. సర్పంచులు ప్రజాప్రతినిధులు అర్హులు ఎవరైనా ఉంటే పంపించాలని ఆమెకోరారు . శంకవరం విద్యుత్ అధికారి కుమార్ రాజా మాట్లాడుతూ మండపం గ్రామం అన్నవరం సబ్‌స్టేషన్ పరిధిలో ఉందని ఈ గ్రామాన్ని కూడా శంకవరం సబ్ స్టేషన్ పరిధిలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా కొత్తపల్లి గైరంపేట గ్రామాలకు శంఖవరం పొలాల చుట్టూ తిరిగి వెళుతుందని ఈ లైన్ కూడా శంకవరం ఊర్లోనుండి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు తమ ప్రగతిని తెలియజేశారు ఎంపీపీ రాజబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరుతున్న లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుబ్రహ్మణ్యం వైస్ ఎంపీపీ దారా వెంకటరమణ ఈగల చిన్నములు జడ్పిటిసి మల్లేశ్వరి ఎంపీటీసీలు జిలకర విష్ణు సతీష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వీరబాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## ప్రజా రంజక పాలన జగనన్నతోనే సాధ్యంబిబిజక్కంపూడి రాజా

అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసే ప్రభుత్వం కావాలంటే ముఖ్యమంత్రి స్థానలో జగన్మోహన్ రెడ్డిని మరోసారికూర్చోబెట్టాలన్నారు. అలాగే తమలాంటి వారిని శాసనసభ్యులుగా గెలిపించాలని, ఇందుకు మహిళల చల్లని ఆశీస్సులు కావాలనికోరారు. ప్రతిపక్ష నేతగా 13 జిల్లాల్లో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ప్రజల కష్టాలను, ఇబ్బందులను గుర్తించి, వాటిని తీర్చడానికి నవరత్నాల పేరుతో మేనిఫెస్టో సబ్ రూపొందించారన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వాగ్దానాలన్నిటినీ నెరవేర్చారన్నారు.గత ప్రభుత్వంలో చంద్రబబాబు డ్వాక్రా రుణాలు మాఫీచేస్తానని,బ్యాంకుల నుంచి బంగారం విడిపించి తెస్తామని హామీయిచ్చి,ఎగనామం పెట్టారని, పొదుపు సంఘాల మహిళలు అప్పట్లో జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారన్నారు. రాజానగరంనియోజకవర్గంలోనే మూడు విడతల్లో 5800 సంఘాలకు135 కోట్లు నేరుగా అక్కాచెల్లెమ్మల అక్కౌంట్లలో వేశారన్నారు. కుల మత, ప్రాంతం రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్నవారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అడపా కనక రాజు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ నక్కా రాంబాబు,వుల్లి బుజ్జిబాబు,పూశయ్య, కడియాలపాపారావు,రమాదేవి, సూరిశెట్టి సత్యవతి, గొల్లవిల్లి అప్పల నర్స,ఏరియా కోఆర్డినేటర్ జనార్ధన్ రావు,ఏ.పీ.ఎం జయంతిరాజు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## అన్నంపల్లి లో గంగమ్మ తల్లి జాతర

**ముమ్మిడివరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** యాదవుల కులదేవత గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలు ముమ్మిడివరం మండలం అన్నం పల్లి లో మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి ఈ జాతర మహోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు జాతర సందర్భంగా అమ్మవారిని భాజా భజంత్రీలు మేల తాళాలు బాణాసంచా కాల్పులతో గ్రామంలో ఊరేగించారు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేకాట శిబిరంపై దాడి 6గురు వ్యక్తుల అరెస్టు

**ముమ్మిడివరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ముమ్మిడివరం మండలం కొత్తలంకలో పేకాట శిబిరం పై ముమ్మిడివరం పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురు వ్యక్తులు అదుపులోకి తీసుకుని వారి నుండి 17వేల తొమ్మిది వందల నగదు స్వాధీనం చేసుకున్నారు కొత్తలంకలో ఒక ఇంట్లో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు ఆకస్మికంగా దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి నుండి నగదు స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు ఆధారపడినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు

## జిల్లా వికేంద్రీకరణ తో సమస్యలు పరిష్కారం

### - కలెక్టర్ హిమాన్షు శుక్లా



**అమలాపురం కలెక్టరేట్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** :జిల్లాల పునర్విభజన లో భాగంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆరంభం నాటికి సమస్యలు ఎక్కువగా ఉండేవని పరిపాలన వికేంద్రీకరణ తో సమస్యలు చాలావరకు పరిష్క రించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. మంగళ వారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిబ్బంది తో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన కొత్తలో చాలా సమస్యలు ఆటంకాలు ఉండేవని వాటిని దశలవారీగా పరిష్కరించి జిల్లా పరిపాలనపై పట్టు సాధించామని తెలిపారు. జిల్లాలో ఉన్న వనరులు వాటి ద్వారా సంపద సృష్టించడంపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కోనసీమ ప్రజలందరికీ జిల్లా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ శుక్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, కలెక్టరేట్ పరిపాలనాధి కారి కాశీ విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## కుంగిన కుండలేశ్వరం ఆర్అండ్ బి రోడ్డు

**కాట్రేనికోన ఏప్రిల్4ప్రభాతవార్త:** మండలకేంద్రమైన కాట్రేనికోన నుండి కుండలేశ్వరం వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు టన్నెల్ పేటకు సమీపంలో కుంగిపోయింది.ఓల్డ్ అయినాపురం కాలువ లోకి దిగుడు నీరు వెళ్ళేందుకు తూర ఉన్న ప్రాంతంలో రోడ్డుకు రెండువైపులా రంధ్రాలు పడ్డాయి.భారీ వాహనాలు ఇటువైపుగా ప్రయాణించడం వల్ల రోడ్డు కుంగిపోయిందని స్థానికులు ఆరోపించారు. రాత్రివేళ ప్రయాణిస్తున్న పలువాహనదారులు ఈగోతుల్లో పడి గాయాలపాలయ్యారని వీరు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన కాకినాడ వెళ్ళాలంటే కాట్రేనికోన, ఉప్పలగుప్తం తదితర మండలాలకు చెందిన ప్రయాణికులు ఈరోడ్డునే ఆశ్రయిస్తారు.అర్ అండ్ బి అధికారులు స్పందించి తక్షణమే మరామత్తులు చేపట్టాలని లేని ఎడల భారీ వాహనాలు రాకుండా అడ్డుకట్ట వేస్తామని స్థానికులు హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీకి నులుకుర్తి రాజీనామా

### త్వరలో ఏ పార్టీలోకి వెళ్ళేది తెలియజేస్తా



**కాకినాడ ఏప్రిల్ 4, ప్రభాతవార్త బ్యూరో** : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్టు కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. తాను సుమారు 26ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిలలో పనిచేస్తూ నేటితో ఆ పార్టీతో ఉన్న బంధంను తెంచుకుంటున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కాకినాడలోని ఓ హోటల్లో తన రాజీనామాకు సంబంధించిన విషయాలను వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ 1998లో అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. అప్పటినుంచి తాను కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఉన్నత పదవులలో చేసినట్లు చెప్పారు. 2001లో కాకినాడ రూరల్, 2006లో పెదపూడి నుండి జడ్పిటిసిగా రెండు మార్లు గెలుపొందినట్లు చెప్పారు. అప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్గా అవకాశం కొద్దిలో చేజారినట్లు తెలిపారు. 2009, 2019లో కాకినాడ రూరల్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని కొద్దిగ ఓట్ల తేడాతో ఓటమి చెందానన్నారు. అప్పటినుంచి పార్టీలో పని చేశానని రాష్ట్రంలో వైకాపా, టీడీపీ, జనసేన వంటి ప్రాంతీయ పార్టీల ప్రభావం వల్ల కాంగ్రెస్లో ఉండి తనను నమ్ముకున్న పార్టీకి, కార్యకర్తలకు ఎటువంటి పనులు చేయలేనని గ్రహించడం వల్ల తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు పంపించానని తెలిపారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. సుమారు ఈ 26 ఏళ్ల కాలంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలను నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

## రాగి జావ తాగేందుకు స్టీలు గ్లాసులు వితరణ



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త):** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రాగి జావ తాగేందుకు కామనగరువు గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ స్టీల్ గ్లాసులు సమకూర్చారు. అమలాపురం రూరల్ మండలం చిట్టెమ్మ చెరువు వద్ద గల మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆమె సందర్శించారు. రాగి జావ తాగేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారందరికీ స్టీల్ గ్లాసులు అందించి విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. పాఠశాల పిఎంసి కమిటీ, ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులందరికి స్టీల్ గ్లాసులు అందజేసి ఆమె దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మానవత దృక్పథంతో ముందుకు వచ్చి విద్యార్థుల కోసం గ్లాసులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ అరుణకుమారి చంద్రశేఖర్ ను స్థానికులు అభినందించారు.

### అమలాపురం అల్లర్ల కేసులు ఎత్తివేత

# ప్రకటనపై భగ్గుమన్న దళితులు

### ప్రభుత్వమే నేరస్తులను కాపాడడం సిగ్గుచేటంటూ కలెక్టరేట్ ముట్టడి.



**అమలాపురం కలెక్టరేట్, ఏప్రియల్ 4, ప్రభాతవార్త** : ప్రశాంత కోనసీమలో అల్లర్లు సృష్టించిన అసాంఘిక శక్తులు అమాయకులా... వారిని ప్రభుత్వం కాపాడడం సిగ్గుచేటుగా భావిస్తూ.. దళితుల పంతం జగన్ అంతం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసి కలెక్టరేట్ ను ముట్టడించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత ప్రజా సంఘాలు. డాక్టర్ ఆర్ అంబేద్కర్ పేరును జిల్లాకు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ అమలాపురం లో ముందస్తు ప్రణాళికతో అల్లర్లు సృష్టించి రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే ఇళ్లపై దాడి చేసి, గృహ దహనాలకు పాల్పడిన అసాంఘిక శక్తులను చట్టం ప్రకారం శిక్షించకుండా వారందరూ అమాయకులుగా భావించి కేసులు ఎత్తివేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గృహ దహనాలకు పాల్పడి ప్రభుత్వ ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించిన నేరస్తులను నిర్దోషులని ప్రకటించి కేసులు ఎత్తివేస్తామని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం రాజ్యాంగాన్ని చట్టాలను అపహాస్యం చేయడమేనని ఆరోపించారు. పోలీస్ యంత్రాంగం నేరస్తులను పట్టుకుంటే రాజకీయ స్వప్రయోజనాల కోసం ఇది పోలీసుల వైఫల్యం అని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. అందరూ అమాయకులు అయితే అసలు దోషులు ఎవరని దళిత ప్రజా సంఘాలు ప్రశ్నించారు. ఒక దళిత మంత్రి, వెనుకబడిన తరగతికి చెందిన శాసనసభ్యుని ఇంటిని దహనం చేస్తే నేరస్తులను శిక్షించకుండా మంత్రికి ఎమ్మెల్యేకు న్యాయం చేయకపోతే రాష్ట్రంలో ఉన్న దళితులకు, వెనుకబడిన తరగతుల వారికి రక్షణ ఎలా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అమలాపురం అల్లర్ల కేసుల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, అల్లర్లు సృష్టించిన నిందితులందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ముందస్తు ప్రణాళిక చేసిన సూత్రధారులు పాత్రధారులను అరెస్టు చేయాలని, హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన 28 దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులందరూ ఐక్యంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ శుక్లాకు అందించారు.

ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక చైర్మన్ డిబి లోక్, కన్వీనర్ జంగా బాబురావు, ఇసుకపట్ల రఘుబాబు, రేవు తిరుపతిరావు, బొంతు రమణ, గిడ్ల వెంకటేశ్వరరావు, గెడ్డం సురేష్ బాబు, నెల్లి లక్ష్మీపతి, పాలమూరి మోహన్ బాబు, నూతనపాటి వివేక్, నక్క సంపత్ కుమార్, మెండు రమేష్, బాబు బొంతు బాలరాజు దేవరపల్లి శాంతి కుమార్, పెద్ద ఎత్తున దళిత యువకులు పాల్గొన్నారు.

## ఆప్తజన బాంధవుడు జక్కంపూడి గణేష్



**సీతానగరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త** : మండలంలో ఇనుగంటి వారి పేట సర్పంచ్ సత్యం శ్రీ రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగ జోనల్ ఇంచార్జ్ జక్కంపూడి గణేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జక్కంపూడి రాజా హాజరైనారు స్థానిక ద్వారకమాయి ఫంక్షన్ హాల్ నందు సర్పంచ్ ఏర్పాటు చేసిన కేకు ను కట్ చేసి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. అనంతరం 1500 మంది పేదలకు 10 కేజీలు చొప్పున బియ్యం శాసనసభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జక్కంపూడి గణేష్ పై గాని తన పైన ప్రజలు, అభిమానులు చూపిస్తున్న ఈ అభిమానానికి ఎప్పుడు కృతజ్ఞతతో ఉంటామని తమకు ఇంతటి ప్రజాధరణ గుర్తింపు పెరగడానికి తల్లిదండ్రులైన జక్కంపూడి రామ్మోహన్ రావు విజయలక్ష్మి లు చేసిన కృషి వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వారు చూపించిన విధానాల ద్వారా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని అన్నారు. తమ్ముడైన జక్కంపూడి గణేష్ ఇంత పెద్ద ఎత్తున ప్రజాదరణ పొందడానికి కారణం ఎప్పుడు ఎవరు ఏ అవసరమేర్పడిన తక్షణమే స్పందించి సహాయ సహకారాలు అందించడం వల్లనే పెద్ద ఎత్తున ప్రజాధరణ పొందాడని ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో యువజన విభాగ ఇన్చార్జిగా కూడా నియమితులయ్యాడని భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు జక్కంపూడి రాజా అన్నారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గణేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోస్న, వైస్ ఎంపీపీ సత్యం మదన్ బాబు, జడ్పిటిసి సుజిరాజు, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, కన్వీనర్ గంటా శీను, కో కన్వీనర్ కరుటూరి హరిబాబు, సాదే చంటిబాబు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## చాంబర్ కొత్త కార్యవర్గ ప్రమాణస్వీకారం

### అధ్యక్షుడుగా తాతాజీ,ప్రధాన కార్యదర్శి యెండూరి



**అమలాపురం, ఏప్రిల్4ప్రభాతవార్త** : దిఅసోసియేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రతిష్ఠాత్మకంగా జరిగింది.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ముఖ్య అతిధిగా హాజరై ఛాంబర్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలాపురం ఛాంబర్ కి తాము అందుబాటులో ఉంటామని వ్యాపారస్తులకి సహయ సహకార మందిస్తామన్నారు అధ్యక్షులు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ అమలాపురానికి ఏదో ఒక ఏరియాలో ఆటోనగర్ ఏర్పాటు చేసుకోవడానికి స్థలం కేటాయించాలని కోరారు.అలాగే ఏభై అషోసియేషన్ లతో ఏర్పడిన ఈ చాంబర్ వ్యాపారులు,సభ్యులు,ప్రతినిధుల సమిష్టి కృషితో కార్యకలాపాలు వుంటాయన్నారు.అందుకు అందరూ సహకరించాలని తనకు వెన్నంటి వున్న మెంబర్లకు తాతాజీ అభినందించారు.చాంబర్ గౌరవాధ్యక్షులు బోణం కనకయ్య మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నున్న ఈ చాంబర్ ని జిల్లా అషోసియేషన్ చాంబర్ గా వచ్చే ఏడాది కి రూపుదిద్దాలని సూచించారు. అందుకు తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. కొత్త కార్యవర్గాన్ని ఆయన అభినందించారు.కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వ్యాపారరంగం అభివృద్ధి కి చాంబర్ పాటు పడాలన్నారు.చాంబర్ ద్వారా సేవాకార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అలాగే రాజకీయాలు, వ్యాపార రంగం ముడిపడి వుందని భవిష్యత్తులో అందుకు అనుభంధ కార్యక్రమం రూపొందించాలని అన్నారు.అధ్యక్షుడు తాతాజీ, ప్రధాన కార్యదర్శి యెండూరి నాగేశ్వరరావు, కోశాధికారి కరెళ్ళ రమేష్ బాబు, నాగబాబు ఛాంబర్ ప్రతినిధులు ప్రమాణ స్వీకారం చేశారు.

# భారతదేశం అమూల్య రత్నం

## బాబుజగ్జీవన్ రామ్

**అంబాజీపేట, ఏప్రియల్ 04, ప్రభాతవార్త** : బీహర్ రాష్ట్రములోని చాంద్వా గ్రామములో 1908 ఏప్రియల్ 5న చోభిరామ్, వసంతదేవి దంపతులకు బాబు జగ్జీవన్ రామ్ జన్మించారు. తండ్రి బ్రిటీష్ సైన్యములో ఉద్యోగము చేస్తూ కొన్ని కారణాల వలన ఉద్యోగ%శీ% వదిలి తమ సొంత ప్రాంత%శీ%లో వ్యవసాయ%శీ% చేసుకుంటూ జగ్జీవన్ రామ్ నుఎంతో బాధ్యతగా చదివించారు. 1914 సంవత్సరములో పాఠశాల విద్యను పూర్తి చేసి ఉన్నత చదువులకు అర్రాటిన్ స్కూల్లో జాయిన్ అయ్యారు. తరువాత భారతదేశములో పేరు గాంచిన బనారస్ హిందు యూనివర్సిటిలో డిగ్రీ చదివారు. విద్యార్థిగా కులవివక్షకు గురి అవుతూ, ఎన్నో ఆవరోదాలు ఎదురైనా తనలక్ష్యాన్ని గురి తప్పకుండా ఎంతో నిబద్ధతతో ఎన్నో మెట్లు ఎక్కి దేశ ఉపప్రధాని పదవి అందుకున్న ధీరుడు జగ్జీవన్ రామ్.భారత పార్లమెంటు కేబినేట్ మంత్రిగా ఎక్కువ కాలం పనిచేయటమే కాకుండా 1936- 1986 వరకు ఐదు దశబ్దాల పాటు పార్లమెంటరీయన్ గా ఉండటం మరో రికార్డు ఈయన సొంతం. 1946-52 వరకు కార్మిక మంత్రిగా, 1952-56 వరకు సమాచారశాఖ మంత్రిగా, 1956-62 రవాణా,రైల్వేశాఖ మంత్రిగా, 1962-63 రవాణా సమాచారశాఖ మంత్రిగా, 1966-67 కేంద్ర కార్మిక ఉపాది, వ్యవసాయ శాఖమంత్రిగా, 1967-70 ఆహార వ్యవసాయ శాఖమంత్రిగా, 1974-77 వ్యవసాయ,నీటి పారుదల శాఖ మంత్రిగా, 1977-79 భారత ఉప ప్రధానిగా, 1976-80 మధ్య భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షునిగా వ్యవహరించారు. కేంద్ర క్యాబినెట్ మంత్రిగా ఏ శాఖను నిర్వర్తించినా అందులో విజయం పొంది అందరి అభినం దనలు పొందడం ఈయన వ్యక్తిత్వం. నేడు బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా. నూకపెయ్యి కుమార్. పుల్లేటికుర్రు, అంబాజీపేట మండలం

## డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం అయ్యేవరకు వారపు సంతను నిర్వహించవద్దు

### నేడు వారపు సంత బంద్..

**అంబాజీపేట, ఏప్రియల్ 04,ప్రభాతవార్త** : అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో పూర్వం నుండి జరుపుతున్న వారపు సంతను బుధవారం నిర్వహించవద్దని సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు స్థానికులు చెప్పారు. గత రెండు వారాల నుండి సంతలో పేరుకుపోయిన చెత్తను, మాంసం, చేపల వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది తొలగించలేదన్నారు. దాంతో వాటి నుండి దుర్వాసన వెదజల్లడంతో స్థానిక చిన్నారులు, వృద్ధులు అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. మార్కెట్లో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా తొలగించినప్పటికీ బుధవారం సంత నిర్వహించిన అనంతరం పేరుకుపోయిన వ్యర్థాలను, చెత్తను తొలగించకపోతే నానా ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సంతకు వచ్చే వ్యాపారులకు, వినియోగదారులకు ముందస్తుగా తెలియపరిచేందుకు బ్యానర్లను ఏర్పాటు చేశామన్నారు. మాచవరం పంచాయతీ పరిధిలో నెలకొన్న "చెత్త"సమస్య పరిష్కారమయ్యే వరకు కొర్లపాటివారిపాలెంలో వారపు సంతను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని అధికారులను, వ్యాపారులను కోరారు.

## గురుకుల బాలుర ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి: ప్రిన్సిపల్ కెవి హరినాధరావు



**అడ్డతీగల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల లో ఐదో తరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అడ్డతీగల ప్రిన్సిపల్ కె.వి.హరినాధరావు తెలిపారు.నాలుగో తరగతి చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఎస్టి,ఎస్ సి అభ్యర్థులు జూన్ 1 తేదీ 2010 నుండి మే 31వ తేదీ 2014సం మధ్య జన్మించి ఉండాలన్నారు.బీసీ, ఓసీ అభ్యర్థులు జూన్1 తేదీ నుండి 2012 నుండి మే 31వ తేదీ 2014 సం మధ్య జన్మించి ఉండాలని సూచించారు.సంవత్సర ఆదాయం లక్ష,కుల ధ్రువీకరణ పత్రం కచ్చితంగా ఉండాలన్నారు.రిజర్వేషన్ ప్రకారం సీట్లు వివరాలు ఓసి (2),ఎస్ సి(10), బిసి (4), ఏ ఈ క్యు (2)పీహెచ్ సి ఎస్ టి(2), ఎస్ టి కి 60 సీట్లు కేటాయించడం జరిగింది అన్నారు. 6వ, 7వ ,8వ ,9వ బ్యాక్ లాగ్(ఖాళీలు) అప్లికేషను ఎస్ టి విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ఇదేమి కర్మ కాకినాడ కు అంటున్న నగరవాసులు

### - మాజీ ఎంఎల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ సిటీ,ఏప్రిల్ 4,(ప్రభాతవార్త)** : వైసీపీ పాలలో కాకినాడ నగర అభివృద్ధి శూన్యమని, ఇదేమి ఖర్మ మన కాకినాడ కు అని నగర వాసులు గగ్గోలు పెడుతున్నారని క సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కొండబాబు మంగళవారం 20 వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఎక్కడ లోటు లేకుండా నారా చంద్రబాబు నాయుడు లోటు బడ్జెట్ లో కూడా అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని పరుగులు పెట్టించారని, నేడు వైసిపి ప్రభుత్వం పెట్రోలు, డీజిలు, నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు, ఇంటి పన్ను, చెత్త పన్నులు అడ్డగోలుగా పెంచి రాష్ట్ర ప్రజానీకాన్ని పన్నుల రూపంతో జలగలా పట్టిపీడిస్తున్నారని, మోసపూరిత మాటలు విని ఓటు వేసినందుకు ఇదేమి కర్మ రా మాకు అని రాష్ట్ర ప్రజానీకం గగ్గోలు పెడుతున్నారని, వైసిపి మాయమాటలు మోసపూరిత మాటలు విని ఓటు వేసి నందుకు ఈ కర్మ ఏమిటని, ఈ వైసీపీ సంతతో ఇంకా ఎన్నాళ్లు ఓపిక పట్టాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాకినాడ నగర కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా ఎంపిక చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తే, నేడు వైసిపి పాలనలో కాకినాడ కార్పొరేషన్ ను అవినీతి కార్పొరేషన్ గా మార్చి దోచుకుంటున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పంతాడి రాజు, పసగడుగుల శేషగిరిరావు, డివిజన్ నాయకులు దుర్గారావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోమియోపతి తోనే మెరుగైన వైద్యం పొందవచ్చు డాక్టర్ పి.చంద్రశేఖర్

### హోమియోపతి కి పెరుగుతున్న ఆదరణ



**శంఖవరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త** : దీర్ఘకాలికంగా నెలకొన్న అనారోగ్య సమస్యలకు హోమియోపతి తోనే మెరుగుపరుచకోవచ్చని హోమియోపతి వైద్య నిపుణులు డాక్టర్ పి చంద్రశేఖర్ పేర్కొన్నారు. రావికంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హోమియోపతి వైద్యులుగా గత 12 సంవత్సరాలుగా సేవలందిస్తున్న చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హోమియోపతి వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని 2009లో 600 మందితో వైద్య సేవలు ప్రారంభించి నేడు 16500 మంది వైద్య సేవలు పొందుతున్నారని ఆయన తెలిపారు. చికెన్ ఫాక్స్ కళ్ళగలగలకు వచ్చిన వారికి రాకుండా ఉండేందుకు మందులు అందించడం జరుగుతుందని వేసవి దృష్ట్యా నిత్యం నీటిని అధికంగా సేవించాలని ఘన ఆహార పదార్థాలు శాఖాహారం అధికంగా భుజించాలని మాంసాహారం తగ్గించాలని కోరారు. వృద్ధులు ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శారీరకంగా శ్రమ పడే కూలీలు రోజుకు మూడుసార్లు చల్లని నీటితో స్నానం చేయాలని సూచించారు ఈ నెల 10న హోమియోపతి వైద్య గురువు జన్మదిన వేడుకలు నిర్వహించనున్నామని తెలిపారు. సహజ సిద్ధమైన పదార్థాలతో హోమియోపతి మందు తయారు చేసి అనారోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఏటువంటి సైడ్ ఎఫెక్ట్ లేని హోమియోపతి వైద్యం ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సహాయకురాలు లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో ప్రజలకు ఇదేం కర్మ

- ధరలకు రెక్కలు
- ఆమడ దూరంలో పరిశ్రమలు
- టీడీపీ ఇంచార్జ్ ఆనందరావు ధ్వజం



**అమలాపురం రూరల్, ఏప్రిల్ 4, (ప్రభాతవార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రజలు చరిత్రలో ఎప్పుడు లేని విధంగా పడరాని పాట్లు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ధ్వజమెత్తారు. చివరకు ఇదేం కర్మ అంటూ ప్రజలు సెటైర్లు వేస్తున్నారన్నారు. గత చంద్రబాబు పాలనలో పరిశ్రమల స్థాపించేందుకు నిర్వాహకులు క్యూ కట్టే వారన్నారు. అదే ప్రస్తుత సీఎం జగన్ పాలనలో పరిశ్రమలు ఆమడ దూరంలో ఉంటున్నాయని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ఏ ఒక్కరు ముందుకు రావడం లేదని, అందుకు సీఎం జగన్ వ్యవహార శైలే కారణమని దుయ్యబట్టారు. నిత్యవసర వస్తువుల ధరలకు సైతం రెక్కలు వచ్చేసాయని ఆనందరావు మండిపడ్డారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి రాజులపూడి భీముడు ఆధ్వర్యంలో మంగళవారం అమలాపురం రూరల్ మండలం కామనగరువులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ప్రతీ ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధరలు ఆకాశాన్ని అంటాయని కొందరు, ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నామని నిరుద్యోగులు, సమస్యలకు పరిష్కారం చూపడం లేదని ఇంకొందరు టీడీపీ శ్రేణుల ముందు వాపోయారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగ సమస్య బాగా పెరిగిపోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో సరైన పరిశ్రమలు లేక నిరుద్యోగులు పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. గత ఎన్నడు లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు తారస్థాయికి చేరిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కు పరిపాలన చేతకాకే ఈ పరిస్థితులు దాపరించాయన్నారు. కల్తీ మద్యం ఏరులై పారుతుందని, మధ్య నిషేధం చేస్తానన్న జగన్ హామీ నేటికి నెరవేర్చలేదని మండిపడ్డారు. యావత్ రాష్ట్ర ప్రజలు జగన్ పాలనపై విసుగు చెందారని, రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆనందరావు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, సర్పంచ్ పెద్దిరెడ్డి రాము, టీడీపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్, నడింపల్లి ఉదయబాబు, కామన రాజు, కర్రి రామస్వామి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచెట్టి విజయలక్ష్మి, పార్లమెంట్ మెయిన్ కమిటీ ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ, మందా గెద్దయ్య, అసెంబ్లీ నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కాట్రూ కృష్ణ, అధికార బాబ్జి, బుడితి రాజు, నామడి తారక్, కాట్రు శ్రీను బాబు,పోతుల నాగరాజు, దాసం గోపి, రాజులపూడి రాంప్రసాద్, రాజులపూడి మహేశ్వరావు,ముత్తాబత్తుల రమణ,యనమదల వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా రంజక పాలన చంద్రబాబు తోనే సాధ్యం



**మల్కిపురం ఏప్రిల్ 4 ప్రభాత వార్త** : ప్రజా రంజక పాలన చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. రామరాజులంక గ్రామంలో గ్రామశేఖ అద్యక్షులు బొరుసు ఉమారావు ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావు పాల్గొని అయిదు వందల కుటుంబాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించినారు.ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ప్రభుత్వ అసమర్ధ పరిపాలన వల్ల, చేతకాని తనం వల్ల రాష్ట్రంలో అన్నీ వ్యవస్థలతో బాటు అన్నీ వర్గాల ప్రజలను సర్వనాశనంచేశాడని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు అప్పులతో సామాన్య ప్రజల పై విపరీతంగా భారం పడిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం లో ధరలు విపరీతంగా పెరుగుపోవటంతో నిర్మాణ రంగం కుదేలు అయిపోయి అసంఘటత కార్మికులు రోడ్డున పడ్డారని, వ్యాపారస్తులు అప్పుల్లో కురుకుపోయారని, రైతులు క్రాఫ్ హాలిడేస్ ప్రకటిస్తున్నారని, యువకులు ఆత్మహత్య లు చేసుకుంటున్నారని, ప్రజలు రాష్ట్రాన్ని విడిచి వలసలు వెళ్లిపోతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజల్లో ఒక ఆలోచన వచ్చిందని అది ఈ రాష్ట్రాన్ని గౌరవప్రదమైన రీతిలో ప్రజా రంజకంగాపరిపాలన చేయగల సత్తా చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే ఉందని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, అడబాల సాయిబాబా, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, సర్పంచ్ ముదునూరి శ్రీనివాసరాజు, నల్లి బాబూరావు, కట్టా శ్రీనివాసరావు, కటికరెడ్డి రామలింగేశ్వరావు, మేడిచెర్ల సూర్యప్రకాశరావు, ముద్దల శివ నాగేశ్వరరావు, బందెల పద్మ, మోకా పార్వతి, ముత్యాల దుర్గాదేవి, గొణిపాటి రాజు, అల్లూరి మోహన్ రాజు, రుద్రరాజు బంగారాజు, బొక్కా గోవింద్, గొల్ల శ్యామ్, బోనం చంటి, చిట్టూరి సంతోష్, చిటికెల వెంకన్న, తాడి సురేష్, కడలి వెంకటరత్నం, అడబాల సత్యనారాయణ, పోతుల నాగేశ్వరరావు, మేడిచెర్ల నర్సింహారావు, బొరుసు నర్సింహమూర్తి, మేడిచెర్ల సత్తిబాబు, ఇంజేటి సత్యం, ముద్దాల శివనాగేశ్వరవు, ఎపుగంటి రాము, పెచ్చెట్టి సత్యనారాయణ, ఆకుమర్తి ఏసురత్నం పాల్గొన్నారు

## వైసీపి నుండి టిడిపిలో చేరికలు



**కొత్తపేట ఏప్రియల్ 4, ప్రభాతవార్త** : కొత్తపేట మండలం పలివెల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు మార్గాన రాజారాం, గుత్తుల శంకరం తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.వాడపాలెం గ్రామంలోని తమ కార్యాలయం వద్ద కొత్తపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ వైసీపీ అరాచకాల వల్ల,జగన్ అసమర్థ పాలన వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఆ పార్టీని కార్యకర్తలు,నాయకులు వీడుతున్నారని అన్నారు.కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక,పేదలకు ఇచ్చే ఇళ్ళ స్థలాలలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆ పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారని తెలిపారు.జగన్ పార్టీకి వాలిడిటీ అయిపోయిందని చెప్పారు.ప్రజాసేవ కోసం కష్టపడతామన్న ఏ పార్టీ వారినైనా చేర్చుకునేందుకు సిద్ధంగా వున్నామని, అలాంటి వారందరికీ సాదరంగా పార్టీలోకి స్వాగతం పలుకుతామని సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలికల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి : ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని రాజవొమ్మంగి ప్రిన్సిపాల్ ఎస్ సత్యవేణి తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎస్టి, ఎస్ సి అభ్యర్థులు జూన్ ఒకటో తేదీ 2010 సం.నుండి మే 31వ తేదీ 2014 సం మధ్య జన్మించి ఉండాలన్నారు. బీసీ, ఓసీ అభ్యర్థులు జూన్ ఒకటో తేదీ నుండి 2012 సం.నుండి మే 31వ తేదీ 2014 సం. మధ్య జన్మించి ఉండాలని సూచించారు. సంవత్సర ఆదాయం లక్ష, కుల ధ్రువీకరణ పత్రం కచ్చితంగా ఉండాలన్నారు. రిజర్వేషన్ ప్రకారం సీట్లు వివరాలు ఓసి (2),ఎస్ సి(10), బిసి (4), ఏ ఈ క్యు (2)పీహెచ్ సి ఎస్ టి(2), ఎస్ టి కి 60 సీట్లు కేటాయించడం జరిగింది అన్నారు. 6వ, 7వ, 8వ 9వ తరగతుల్లో బ్యాక్ లాగ్(ఖాళీలు) అప్లికేషను ఎస్ టి విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## భిక్షాటన చేస్తూ పాదయాత్ర చేసిన కేశవ మాల దారులు

**ఆత్రేయపురం, ఏప్రిల్ 4( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి కేశవస్వామి ఆలయం నుండి వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు 68మంది కేశవ స్వామి మాల ధారణ చేసిన స్వాములు పాదయాత్రను మాజీ శివాలయం ఛైర్మన్ గోగుల నాగేశ్వర రావు స్వామి కొబ్బరి కాయ కొట్టి స్థానిక కేశవ స్వామి ఆలయం నుండి ప్రారంభించారు . కేశవ స్వామి మాల ధారణ చేసిన స్వాములు భిక్షాటన చేస్తూ వాడపల్లి పాదయాత్ర గోవింద, కేశవ నామాలు చెప్పుకుంటూ వచ్చిన డబ్బులను వాడపల్లి హుండీ లో వేసి స్వామిని దర్శించు కున్నారు . కార్య క్రమం లో కేశవ స్వాములు నాగేశ్వర రావు, సుబ్బారావు, వీరబాబు, శ్రీను, పోసియ్య, సూరిబాబు, హనుమంతు స్వామి, పాల్గొన్నారు.

## పాతవెలగలపాలెం లో విద్యుత్ సమస్య పరిష్కారం: జేఈ సురేష్ కుమార్.



**రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త** : అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, రాజవొమ్మంగి మండల పరిషత్ సమావేశం ఈనెల 3వ తేదీన ఎంపీపీ గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన విషయం తెలిసిందే. విద్యుత్ సమస్యలతో ఓ వ్యక్తి తన మండల పరిషత్ సమావేశం అంటూ నాలుగవ తేదీన వార్త రావడం జరిగింది. పాతవెలగలపాలెం గ్రామంలో విద్యుత్ వైర్లు చేతికి అందెలతో ఉన్నాయని ప్రమాదం ఉన్న పట్టించుకోవడం లేదంటూ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు విద్యుత్ అధికారులను ప్రశ్నించడం జరిగింది. మంగళవారం జేఈ సురేష్ కుమార్ ఆదేశాలతో లైన్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు, జేఎల్ఎం బాపూజీ రెడ్డి, సచివాలయం ఎమ్మెల్యే వెంకటరమణ, రాజన్న దొరలు ఆ గ్రామానికి వెళ్లి నూతనంగా విద్యుత్ స్తంభాల్ని ఏర్పాటు చేసి, వేలాడే వైర్లు సరి చేయడం జరిగింది. సమస్యను వెంటనే పరిష్కరించినందుకు సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు విద్యుత్ ఉద్యోగులను అభినందించారు.



## యానాంలో రూ.58 వేల విలువైన గుట్కా పట్టివేత.. ఒక వ్యక్తి అరెస్ట్

**యానం ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానాం లో నిషేధిత గుట్కాప్యాకెట్లు అమ్మకాలు సాగిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసారు. ఎస్సై శేరు నూకరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక దొంతాబత్తులవారి వీధిలో గొడౌన్లో నిషేధిక గుట్కాప్యాకెట్లను వంకాయల రామ్మూర్తి అనే వ్యాపారి అమ్మకాలు సాగిస్తుండగా దాడిచేసి పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ. 56వేల400 లు విలువ చేసే ఏడురకాల గుట్కాలు రాజాఖైనీ, మీరాజి, విమల్పాన్మసాలా, మహాకాఛైనీ, విజన్ టుబాకో, మహాకాఛైనీ పింక్ కలర్, రాయల్ కుల్ డీలక్స్ మొత్తం 54 కేజీలను స్వాధీనం చేసుకుని సిగెరెట్, పొగాకు ఉత్పత్తుల చట్టం(కోట్పా) ప్రకారం కేసు నమోదు చేసి అతనిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. విద్యాసంస్థలకు దగ్గరలో ఇటువంటి గుట్కాలు అమ్మడం నిషేధమన్నారు.

## సెక్టోరియల్ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

**ముమ్మిడివరం ఏప్రిల్ 4 ప్రభాత వార్త** : సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు సమర్థవంతమైన పనితీరును కనపర్చి జిల్లాను విద్యాపరంగా మొదటి స్థానంలో ఉంచాలని సమగ్ర శిక్ష ఏపీసి ఎం కమలకుమారి సూచించారు. సమగ్ర శిక్ష నూతన కార్యాలయాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైనాన్సు అండ్ అకౌంటెంట్ అధికారి జి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏపీసి కమల కుమారి మాట్లాడుతూ విద్యా వ్యవస్థను సమగ్ర శిక్ష కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రభుత్వ పరీక్షలు విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి రమణశ్రీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పరివేక్షణ పెంచడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చునన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాను ముందు వరుసలో ఉంచాల్సిన బాధ్యత సెక్టోరియల్ అధికారులపై ఉందన్నారు. సమావేశంలో డిసిఈబి సెక్రెటరీ బి. హనుమంతరావు, సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏపీఓ డాక్టర్ ఎంఏకే భీమారావు, ఏఎంఓ పి. రాంబాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా వేదిక్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన సమగ్ర శిక్ష కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం రవికుమార్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కార్యాలయం సూపరింటెండెంట్ ఎంవీవీఎస్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చింతా సురేష్, ఉర్దూ ఏఏఎంవో షేక్ మొయినద్దీన్ జిల్లా విద్యాశాఖాదికారి కార్యాలయం సిబ్బంది సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.



## సైన్సు ఉపాధ్యాయుడు హేమకు డీఈఓ అభినందన

**కాట్రేనికోన ,ఏప్రిల్4(ప్రభాతవార్త) :** కాట్రేనికోన జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పది మంది విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికైన సందర్భంగా వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు లంకె హేమ శ్రీనివాసరావును మంగళవారం ముమ్మిడివరంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో కమల కుమారి సన్మానించారు. ఆయనతోపాటు పాఠశాల హెచ్ఎం ఎన్ .వెంకటేశ్వరరావు ను కూడా దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఓ కమల కుమారి మాట్లాడుతూ జాతీయ ఉపకార వేతనాలకు పదిమంది విద్యార్థులకు తర్ఫీదు నిచ్చి ఎంపిక అయ్యేలా చేయడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. కాట్రేనికోన ఇంచార్జ్ ఎంఈఓ బొజ్జ రమణశ్రీ తో పాటు సీఎంఓ సుబ్రహ్మణ్యం, డీసీఈబీ కార్యదర్శి బి, హనుమంతరావు, ఎం ఏ కే భీమారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## నిర్మలాకుమారి కుటుంబానికి వైసీపీ ఆర్థిక చేయూత

### 15 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



**రావులపాలెం, ఏప్రిల్ 04 (ప్రభాతవార్త) :** ఇటీవల గుండె పోటుతో కన్నుమూసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు కొల్లి నిర్మలాకుమారి కుటుంబ సభ్యులకు పార్టీ ఆర్థికంగా చేయూత అందించింది. రావులపాలెం మండలం గోపాలపురంలో తన కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నిర్మలా కుమారి కుమారుడు, కుమార్తెలకు ఆర్థిక సాయం అందజేసారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మంజూరు చేసిన రూ.10 లక్షలతో పాటు, కొత్తపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి మరొక రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ ఎస్సీ సెల్ అద్యక్షులు కప్పల శ్రీధర్, మాజీ ఎఎంసి ఛైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, ఆలమూరు ఎంపిపీ తోరాటి లక్ష్మణ రావు, పితాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల క్రితం గంజాయి కేసులో ముద్దాయి అరెస్టు: సీఐ షేక్ బాజీలాల్.




**రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం, జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నెలల క్రితం గంజాయి కేసులో ముద్దాయిని మంగళవారం పట్టుకుని అరెస్టు చేసినట్లు రాజవొమ్మంగి సీఐ షేక్ బాజీలాల్ పాత్రికేయులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి, గత యేడాది డిసెంబర్ 30వ తేదీన జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్ పోస్ట్ వద్ద తనిఖీల్లో మోటార్ బైక్ పై 5 కిలోల గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులో గంజాయితో పట్టుబడిన వారు ఇచ్చిన సమాచారం మేరకు గంజాయి విక్రేత అయిన అల్లూరి జిల్లా చింతపల్లి మండలం, కడుంసారి పంచాయతీ, నిమ్మపాడు గ్రామానికి చెందిన గెమ్మెల్లి కేశవరావు( 29) అనే గిరిజనుడుని మంగళవారం అరెస్టు చేయడం జరిగిందని సి.ఐ అన్నారు. గంజాయి సాగు చేసినా, అమ్మినా, రవాణా చేసినా చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ కే షరీఫ్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## యానం మద్యం స్వాధీనం

**ముమ్మిడివరం ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** యానం నుండి అక్రమంగా నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం తరలిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని 80 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సీబీ ఇంచార్జ్ సిఐ సిహెచ్ రాజేష్ తెలిపారు ముమ్మిడివరం నగర పంచాయతీ గంటా వారి వీధికి చెందిన మానేపల్లి నాగేంద్ర మంగళవారం యానం నుండి మద్యం అక్రమంగా తరలించి కోస్తుండగా నాగేంద్ర ఇంటి సమీపంలో ఆకస్మికంగా దాడి చేసి అతనిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు మద్యం సీసాలు సీజ్ చేసి నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వంటనూనె వాడకంలో జాగ్రత్తలు



సాధారణంగా అందరూ ఆరోగ్యకరమైన ఆహారం గురించే మాట్లాడతారు. కానీ, ఆరోగ్యకరంగా ఆహారం వండడం గురించి ఎక్కువగా మాట్లాడరు. ఈ క్రమంలో హెల్దీ కుకింగ్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది నూనె వాడకం. సాధారణంగా మన వంటల్లో నూనె కొంచెం ఎక్కువగానే ఉంటుంది. మనకు తెలియకుండానే తీసుకునే ఈ ఆయిల్ వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. ఈ క్రమంలో ఆయిల్ వాడకానికి సంబంధించి కొన్ని జాగ్రత్తలు పాటించక తప్పదు.

**నూనె నీళ్లలా వాడితే అంతే....** నూనెలేని వంటలు ఆరోగ్యానికి మంచివని తెలిసినా.. వంటకానికి మంచి రుచి కావాలంటే గిన్నెలో ఆయిల్ పడాల్సిందే. అయితే నూనెను ఎలా పడితే అలా నీళ్లలా వాడితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మనం వినియోగించే అన్ని రకాల నూనెల్లోనూ ఎసెన్షియల్ ఫ్యాట్స్ ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వుల శాతం పెరిగిపోతుంది. ఇవి ధమనుల్లోని రక్త ప్రవాహానికి అడ్డుపడతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్, గుండెపోటు, బ్రెస్ట్, ఒవేరియన్ క్యాన్సర్, డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఊబకాయం, కీళ్ల నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ క్రమంలో నూనె వాడకంలో కొన్ని జాగ్రత్తలు పాటిస్తే రుచికరమైన ఆహారంతో పాటు ఆరోగ్యమై సొంతమవుతుంది.



**నూనెను తగ్గిద్దామిలా....**

- వేపుళ్ల బదులు తాలింపు, బేకింగ్, గ్రిల్లింగ్, స్టీమింగ్‌కు ప్రాధాన్యమివ్వండి. దీంతో ఎ,డి,కె-విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి.
- ఫ్రైడ్ స్నాక్స్‌కి బదులు రోస్ట్ చేసిన, లేదా స్టీమ్ చేసిన స్నాక్స్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.
- నూనెలు కాస్త తక్కువగా వాడేవారు.. వంటలో పొరపాటున కాస్త ఎక్కువైతే తినడానికి ఇబ్బంది పడతారు. ఇలాంటప్పుడు నూనెను కొలత ప్రకారం వాడుకోవడమే అందుకు సరైన పరిష్కారం. ఇందులో భాగంగా డైరెక్ట్‌గా బాటిల్‌లో నుంచి నూనెను పోసే బదులు టీస్పూన్ లాంటి వాటితో ఆయిల్ వేయండి. అప్పుడు ఎంత నూనె వాడుతున్నారో మీకు తెలుస్తుంది.
- ఎల్లప్పుడూ ఒకే నూనెను కాకుండా కాంబినేషన్ ఆయిల్స్‌ను వాడితే మంచిది. సన్‌ఫ్లవర్, రైస్ బ్రాన్, నువ్వులు, వేరుశెనగ, కొబ్బరి నూనెల్లో ఉండే మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మన బాడీకి చాలా అవసరం. మన శరీరం వాటిని స్వయంగా తయారుచేసుకోలేదు. వంట నూనె ద్వారానే అవి శరీరానికి అందుతాయి. అందుకే వేరు వేరు నూనెల్ని కలిపి వాడుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి.
- అప్పడాలంటే అందరికీ ఇష్టమే.కానీ ఇవి వేయించాలంటే చాలా నూనె కావాలి. దీని కారణంగా అందులో ఉండే ఆరోగ్య ప్రయోనాలన్నీ కూడా ఆవిరై పోతాయి. కాబట్టి అప్పడాలనిసన్నటి మంటపైన కాల్చుకుంటే ఆయిల్ వాడాల్సిన అవసరమే ఉండదు.
- నూనె వినియోగానికి సంబంధించి నెలకు ఎంత వాడుతున్నామో ఒక లెక్క వేసి చూసుకోండి. అప్పుడు మీకు కూడా ఒక అవగాహన వస్తుంది. దీన్ని బట్టి అవసరం అనుకుంటే ఈ టిప్స్ ద్వారా నూనె వాడకాన్ని తగ్గించవచ్చు.
- వేపుళ్లకి వాడిన నూనెని మళ్లీ వేయించడానికి ఉపయోగించకండి. ఇందువల్ల శరీరంలోని ట్యాక్సిన్స్ చేరే ప్రమాదం ఉంది.

**ఇవి కూడా పాటించండి...**

- వంట నూనెను ఎక్కువసేపు వేడి చేస్తే అందులో ఉండే విటమిన్లు శరీరానికి అందవు. అంతే కాదు.. ఏ నూనెనైనా నాలుగు సార్ల కంటే ఎక్కువ వేడి చేసి వాడకూడదు.
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పటికే వాడిన నూనెతో తాజా నూనెను కలపకండి.
- నూనెను వేడి చేసినప్పుడు వాటి టెంపరేచర్ కూడా మారుతుంది. ఏ టెంపరేచర్ వద్ద నూనె పొగ రావడం మొదలు పెడుతుందో దానిని 'స్మోకింగ్ పాయింట్' అంటారు. దీనిపై కొంచెమైనా అవగాహన కలిగి ఉండాలి. ప్రత్యేకించి ఫ్రై చేయాల్సిన అవసరం వస్తే ఎక్కువ స్మోకింగ్ పాయింట్ ఉన్న నూనెను మాత్రమే వాడాలి.
- ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడే ముందు పాత్రలో అడుగున ఉన్న ఆయిల్‌ను వదిలేస్తే మంచిది. లేదంటే వడకట్టుకుని వాడాలి.
- వంట నూనెపై సూర్యరశ్మి పడకుండా చూడాలి. నేరుగా ఎండ పడడం వల్ల నూనెలో కొన్ని రసాయనిక మార్పులు జరిగే అవకాశం ఉంది.
- వంట నూనె కొనే ముందు అందులో ఉన్న కొవ్వు శాతం చూసి మరీ కొనాలి. వంటకు వాడే నూనెలో 8 నుంచి 10 శాతం శ్యాచురేటెడ్ కొవ్వు ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరోగ్యానికి ప్రమాదకరం. ❑

# కుంగుబాటు మాతృమూర్తుల కోసం ..



బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత తల్లికెదురయ్యే ప్రతి అనుభవమూ, బాధ్యతా కొత్తదే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని నిర్లక్ష్యం చేస్తే క్రమేపీ అది కంగుబాటుగా మారుతుంది. ఈ పరిస్థితే 38 ఏళ్ల ప్రియాంక కపూర్‌కు ఎదురైంది. దీంట్లోంచి బయటపడిన ఆమె తనలా మరో తల్లి కాకూడదని భావించి అవగాహనా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారామె. అంతేకాదు, ప్రసవానంతరం తిరిగి కెరియర్ ప్రారంభించేలా ప్రోత్సహిస్తున్నారు.

పుట్టి పెరిగిందంతా ప్రియాంక ఢిల్లీలోనే. 2007లో పెళ్లైన తర్వాత అత్తింటివారుండే వడోదరకొచ్చారు. కొత్తప్రాంతం, వాతావరణంలో సెటిల్ అవడానికి మూడునాలుగేళ్లు పట్టింది. 2012లో పాపకు జన్మనిచ్చిన తర్వాత ప్రియాంకకు కొత్త బాధ్యతలు మొదలయ్యాయి. 'ప్రసవం తర్వాత పాపతోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చేది. మనసులో ఏదో భయం. ఓ పట్టాన నిద్రపట్టేది కాదు. తిండిపై ఆసక్తి తగ్గి అలసట పెరిగింది. హార్మోన్లలో మార్పుతో బరువూ పెరిగిపోయా. ఎవరినీ కలవలేకపోవడం, బయటికి వెళ్లకపోవడంతో నాలో ఒత్తిడి మొదలయ్యింది. అకారణంగా కోపం, అంతలోనే దుఃఖం వచ్చేవి. నా సమస్యను ఎవరితోనూ చెప్పుకోలేకపోయేదాన్ని. ప్రసవం తర్వాత ఇటువంటి మార్పులు సహజమేనా అనిపించింది. మరింత తెలుసుకోవాలనే ఆసక్తితో దీని గురించి చదివినప్పుడు బాలింతగా నేను కుంగుబాటుకు గురయ్యానని అర్థమైంది. బయటపడటానికి ప్రయత్నించా. పాప నిద్రపోయాక నా కోసం కొంత సమయాన్ని కేటాయించుకొనేదాన్ని. నచ్చిన పుస్తకాలు చదవడం, పోషకాహారం తీసుకోవడం, చిన్నచిన్న వ్యాయామాలు చేయడం మొదలు పెట్టా. పాపను ప్లేస్కూల్‌లో వేసి, నాలాంటి తల్లులున్నారేమో తెలుసుకోవడానికి ఇరుగుపొరుగుని కలిసేదాన్ని. చాలామందిలో ఈ సమస్య కనిపించింది. కొందరు తామే స్థితిలో ఉన్నామో కూడా గుర్తించలేకపోవడం బాధనిపించింది. దాంతో వడోదర అంతా తిరిగి వందలాదిమంది తల్లులను కలుసుకుని ఓ సర్వే చేశా. తర్వాతే అందరికీ అవగాహన కలిగించాలనిపించింది' అంటారు ప్రియాంక.


**అమ్మలను చేర్చి....** 2018 'మామ్స్ ఆఫ్ వడోదర' పేరుతో 15 మంది సభ్యులతో ఫేస్‌బుక్ గ్రూపుని ప్రారంభించారు ప్రియాంక. 'తల్లులందరికీ ఇందులో సభ్యత్వం ఉంటుంది. అమ్మలెవరైనా సరే.. తాము ఎదుర్కొనే సవాళ్లు, వాటికి పరిష్కారాలు వంటివన్నీ ఇందులో చర్చించొచ్చు. వాటిని తెలుసుకున్నప్పుడు తమలాంటి సమస్య చాలామందికి ఉందనే భావన ఆ తల్లిని ఒంటరితనం, కుంగుబాటు వంటివాటి నుంచి బయటపడేస్తాయి. తల్లీబిడ్డకొచ్చే అనారోగ్యాలు. హెల్త్ చెకప్‌లు, ఫిట్‌నెస్ వంటి చర్చలు వారిని ఎన్నో కొత్త విషయాలు తెలుసుకునేలా చేస్తాయి. అంతేకాదు, సాహసక్రీడల్లాంటివి ఏర్పాటు చేసి అందులో మాతృమూర్తులు పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నా. 'మ టైం' పేరుతో స్వయం ఉపాధి అవకాశాలపై సందేహాలూ, సూచనలు అందిస్తున్నా. ఈ బృందంలో వేలమంది తల్లులు సభ్యులుగా ఉన్నారు. ఇందులో అయిదువేలమందికిపైగా మహిళలు ప్రసవం తర్వాతవ్యాపారవేత్తలు, ఉద్యోగినులుగా మారారు. ❑



# అరటికాయ కోఫ్తా కర్రీ

**కావాల్సినవి :**
అరటికాయలు-నాలుగు, అల్లంవెల్లుల్లి ముద్ద-రెండు చెంచాలు, సెనగపిండి-రెండు పెద్ద చెంచాలు, కొత్తిమీర-పావు కప్పు, ఎర్ర మిరప పొడి-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, నూనె-మూడు పెద్ద చెంచాలు, బిర్యానీ ఆకు-ఒకటి, తరిగిన ఉల్లిపాయ-ఒకటి (పెద్దది), పసుపు-అర చెంచా, తరిగిన టొమాటో-ఒకటి, గరంమసాలా-అరచెంచా.

**తయారీ :**
అరటి కాయలని ముక్కలుగా కోసి కుక్కర్‌లో ఒక కూత వచ్చేవరకు ఉడకబెట్టి, చల్లారిక తర్వాత ఒక్క తీసేసి, పూర్తిగా మెదపాలి. ఈ గుజ్జులో సెనగపిండి, తరిగిన కొత్తిమీర, అల్లంవెల్లుల్లి ముద్ద, కారం, ఉప్పు కలపాలి. ఈ మిశ్రమాన్ని పది, పన్నెండు ఉండలుగా చేసుకోవాలి. కడాయిలో సరిపడా నూనెవేసి వేడయ్యాక ఉండలుగా చేసిన కోఫ్తాలను మీడియం మంట మీద బంగారు రంగు వచ్చేవరకు వేయించుకుని పక్కకు పెట్టుకోవాలి. పెద్ద చెంచా నూనె వేడి చేసి, బిర్యానీ ఆకు, తరిగిన ఉల్లిపాయ ముక్కలను వేసి రెండు నిమిషాలు వేయించుకోవాలి. ఆ తర్వాత మిగిలిన అల్లం , వెల్లుల్లి ముద్ద వేసి, వేయించాలి. మిగిలిన కారం, పసుపు, టొమాటో ముక్కలను వేసి తక్కువ మంట మీద ఉడికించాలి. రెండు కప్పుల నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు వేసి నూనె పైకి తేలే వరకు గ్రేవీని మరిగించాలి. ఆ తర్వాత మంటను తగ్గించి కోఫ్తాను వేయాలి. అయిదు నిమిషాలు చిన్న మంటపై ఉడికించుకోవాలి. అందులో గరం మసాలా వేసికొత్తిమీరతో అలంకరించి వేడి వేడిగా సర్వ్ చేయాలి. ❑



## చెలి చిట్కా

దానిమ్మ తొక్కల్ని ఎండబెట్టిపొడి చేసుకోవాలి. ఈ పొడికి నాలుగు చుక్కలునిమ్మరసం కలిపి ముఖం మీద ఉన్న మచ్చలపై రాయాలి. అరగంట తరువాత చల్లని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మచ్చలు తగ్గిపోతాయి. ❑

# ఇలా చేస్తే సమయం ఆదా ..

ప్రాజెక్టు డెడ్‌లైన్లు, ప్రజెంటేషన్ ఒత్తిడి ఇలాంటి వాటితో నిత్యం సతమత మవుతాం. వీటి మధ్య ఇంటికొచ్చాక వంట గురించి ఆలోచించేందుకు ఓపిక ఉండదు. ఇంత తీరిక లేకుండా ఉన్నా కొన్ని చిట్కాలు పాటించి ఇంటినీ, ఆఫీసుని చక్కగా మేనేజ్ చేయొచ్చంటున్నారు నిపుణులు.



వారంలో ఏం వండా అనుకుంటున్నారో దానికి తగ్గట్లు సామగ్రినంతా ఒకేసారి కొనుగోలు చెయ్యాలి. ఇలా ప్రణాళిక వేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది.

**ఎక్కువగా..** ఇడ్లీ, దోసె లాంటి వాటికి వారానికి సరిపడా పిండి సిద్ధం చేసి పెట్టుకుంటే సరి. అలా అయితే ఉదయాన్నే కంగారు లేకుండా టిఫిన్ చేయొచ్చు. సాయంత్రం వేళ పిల్లలు ఆకలి వేస్తుందన్నా తేలికగా స్నాక్స్ చేసి పెట్టొచ్చు.

**స్టాక్ ఉండేలా..** నూడుల్స్, మసాలా ఓట్స్, పోహా వంటి వాటిని డబ్బాల్లో ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యంగా ఉంచే కార్న్‌ఫ్లేక్స్, పండ్ల సలాడ్‌లు, డ్రైఫ్రూట్ షేక్‌లవంటి వాటిని ఉదయం అల్పాహారంగా ఎంచుకుంటే పని తేలిక అవుతుంది.

**టెక్నాలజీతో...** కొత్త సాంకేతికతతో ఎన్నో ఆవిష్కరణలు వస్తున్నాయి. వాటిని ఉపయోగించి తొందరగా పని ముగించేయొచ్చు. చాకుతో కూరగాయలు తరిగితే కొంత ఆలస్యమవచ్చు. బదులుగా చాపర్‌ని వాడితే పని సులువతుంది. ❑

# వేసవిలో.. స్టైల్‌గా..

ఎండలు మొదలయ్యాయి. వేసవికి తగ్గట్లు వార్డ్‌రోబ్‌లో ఏ దుస్తులుండాలో ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారిలా... ఆఫీస్ వేళల్లో రోజంతా ధరించినా సౌకర్యంగా ఉండాలి. సాయంకాలం స్నేహితులను కలవడానికీ, పెళ్లిళ్లు, పార్టీ లంటూ ఆయా సందర్భాల్లోనూ సౌకర్యాన్నిస్తూనే ఆకర్షణీయంగా కనిపించాలి. వార్డ్‌రోబ్ ఇలా ఉండేలా చూసుకోవాలి. ముందు చలికాలం ధరించిన ఊలు కోట్లు, సిల్కు దుస్తులు వంటివన్నీ పై అరకు పంపేయాలి. ఇక అవసరం లేవనే వాటిని ఓ అట్టపెట్టెలో సర్దితే సరి. పేదవారికిస్తే వాళ్లకి ఉపయోగపడుతాయి. వార్డ్‌రోబ్ ఖాళీ అవుతుంది. మనసుకీ తృప్తి.

జీన్స్‌కు విడిగా.. ఎండాకాలంతో పూల అందాలు వచ్చేసినట్లే. ఆర్గంజా, సాదా కాటన్ లేతవర్ణాలపై పూల డిజైన్ల ప్రింట్లున్న మాక్సీ డ్రెస్సులు సాయంకాలాలకు నప్పుతాయి. ఆఫీస్‌కి కాటన్ కుర్తీలు, సల్వార్, చూడీదార్, వదులైన పలాజోలు సౌకర్యంగా ఉంటాయి. వీటికి మ్యాచింగ్‌గా పెన్సిల్ లేదా కాటన్ జీన్స్, లినెన్ ప్యాంట్లు, లెగ్గింగ్స్ సరిపోతాయి.



వీటన్నింటినీ విడివిడిగా అలమరలో సర్దుకోవాలి. వారాంతాలకి తెలుపు, గులాబీ, నీలం వర్ణాల్లో కాటన్ టీ షర్ట్‌లు, వాటిపై వదులైన జాకెట్ ఉంటే. షాపింగ్, స్నేహితులను కలవడానికి అనువుగా ఉంటాయి. పార్టీ అయితే కాటన్ బ్లేజర్ ఆహా అనిపిస్తుంది. లేత, ముదురు వర్ణాల్లో నాలుగైదు కాటన్ బ్లేజర్లు, అయిదారు టీ షర్టులను కొని పెట్టుకోండి. టై డై బనియన్లు మరీ ప్రత్యేకం. స్టైల్‌గా కనిపించాలంటే టాంక్ టాప్స్ రెండు మూడు ఉండాల్సిందే. వదులుగా వేసవి వేడిని తట్టుకొంటూ హాయిగా అనిపిస్తాయి. ఇవి జీన్స్ లేదా స్కర్టుల పైనా బాగుంటాయి. మెరిసి.. మెత్తగా, మృదువైన లినెన్ చీరలు రోజంతా హాయి నిస్తాయి. లేత వర్ణాల్లో కొత్త ఆకర్షణనూ తెచ్చిపెడతాయి. అందరిలో మెరిసి పోవడం మీ వంతు అవుతుంది. జాందనీ కుర్తాలూ వేసవికి సరైన ఎంపికే! ఫ్యాన్సీగా కనిపించాలనుకున్నా మృదుత్వానికీ ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే సౌకర్యంగా అనిపిస్తుంది. చివరగా స్కార్ఫ్‌లకీ చోటివ్వండి. అన్ని వర్ణాలవీ తెచ్చుకుంటే ఆయా దుస్తులకు తగినట్లు ధరించొచ్చు. ❑

# త్వరగా మర్చిపోతున్నారా?

కొంత మంది పిల్లలు చదువు మీద శ్రద్ధ తీసుకుంటారు. కానీ రాత్రి చదివిన పాఠాలు మరునాడు అడిగితే గుర్తు లేదని అంటారు. పరీక్షల్లో కూడా సరిగా రాయలేకపోతారు. వారికి మతిమరుపు సమస్య ఉంటుందా? రాత్రి చదివిన విషయాలను మరునాడు అడిగితే మర్చిపోయానని చెబుతున్నారు. సాధారణంగా బాగా చదివే విద్యార్థులు చదువుకున్న విషయాలను గుర్తు పెట్టుకోవడానికి వారికంటూ కొన్ని ప్రత్యేక పద్ధతులను పాటిస్తుంటారు. కొంతమంది విషయాలను బట్టీ పడితే, ఇంకొంతమంది విషయాలను కోడ్ రూపంలో గుర్తు పెట్టుకుంటారు. మరికొంతమంది అసలు విషయాన్ని అర్థం చేసుకుంటారు. కానీ, చాలామంది విద్యార్థులు వారి ప్రతిభ గురించి వారికే తెలియక ఇబ్బంది పడుతుంటారు. కాబట్టి ఈ విషయంలో తల్లిదండ్రులుగా తల్లిదండ్రులు వారికి అవగాహన కల్పించాలి. దీనికంటే ముందుగా మీ పిల్లల ప్రతిభపై మీరు ఒక అంచనాకు రావాలి. మొదటగా ఎన్నిసార్లు చదివితే తిరిగి చూడకుండా, తప్పులు లేకుండా రాయగలుగుతున్నారో తెలుసుకోవాలి. ఆ తర్వాత తను నేర్చుకున్న విషయాలను అవతలి వారికి వివరించగలుగుతున్నారో అన్న విషయాన్ని కూడా తెలుసుకోండి. ఒకవేళ కొన్ని సబ్జెక్టుల్లో మాత్రమే ఇలా మర్చిపోతుంటే వాటిపై ఆసక్తి కలగడానికి బొమ్మల రూపంలో పాఠాలు చెప్పడం వంటివి చేయాలి. అలాగే ఏ పద్ధతిలో చెబితే తను విషయాలను ఎక్కువగా గుర్తు పెట్టుకుంటుందో ఆ పద్ధతిలో పాఠాలు చెప్పే ప్రయత్నం చేయాలి. ప్రతి ఒక్కరిలో స్వీయ నమ్మకం ఎంతో అవసరం. తనపై తనకు నమ్మకం కలిగేలా చేయండి. దీనివల్ల ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది ❑



# లక్ష్మీనారాయణులు

పాల సముద్రాన్ని మధించినప్పుడు తొలుత పుట్టిన హాలాహాలాన్ని శివుడు తన కంఠంలో ఉంచుకొని లోకాలను రక్షించాడు. అందుకే ఆయన్ని గరలకంఠడు అంటారు. గరళం పుట్టిన తరువాత కామధేనువు కల్పవృక్షం , ఉచ్ఛైశ్రవము, ఐరావతం, కైస్తుభం, లక్ష్మీదేవి ఇలా పదకొండు ఉద్భవించాయి లక్ష్మీదేవి చక్కదనాన్ని చూసి మునులు, దేవతలు దిగ్భ్రాంతులైనారు. మునులు అదేవిని శ్రీ సూక్తంలో సుత్తించారు. విష్ణువు తప్ప తక్కిన దేవతలంతా రెప్పవాల్చకుండా లక్ష్మీదేవిని చూడసాగారు. లక్ష్మీదేవి చేతిలో పూలమాల ధరించి ఉంది. ఆమె తగిన భర్తను వరించడానికి సిద్ధంగా ఉంది. దేవతలందరూ ఆమె తననే వరించాలని ఆశ పెట్టుకున్నారు. విష్ణువు మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ఓ మూల నిల్చొని ఉన్నాడు. లక్ష్మీదేవి ఉత్తమ గుణాలున్న వారినే వరించాలని సంకల్పించుకుంది. అక్కడ ఉన్న దేవతలకు ఏదో ఒక లోపం కనిపిస్తూనే ఉంది. కొందరిలో గొప్ప తపశ్శక్తి ఉంది. కాని కోపాన్ని నిగ్రహించే శక్తి వారిలో కనబడలేదు. కొందరిలో గొప్ప జ్ఞానం ఉంది. కాని వారు ఏదో ఒక సమస్యలో చిక్కుకొని ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరిలో గొప్ప జ్ఞానం ఉంది. కాని వారు ఏదో ఒక సమస్యలో చిక్కుకొని ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరకి భక్తి ఉన్నదే కాని కరుణ ఏకోశాన కానరాలేదు. కొందరిలో త్యాగగుణం ఉంది. కాని త్యాగం చేయడానికి వారికి స్వాతంత్ర్యం లేదు. ఇలా ఆలోచించి సమస్త గుణాలకు నిలయమై ఉన్న విష్ణువు మెడలో పూలమాల వేసి ఆయనను వరించడంతో లక్ష్మీ నారాయణులయ్యారు.



**- కాయల నాగేంద్ర**

ఆధ్యాత్మికం

# అమ్మకి.. ఆరోగ్యంగా ..

కడుపుతో ఉన్నప్పుడు సాధారణంగానే నీరసంగా అనిపిస్తుంటుంది. దీనికి తోడు ఏవేవో రుచులు తినాలనిపిస్తుంది. ఆరోగ్యకరమైనవైనా కొన్ని సహించవు. అలాగని అశ్రద్ధ వహిస్తే ఆమెకే కాదు. కడుపులోని బిడ్డకీ పోషకాలు అందవు. మరెలా.. వీటిని ప్రయత్నించేయండి.



- తాజా పండ్లు కావాల్సిన పోషకాలను అందివ్వమే కాదు.. నీరసాన్నీ తరిమేయగలవు. అరటి, యాపిల్, ఆరెంజ్.. అన్నింటినీ కొద్దికొద్దిగా సలాడ్‌లా చేసుకొని తీసుకోండి. ఒకటే తింటున్నా మన్న భావన ఉండదు. కాసత్త మిరియాలపొడి కానీ తేనె కానీ జతచేస్తే అదనపు రుచి కూడా.
- పెరుగు నుంచి పోషకాలే కాదు క్యాల్షియం, ప్రోబయాటిక్స్ అందుతాయి. ఈ సమయంలో ఏర్పడే అజీర్తికీ చక్కని మందు, బెర్రీస్, మామిడి, స్ట్రాబెర్రీ ఇలా నచ్చినవి తెచ్చేసుకొని మిక్సీ పట్టుకొని తీసుకోండి. తాజాగానూ ఉంటుంది. అనారోగ్య సమస్య ఉండదు.
- కడుపుతో ఉన్నప్పుడు ప్రతి చిన్న వాసనా ఇట్టే తెలుసిపోతుంది. సగం ఆహారంపై విరక్తికి ఇదీ కారణమే! అయిష్టం కలుగుతోన్న జాబితాలో పాలు ఉన్నాయా? క్యాల్షియం అందాలంటే పాలు తీసుకోక తప్పదు. కాబట్టి, దానిలో తేనె, వేయించిన నట్స్ పొడి, పండ్లు.. ఇలా ఏవో ఒకటి కలుపుకొని తాగి చూడండి. రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం.
- టిఫిన్, ఆహారం.. అరగడానికి సమయం పడుతుంది. చిరుధాన్యాలతో చేసిన అటుకుల్లాంటివి దొరుకుతున్నాయి. వీటిని నేరుగానో, కాస్త నూనెలేకుండా వేయించో, పాలల్లో వేసుకొనో తింటే సరి. నట్స్, సీడ్స్, డ్రై ఫ్రూట్స్‌తో చేసిన ట్రయల్ మిక్స్‌లూ దొరుకుతున్నాయి. వీటిని పాలతో కలిపి తీసుకున్నా మంచిదే.
- ఈ సమయంలో కూరగాయలు, ఆకుకూరల్ని ఎక్కువగా తీసుకోవాలి. ఏదైనా ఒక ఆకుకూర, రెండు మూడు కూరగాయలు కలిపి సూప్‌లా చేసుకొని తీసుకున్నా సరే. పొట్ట బరువనిపించదు. విటమిన్లూ అందుతాయి. అరుగుదల సమస్యా ఉండదు. ❑

# మెగాస్టార్‌తో స్టార్ దిగ్గజాలు

మెగాస్టార్ చిరంజీవి తాజాగా భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. తమన్నా హీరోయ ఇన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సోదరిగా కన్పించనుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా భారీగా ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.. అన్ని కార్యక్ర



మాలను పూర్తిచేసి ఈచిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 11న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మొదటి నుంచి టాలెంట్‌ను ప్రోత్సహించే చిరంజీవి తనకు ఎంతో ఇష్టమైన డాన్సర్ ప్రభుదేవా టాలెంట్ గురించి పలు సందర్భాల్లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనతో కలిసి ఓ పిక్ దిగారు మెగాస్టార్ విషయం ఏంటంటే మంగళవారం ప్రభుదేవా పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు స్పెషల్‌గా తన సోషల్‌మీడియా అకౌంట్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన దర్శకుడు మెహర్ రమష్, తనతోపాటు మెగాస్టార్, ప్రభుదేవా కలిసి దిగిన ఫొటోను పోస్ట్‌చేశారు. ఈ ఫొటోఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.


## జీవితకాల జ్ఞాపకం: 'మీటర్' భామ స్పందన



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తాజా చిత్రం 'మీటర్'మూవీతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. ఈచిత్రానికి రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 7న విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి నటి అతుల్య ఎంట్రీ ఇవ్వబోతోంది.. తాజాగా ఆమె మెగాస్టార్ చిరంజీవిని కలిశారు.. తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ద్వారా ఫొటోలను షేర్ చేసింది.. ఇది కాస్తా ఇపుడు వైరల్ అయ్యింది.. అత్యంత సంతోకరమైన క్షణం మీటర్‌సమయంలో జరిగింది.. నన్నుఆశీర్వదించినందుకు, పాజిటిక్ వర్డ్స్‌తో చిరంజీవికి ధన్యవాదాలు అని పేర్కొంది. ఇది నాకు జీవితకాల జ్ఞాపకం అని పేర్కొంది. ఈసినిమాలో పవన్, పోసాని, సప్తగిరి తదితరులు నటిస్తున్నారు.. చిరంజీవి (చెర్రీ), హేమలత ఈచిత్రాన్ని నిర్మించారు. మైత్ర మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పిస్తున్నారు.

## 'బలగం'కు మోహన్‌బాబు అభినందన

ప్రముఖ కమెడియన్ వేణు దర్శకత్వంలో విడుదలైన చిత్రం 'బలగం'.. ఎలాంటి అంచనాలు లేకుండా ఒక చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కాసుల వరషం కురిపిస్తోంది.. విడుదలైన రోజు నుంచి పాజిటివ్‌టాక్‌తో ప్రేక్షకుల ఆదరణ పొందింది. అంతేకాన్ని కొన్ని అవార్డుల



ను కూడ సొంతం చేసుకుంది.. తాజాగా ఈచిత్రాన్ని ప్రముఖ నటుడు మోహన్‌బాబు, ఆయన తనయుడు హీరో మంచు విష్ణు వీక్షించారు.. అద్భుతంగా ఉందని అభినందనలుతెలిపారు. చిత్రంలో నటించిన నటీనటులను , దర్శకుడు వేణును ఈసందర్భంగా అభినందించారు.

## సెన్సార్ కార్యక్రమాల్లో 'సూర్యాపేట జంక్షన్'

ఈశ్వర్ నయన సర్వర్ జంటగా ముఖ్యపాత్రలో అభిమన్యసింగ్ ఐటమ్‌సాంగ్‌లో పూజా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఇప్పటికే ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ టీజర్, ఐటమ్ నంబర్ మ్యాచింగ్ లిరికల్ సాంగ్ విడుదలయ్యాయి.. వాటికి మీడియాలోప్రేక్షకుల్లో మంచి స్పందన వచ్చింది.. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతు న్నామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, వారంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఏప్రిల్ నెలాఖరులోనే విడుదల చేయనున్నామని తెలిపారు.. కాగా మ్యాచింగ్ మ్యాచింగ్ ఐటమ్ సాంగ్ సోషల్ మీడియాలో మేం అనౌన్స్ చేసిన రీల్స్ కాంటెస్ట్‌కి మంచి స్పందన వచ్చిందని, ఈ కాంటెస్ట్ విన్నర్‌ను త్వరలో ప్రకటిస్తామని ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. విజేతకు రూ.లక్ష, మరో పదిమందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, మరో 10 మందికి రూ.వేలు ఇవ్వనున్నామన్నారు. ఈ కాంటెస్ట్‌లో ఏప్రిల్ 25వరకు పాల్గొనవచ్చన్నారు.



## 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో చెర్రీ స్పెషల్ అప్పియరెన్స్

బాలీవుడ్ బాయిజాన్ సల్మాన్‌ఖాన్ సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో మెగాపవర్‌స్టార్ స్పెషల్ అప్పియరెన్స్ ఇస్తారన్నప్పటి నుంచి అభిమానుల

## వెండితెరపై మర్చిపోలేని క్షణాలు: రామ్‌చరణ్



అంచనాలు మామూలుగా లేవు.. పాటను ఎపుడెపుడు చూద్దామా అని ఆతృతగా వెయిట్ చేస్తున్నారు. ఆ అంచనాలన్నింటినీ ఒక స్టెప్‌తో ఒక్క సాంగ్‌తో బీట్ చేసేలా మన ముందుకు తీసుకొచ్చింది యూనిట్... బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, విక్టరీ వెంకటేష్, పూజా హెగ్డే కలిసి డాన్స్ చేసిన ఈ పాట అభిమా నులను, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉంది. ఇందులో రామ్‌చరణ్ ఎంట్రీ ఇచ్చిన తీరు, ఆయన ఎనర్జీ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది.. మెరిసిపోయేలా పసుపుచొక్కా, తెలుగు లుంగీలో రామ్‌చరణ్ స్టైలిష్ ఎంట్రీ , ఆయన రిల్ లైఫ్ ఫ్రెండ్ సల్మాన్‌ఖాన్, టాలీవుడ్ స్టార్ వెంకీతో చేసిన డాన్స్ వావ్ అన్పిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ వేసిన స్టెప్పులు అదిరిపోయేలా ఉన్నా యి. ఏంటమ్మా..పాటలో ముగ్గురు హీరోలు పక్కపక్కన షేక్ చేసే స్టెప్పు లేస్తుంటే చూడటానికి రెండు కళ్లు సరిపోవట్లేదని అభి మానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వెండి తెరపై మర్చిపోలేని క్షణాల్లో ఇవి కూడ ఉన్నాయంటూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.. లవ్ యూ బాయ్ అంటూ సల్మాన్‌పై తనకున్న ప్రేమను ఈ ట్వీట్‌లో ఆయన ప్రస్తావించారు.. ఇద్దరు లెజెండ్స్‌తో స్టెప్పు లేయటం మర్చిపోలేని అనుభూతి అంటూ రామ్‌చరణ్ పేర్కొన్నారు. కాగా ఈద్ కానుకగాఈచిత్రం విడుదల కానుంది..



అందాల భామ మృణాల్ ఠాకూర్ స్టార్ హీరో హృతిక్ రోషన్ 'సూపర్ 30'తో ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె తెలుగు హట్ జర్సీ హింది రీమేక్‌లో కన్పించింది.. ఆమె టాలీవుడ్ డెబ్యూ మూవీ 'సీతారామం'తోనే స్టార్‌డమ్‌ను సొంతం



## 'సీతారామం' బ్యూటీ ఫొటోలు వైరల్

చేసుకుంది..ఈచిత్రంలో ఆమె ఎంతో అందంగా కన్పిం చింది.. ఇపుడు తన నటన తో చాలా మంది హృద యాలను గెలుచుకుంది.. ఇపుడు కాస్త గ్లామర్ డోస్ పెంచింది.. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేసింది.. అందులో బికినీ ధరించి ఉన్న ఫొటోలు కూడ ఉన్నారు. అల్ట్రా హాట్‌గా కన్పిస్తుందనే కామెంట్లు వస్తున్నాయి.. ఇవి ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. కెరీర్ విషయానికొస్తే ఈ శుక్రవారం విడుదల కానున్న 'గుమ్రాలో' లో కన్పించ నుంది.. శౌర్యువ్ దర్శకత్వంలో నాని 30వ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.

## విక్రమ్ 'జాన్‌విక్'



స్టార్‌హీరో విక్రమ్ నటించిన తాజా భారీపాన్‌ఇండియా మూవీ పొన్నియన్ సెల్వన్2 రిలీజ్‌తో సిద్ధంగా ఉన్నారు. తదుపరి తన చిత్ర దర్శకుడు పా రంజిత్‌తో 'తంగలాన్' సినిమా షూట్‌కు సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఆయన ఈ రెండు సినిమాల పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తంగలాన్ మేకోవర్‌లోనే ఆయన ఉన్నారు. తాజాగా ఇదే లుక్ హాలీవుడ్ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ క్యారెక్టర్ 'జాన్‌విక్' లాక్ అయిన మారిపోయి కొన్ని ఫొటోలు షేర్ చేశారు.. వీటిలో తాను సూపర్‌స్టైలిష్‌గా కన్పిస్తూ అలరించారు,.ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం 'మీటర్'.. నూతన దర్శకుడు రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏప్రిల్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత చెర్రీ మీడియాతో మాట్లాడారు.**



## 'మీటర్' స్ట్రాంగ్ కంటెంట్

**బాక్సాఫీసుకి ఏ రేంజ్ 'మీటర్' సెట్ చేశారు?**

టీజర్, ట్రైలర్ చూసే ఉంటారు. వంద మీద స్టార్ అవుతుందని చెబుతున్నాం సినిమా బాగా వచ్చింది.. కాబట్టి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం.. మీటర్ హై స్పీడ్‌లో ఉంటుంది.

**ఇంతకుముందు మీరు కొంచెం ప్రయోగాత్మక చిత్రాలు చేశారు కదా?**

అవునండి... గోపీచంద్ గారితో ఒక్కడున్నాడు చేశాం. ఇది ప్రయోగాత్మక చిత్రం మత్తు వదలరా.. హ్యాపీబర్త్‌డే చిత్రాలు కూడ ప్రయోగాత్మక చిత్రాలే.. తొలిసారి కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఫార్మెట్‌లోకి వెళితే బావుంటుందని మీటర్ చేశాం.. కమర్షియల్ ఎంటర్‌టైనర్ అంటే సాంగ్స్ ఫైట్స్‌కామెడీ అన్నీ ఉన్నప్పటికీ బలమైన కథ ఉండాలి... అలాంటి బలమైన కథ మీటర్‌కు కుదిరింది... రమేష్ చాలా మంచి కథతో వచ్చాడు.. కంటెంట్ పరంగా మీటర్ చాలా స్ట్రాంగ్ ఉంటుంది.. మంచి కథని ప్రయోగాత్మకంగా చెప్పొచ్చు.. కమర్షియల్‌గా కూడ ప్రజెంట్ చేయొచ్చు.. దర్శకుడు రమేష్, బాబీ, గోపీచంద్ మలినేని దగ్గరోపనిచేశాడు. కాబట్టి ఆ స్టయిల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.

**కిరణ్ అబ్బవరం ఎలా చేశారు?**

ఏపాత్రనైనా చేసే యీజ్ ఉన్న నటుడు కిరణ్ అబ్బవరం. ఇప్పటికే చాలా సినిమాలు చేశారు.. ఈపాత్ర కూడ ఆయనకి సరిగ్గా నప్పింది.. మేనరిజం ఎనర్జీ స్టయిల్, ఇలా దర్శకుడు ఏం అనుకున్నాడో దాన్ని కిరణ్ అద్భుతంగా చేశాడు..

**మీ కొత్త ప్రాజెక్టులు?**

రితేష్ రానాతో ఒక ప్రాజెక్టు ఉంది. ఓ కొత్త దర్శకుడితో మరో సినిమా ఉంటుంది

**రవితేజ తాజా చిత్రం 'రావణాసుర' సమ్మర్ స్పెషల్‌గా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ పతాకాలపై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. హీరో సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు సుధీర్‌వర్మ ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.**



## సర్‌ప్రైజ్, షాక్, థ్రిల్ ఎలిమెంట్స్

**'రావణాసుర' ఎలా ఉండబోతుంది?**

సూపర్ ఎక్సయిటెడ్‌గా ఉంటుంది.. సినిమాలో థ్రిల్స్, షాకింగ్ ఎలి మెంట్స్ ప్రధానంగా ఉంటాయి.. అందులో ఏది రివీల్ చేసినా సిని మా చూసినపుడు ఆ థ్రిల్ ఉండదు. ప్రేక్షకుడికి థ్రిల్లింగ్ అనుభూతిని ఇవ్వటానికి దాన్ని హోల్డ్ చేస్తున్నాం.

**రవితేజతో థ్రిల్లర్ జోనర్ సినిమా చేయాలని ఆలోచన ఎలా వచ్చింది?**

రవితేజగారికి పలానా జోనర్ సినిమా చేయాలని ముందుగా ఏమీ అనుకోలేదు. అయితే శ్రీకాంత్ కథ చెప్పినపుడు రవితేజగారికి నచ్చి, నేనైతే బావుటుందని నా దగ్గరకి పంపారు.. కథ విన్నపుడు నాకు ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. ఇలాంటి థ్రిల్లర్‌ని ఓ పెద్దహీరో చేయటం ఇంకా ఎక్సయి టింగ్‌గా ఉంది.. రావణాసుర వందశాతం కొత్త జోనర్‌మూవీ. ఇలాంటి కథ.. ఇప్పటి వరకు తెలుగులోరాలేదు.. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం.

**తెలుగు సినిమాల్లో ఒక హ్యాపీ ఎండింగ్, హీరో పాజిటివ్ షేడ్ ఉంటుంది కదా..కానీ ఇందులో మీకు ఫ్లిప్ చేసినట్టుగా ఉన్నారు?**

మీరు మళ్లీ కథలోకి వెళ్తున్నారు.. మీరు అన్నట్లుఆ ఆ ఫ్లిప్ ఏంటో మీరు వందశాతం తృప్తి పడతారు. సినిమా చూసిన తర్వాత మన సెన్సిబిలిటీస్ మిస్ అయిన ఫీలింగ్ మీకు రాదని నా నమ్మకం.

**రావణాసుర పాత్ర మణిరత్నం 'రావణ్'ను గుర్తుచేస్తుంది?**

మణిరత్నంగారు ఎగ్జాట్‌గా రామాయణం తీశారు. అయితే ఇందులో నా పేరు పాత్రకి రావణాసుర పేరు సరిగ్గా నప్పుతుంది.. అలా అని నేను రామాయంలోకి వెళ్లలేదు. అయితే రావణాసుర అనే పేరు పెట్టిన తర్వాత దానికి తగ్గట్టు కొన్ని డైలాగులు యాప్ట్ అయ్యాయి. కొన్ని వాడుకున్నాం తప్ప రామాయణంతో సంబంధం లేదు.

**రవితేజ పెర్ఫామెన్స్ గురించి?**

రవితేజగారి పెర్ఫామెన్స గురించి మనందరికీ తెలుసు..నా విజన్‌కు బెటర్‌గానే ఆయన పెర్ఫామెన్స్ చేస్తారు. ఇది కంప్లీట్ రవితేజగారి సినిమా.. పెర్ఫామెన్స్ వారీగా ఆయన సినిమాల్లో టాప్3లో ఉంటుంది

**మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేయటానికి కారణం?**

నాకు క్రైమ్ జోనర్ మీద సినిమా రన్ చేయటం ఇష్టం.. నాకుహోల్డింగ్ పాయింట్ కావాలి.. తర్వాత ఏం జరుగుతుందని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూసేలా చేయటం నాకు బాగా ఇష్టం.

**పవన్‌కల్యాణ్‌తో సినిమా గురించి చెప్పండి?**

అది త్రివిక్రమ్‌గారి కథతో ఉంటుంది.. అయితే అది ఎపుడు ఏంటి అనేది త్వరలో తెలుస్తుంది.

## బేబీ సాంగ్‌పై ప్రశంసల జల్లు

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్‌నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం బేబీ.. ఈచిత్రం నుంచి గతంలో విడుదల చేసిన ఫస్ట్‌లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. తాజాగా సెకండ్ రిలీజ్ సాంగ్‌ను విడుదలచేశారు.. విడుదలైన వెంటనే ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన



వచ్చింది.. ఎఫ్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో నాటి, నేటి సంగీత దర్శకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఈసందర్భంగా ఈపాటను పాడిన ఆర్య దయాళ్ మాట్లాడుతూ, ఈ పాటను రికార్డింగ్ చేస్తున్నపుడు చాలా చాలెంజింగ్‌గా ఉంది.. పాటలో చాలా స్వరాలు ఉన్నాయి.. కార్యక్రమంలో సీనియర్ సంగీత దర్శకులు రాజ్‌కోటి, ఆర్పీపట్నాయక్, ఎంఎం శ్రీలేఖ, బీమ్స్ మార్క్‌కే రాబిన్, ప్రశాంత్ ఆర్ విహారి, చైతన్ భరద్వాజ్, కమ్రాన్‌తో పాటు పలువురు సంగీత దర్శకులు మాట్లాడారు. కార్యక్రమంలో దర్శకుడు మారుతి, చిత్ర దర్శకుడు సాయి రాకేష్, గీత రచయిత కళ్యాణ్‌చక్రవర్తి, సంగీత దర్శకుడు విజయ్, హీరోయిన్ వైష్ణవిచైతన్య, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు మాట్లాడారు.

# ప్రతి ఇంటి గడప తొక్కనున్న వైఎస్సార్సీనాయకులు



**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి స్టిక్కర్లు అందించే కార్యక్రమానికి వైకాపా శ్రీకారం చుట్టబోతోంది. ఈ క్రమంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రతినిధులను నిత్యం ప్రజలలో ఉండే రీతిలో ఎప్పటికప్పుడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లతో పాటు, ప్రజలు వాడుతున్న సెల్‌ఫోన్లకు స్టిక్కర్లు అతికించే కార్యక్రమాన్ని మొదలు పెట్టబోతోంది. గృహ సారథులు, గ్రామ వార్డు వాలంటీర్ల ప్రజా ప్రతినిధులు ప్రతి ఇంటికి తిరగనున్నారు. ఈ మేరకు మంగళవారం కడప నగరంలోని అపూర్వ సమావేశ మందిరంలో కన్వీనర్లు, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులతో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్దేశించి వారు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారథులు, వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటికి వెళ్లి గృహస్థులను కలవనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలపై వివరాలు తెలుసుకుంటారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటారు. ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకుంటారు. మా నమ్మకం నువ్వే జగన్ అని రాసి ఉన్న స్టిక్కర్‌ను ఇంటికి అంటిస్తారన్నారు. ఆ స్టిక్కర్‌పై సీఎం జగన్ బొమ్మ ఉంటుంది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరిస్తారని తెలిపారు.

అలాగే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తామని కూడా చెప్పారు. ఈనెల 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు కడప నగరంలో ప్రతి ఇంటికి వెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు అఫ్జల్‌ఖాన్, వైకాపా నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను.. మీ జగన్‌ను మాట్లాడుతున్నా..

## బెంగాల్ ఫార్ములాతో వస్తున్న సీఎం

**విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కార్పొరేట్ కంపెనీలు కస్టమర్ల సమస్యను పరిష్కరించినట్లుగానే ప్రజల సమస్యలను పరిష్కరించే కొత్త స్కీమే జగనన్నకు చెప్పుకుందాం ఇవిగో ఎక్స్‌క్లూజివ్ డీటైల్స్....జగనన్నకు చెప్పుకుందాం అనే కొత్త స్కీమ్‌ను 13వ తేదీ నుంచి ప్రారంభించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇది కొత్త పథకం అయితే ఇది సీఎం జగన్మోహన్‌రెడ్డి డీబీటీ స్కీం కాదు., ప్రజల సమస్యలను అదే పద్దతిలో నీట నొక్కి పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థ అనుకోవచ్చు సీఎం జగన్మోహన్‌రెడ్డి తన సమస్యలు చెప్పుకోవాలనుకునేవాళ్లు లక్షల మంది ఉంటారు కారణాలు ఏమైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాదర్బార్ లాంటివి పెట్టలేకపోయారు. ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలను విపక్షాల నుంచి ఎదుర్కొంటున్నారు. స్పందన కార్యక్రమం ప్రభావంతంగా లేదన్న విమర్శలను విపక్షాల నుంచి ఎదుర్కొంటున్నారు. స్పందన కార్యక్రమం ప్రభావంతంగా లేదన్న విమర్శలూ ఉన్నాయి. వీటిన్నింటికి చెక్ పెట్టేందుకు జగనన్న కు చెప్పుకుందాం కార్యక్రమాన్ని డిజైన్ చేసినట్లుగా తెలుస్తోంది.



నేరుగా జగన్ వాయిస్‌తోనే సమస్యలు వినేలా ప్రోగ్రామింగ్!

జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమం కోసం ముందుగా ఓ నెంబర్ ప్రకటిస్తారు ఆ నెంబర్‌కు ఫోన్ చేసి సీఎం జగన్మోహన్‌రెడ్డి సమస్య చెప్పుకోవచ్చు ఈ వ్యవస్థ ఎలా పని చేస్తుందంటే మనం ఫ్లిప్ కార్డులేదా అమెజన్ లోనే లేకపోతే ఇంకో ఆన్‌లైన్ వ్యవస్థలో సేవలు పొందినప్పుడో మనకు సమస్య వస్తే...వెంటనే వారి కాల్ సెంటర్ కు ఫోన్ చేస్తాం వారు ఐవీఆర్ఎస్ పద్దతిలో సమస్యను వర్గీకరించి...నమోదు చేసుకుని ఓ టిక్కెట్ నెంబర్ కేటాయిస్తారు. ఆ టిక్కెట్‌ను ఫలానా సమయంలోపు పరిష్కరిస్తారు. అచ్చంగా ఇదే పద్ధతిని ప్రభుత్వంలోకి తీసుకు వస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సమస్య చెప్పుకునేందుకు ఎవరైనా కాల్ చేయగానే, ఫస్ట్ జగన్ వాయిస్ వస్తుంది. మీ సమస్య ఏంటో చెప్పమని జగన్ చెప్పే ఇంటారాక్టివ్ వాయిస్ ఉంటుంది. వాళ్లు ఐవీఆర్ఎస్‌లో విభాగాల వారీగా సమస్యను వర్గీకరించుకున్న తర్వాత మళ్లీ జగన వాయిస్ లో దీన్ని మా విభాగం వాళ్లకి పంపుతున్నాను అనే వాయిస్ ఉంటుంది. వాళ్లు ఐవీఆర్ఎస్ లో విభాగాల వారీగా సమస్యను వర్గీకరించుకున్న తర్వాత మళ్లీ జగన్ వాయిస్ లో దీన్ని మా విభాగం వాళ్లకి పంపుతున్నాను అనే వాయిస్ వస్తుంది. ఆ తర్వాత టిక్కెట్ రైజ్ అవుతుంది. ఇందు కోసం ప్రతే ్యకంగా సిబ్బందిని నియమిస్తున్నందున ఫిర్యాదు చేసే వారికి నమ్మకం కల్పించేందుకు వారితో ఫోన్‌లో మాట్లాడే అవకాశాలు కూడా ఉన్నాయి. వీరిని నేరుగా సీఎం వో మానిటర్ చేస్తుందని చెబుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తామనే భరోసా ఇవ్వడమే లక్ష ్యం

ప్రభుత్వం తరుపున సమస్యల పరిష్కరం కోసం ఎంతో మంది సీఎం జగన్‌కు వినతిపత్రాలు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు వారందరికీ ఈ వ్యవస్థ మేలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయిజ అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించకపోతే మాత్రం కొత్త ఇబ్బందులు వస్తాయన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పటికే స్పందనలో లక్షల సంఖ్యలో ఫిర్యాధులు పెండింగ్‌లో ఉన్నాయి చాలావరకూ పరిష్కరించకపోయినా పరిష్కరించినట్లుగా మెసెజులు వచ్చాయి. ఇలా జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమంలోనూ జరిగితే ప్రజలు నమ్మకం కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇలాంటివి జరగకుండా అధికారులు జ్గాత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

బెంగాల్‌లో దీదీకో బోలో-ఇక్కడ జగనన్నకు చెప్పుకుందాం:

అయితే ఇది కొత్త స్కీమ్ ఏమి కాదు. ఇప్పటికే బెంగాల్‌లో అమల్లో ఉంది అక్కడ దీదీకి బోలో డబ్లు ్యడబ్ల్యుడబ్లు ్య.డిడ్కిబోలో.కమ్ పేరుతో ప్రత్యేకంగా వెబ్ సైట్ కూడా నిర్వహిస్తున్నారు. కాల్ సెంటర్ కూడా ఉంది. అక్కడి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లడానికి ముందు ఈ కార్యక్రమాన్ని తెచ్చింది. ఓ నెంబర్‌కు విసృ ్తతంగా ప్రచారం చేసింది. వాటికి ప్రజలు తమ సమస్యలు చెప్పుకున్నారు. అక్కడ తర్వాత ఎన్నికల్లో మమతా బెనార్జీ విజయం సాధించారు. దీంతో ఇది బాగుందని ఏపీలో అమలు చేయాలనుకుంటున్నారు. జగన్ పుట్టిన రోజు నాటికే సిద్ధం చేయాలనుకుంటున్నారు. కానీ ఆలస్యం అయింది. దీనిద్వారా పబ్లిక్‌తో నేరుగా కనెక్ట్ అవ్వొచ్చని వైసీపీ ప్రభుతవ ం భావిస్తోంది. ముఖ్యమంత్రే నేరుగా మాట్లాడుతూ భరోసా కలి ్పంచిన భావన ప్రజలకు కలుగుతుందని భావిస్తున్నారు.

మొత్తం ఐ ప్యాక్ పర్యవేక్షణే ; మొత్తంగా ఐ ప్యాక్ పర్యవేక్షణలోనే ఈ స్కీమ్ అమలవుతుందని చెబుతున్నారు. బెంగాల్ దీదీకో బోలోను ప్రశాంత్ కిషోర్ డిజైన్ చేశారు. ఇప్పుడు దాన్నే ఏపీకి తీసుకువస్తున్నారు. అక్కడ ఐ ప్యాక్ పర్యవేక్షణ అమలు చేస్తారని భావిస్తున్నారు.

# తలసరి ఆదాయంలో ' ఫోర్త్'

## అప్పులపై వడ్డీ 22-23లో రూ.25,754కోట్లు - రుణభారం రూ.4,36,522 కోట్లు - ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్క ఉంది - రాష్ట్ర ఆర్ధిక మంత్రి బుగ్గన

**సచివాలయం. ఏప్రిల్ 4. ప్రబాతవార్త.** రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నవరత్నాలలో భాగంగా 26 సంక్షేమ పధకాల ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసి, పేద, మధ్యతరగతి ప్రజల ఖాతాలకు డీబీటీ ద్వారా నేరుగా రూ.2,05,109 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని రాష్ట్ర ఆర్ధిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ తెలిపారు. దేశంలోనే కనీవినీ ఎరుగని విధంగా జగన్ ప్రభుత ం సంక్షేమ పధకాలు అమలు చేస్తుందన్నారు. దీంతో ప్రతిపక్షాలు కడుపు మంటతో అర్దం లేని అసత్య ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. వాస్తవానికి మే నెల 2019లో టీడీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి ఆంధ్రప్రదేశ్ అప్పు రూ.2,71,797 కోట్లు అన్నారు. మార్చి 31. 2023 నాటికి రా ష్ట్ర అప్పు రూ.4,36,522 కోట్లు. ఈ నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు అక్షరాల రూ.1,64,725 కోట్లు మాత్రమే అన్నారు. వైసీపీ ప్రభుత ్వం చేసిన అప్పు కూడా కరోనా లాంటి మహమ్మారిని ఎదుర్కొంటంతో పాటు ప్రజలకు సంక్షేమ పధకాలు అపకుండా ఇవ్వడానికే అన్నారు. తలసరి అప్పు రూ.5.5 లక్షలని, అప్పులపై సంవత్సరానికి లక్ష కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని మాజి ఆర్దిక మంత్రి యనమల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది ముమ్మాటికి పూర్తి అసత్యమన్నారు. సెన్సస్-2011 ఆంధ్రప్రదేశ్ జనాభా 4.96 కోట్లు. ఈ జనాభా ప్రకారం తలసరి అప్పు రూ.88,008 మా త్రమే, అలాగే అప్పులపై వడ్డీ చూస్తే 2022-23కి రూ.25,754 కోట్లు మాత్రమే అన్నారు. మాజీ ఆర్ధిక మంత్రి చేసిన ఆరోపణల్లో రాజకీయ ప్రయోజనాలు మినహా నిజాలు లేవన్నారు. భారతీయ రిజర్వు బ్యాంకు రాష్ట్రాలకు రోజు వారీ నగదు నిర్వహణకు గాను వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ వసతిని కల్పించిందని, దీనిని వాడుకోవడమనేది ఏ ప్రభుత్వానికైనా సర్వ సాధారణమైన విషయమన్నారు. వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ అనేవి తాత్కాలిక అప్పు మాత్రమేనని, వీటి కింద మన రా ష్ట్ర అప్పు సున్నా అన్నారు. 2018-19 ఆర్ధిక సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వం కూడా రూ.59,729 కోట్లు వేస్ అండ్ మీన్స్‌గా పొందడం వాస్తం కాదా..అందులో రూ.139 కోట్లు తిరిగి చెల్లించకుండా వెళ్లి పోయిన మాట వాస్తవం కాదాని మంత్రి బుగ్గన ప్రశ ్నించారు. ఇదేదో ఇప్పుడే వైసీపీ ప్రభుత్వమే తొలిసారి చేస్తున్నట్లుగా వాస్తవాలను మరుగున పరిచి అబద్దాలను ఎందుకు ప్రచారం చేస్తున్నారో ప్రతిపక్షాలకే తెలియాలన్నారు. ఉదాహరణకు కోవిడ్ లాంటి పరిస్ధితుల్లో పేద వారిని కష్టాల నుండి కాపాడుకోవడం కోసం నియమిత గడువులోపల ఒక సంక్షేమ పధకానికి నిధులు విడుదల చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నిధులు ఉండకపోవచ్చు, అలాంటి సమయంలో ఆర్బీఐ వద్దకు వేస్ అండ్ మీన్స్‌కు వెళ్లడం పరిపాటి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రాబడి అధికంగా వచ ్చినప్పుడు అది మిగులు బ్యాలెన్స్‌గా కూడా మార్చ వచ్చునన్నారు. ఇది తెలిసి కూడా అదేదో పెద్ద విషయమైనట్లు టీడీపీ నేతలు చిత్రీకరించే ప్రయత్నం చేస్తునా ్నరని మంత్రి బుగ్గన విమర్శించారు. ప్రస్తుత ధరల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,19,518 (2022-23 ఏఇ), భారతదేశం యొక్క తలసరి ఆదాయం రూ.1,72,000 (2022-23 ఏఇ), అంటే 2022-23లో రాష్ట్ర తలసరి ఆదాయం కంటే 27.6 శాతం ఎక్కువ అన్నారు. తలసరి ఆదాయంలో ఆంధ్ర ప్రదేశ్ 4వ స్ధానంలో మెరుగ్గా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయికి లెక్క ఉంది, ప్రతి పైసా కూడా డీబీటీ ద్వారా నేరుగా ప్రజల ఖాతాలకు జమ అవుతుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ ప్రకటనలో తెలిపారు.

# ఆర్టీసీ కార్గో సర్వీసులపై పూర్తి నిఘా ఉంచాలి

## ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఆర్టీసీ కార్గో సర్వీసులతో నిమిత్తం లేకుండా బస్సు డ్రైవర్లు ,కండెక్టర్లు పార్శిళ్ళు,ఇతర వస్తువులు రవాణా చేస్తే తీవ్ర పరిణమాలు ఉంటాయని ఆ సంస్ధ ఎండి ద్వారకా తిరుమలరావు ఇచ్చారు.బెంగుళూరు నుంచి విజయవాడకు వచ్చిన వస్త్రాల బ్యాగులో డ్రగ్స్ ఉన్న విషయం బయటపడింది.ఇందులో ఓ జీన్ ఫా ్యంట్‌లో అనుమానం రాకుండా ఎండిఎంఎ డ్రగ్‌ను ఉంచారు. బెంగుళూరులో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఈ బ్యాగు ఇచ్చాడు.ఒక ఫోన్ నెంబరు ఇచ్చి వారికి బ్యాగు అప్పగించమన్నాడు, డ్రైవరు బ్యాగును విజయవాడకు తీసుకుని వచ్చి,విజయవాడలోని ఆ వ్యక్తికి ఫోన్ చేసాడు. ఆ వ్యక్తి వచ్చి బ్యాగు తీసుకునే లోపలే వారిని యాంటీ డ్రగ్ స్వా్కడ్ పట్టుకుంది.ఈ కేసులో ముగ్గురు యువకులకు లింకులున్నాయి,వారిని పోలీసులు విచారిస్తే పలు నిజాలు బయటపడ్డాయి..ఆ పరిధిలో ఆర్టీసీ డ్రైవరును అదుపులోకి తీసుకున్నారు.అతని పా త్రపై విచారణ జరుగుతుంది. బెంగుళూరు నుంచి డ్రగ్స్ తెలివిగా బస్సుల్లో తెప్పించి విక్రయించాలనే ఈ కేసులో నిందితులుగా ఉన్న ముఠా భావించింది.వీరందరిని పోలీసులు విచారణ అనంతరం అరెస్ట్ చేసారు.ఈ ఘటన తీవ్ర సంచలనం కలిగించింది.ఈ నేపథ్యంలో కారో ్గ సర్వీసులపై నిఘా పెట్టాలని ఆదేశించారు.రవాణా చేసే ప్రతి వస్తువును,పార్శిళ్ళను లోతుగా పరిశీలించిన తరువాతనే అనుమతించాలని ఆదేశించారు.



# ఆర్‌డిటి కార్యాలయాన్ని సందర్శించిన నారా లోకేష్

## - ఆర్డిటి సేవలని అభినందించిన లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాఘంగా అనంతపురం శివారులోని ఆర్‌డిటి కార్యాలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు. ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి నారా లోకేష్ నివాలులు అర్పించారు. అలాగే విన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్‌కి నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఆర్డిటి కార్యాలయంలోకి లోకేష్‌ని ఆహ్వానించిన విన్సెంట్ ఫెర్రర్ కుమారుడు మాంచు ఫెర్రర్, ఆయన సతీమణి విశాల ఫెర్రర్. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి సమాంతరంగా ఆర్డిటి అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకం అన్నారు. 1969 లో ఎన్నో అనుమానాలు ఎదురైనా పేదలకు సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో విన్సెంట్ ఫెర్రర్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని చెప్పారు. ఆర్డిటి రాయలసీమ వ్యాప్తంగా 3 వేల గ్రామాల్లో సేవలు అందిస్తుంది. ఆసుపత్రులు నిర్మాణం, ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం, విద్య, వైద్యం, చెక్ డ్యాంల నిర్మాణం, గ్రామాల్లో త్రాగునీటి సదుపాయం ఇలా ఆర్డిటి అనేక సేవలు అందిస్తుంది. అనంతపురం జిల్లాలో ఆర్డిటి సహాయం పొందని కుటుంబం అంటూ ఉండదు అని, టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆర్డిటి సేవలు మరింత విస్తరించే విధంగా కలిసి పని చేస్తాం నారా లోకేష్ చెప్పారు. గ్రామస్తులకు ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కల్పన కోసం ఆర్డిటి సేవలు వినియోగించుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయి అని చెప్పారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఫారిన్ లాంగ్వేజెస్ నేర్పడం ద్వారా ఇతర దేశాల్లో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అనేక అవకాశాలు ఉన్నాయి అన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రత్యే కార్యక్రమంరూపొందిస్తాం.

ప్రభుత్వం వచ్చిన వెంటనే మహిళల అభివృద్ది కోసం ఆర్డిటితో కలిసి పని చేయాలి అనుకుంటున్నాం అని నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పరిటాలసునీత, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి తదితరులు ఉన్నారు.



# ఎస్ఆర్‌ఎంకు ఉత్తమ విద్యా నైపుణ్య విశ్వవిద్యాలయ పురస్కారం

## - న్యూ ఢిల్లీలో జరిగిన ఆసియా ఎడ్యుకేషన్ సదస్సులో అవార్డు ప్రదానం

**మంగళగిరి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివరి ్సటీకి ఉత్తమ విద్యా నైపుణ్య విశ్వవిద్యాలయ పురస్కారం లభించింది.ఇండియాలో అతు ్యత్తమమైన విద్య నైపుణ్యాన్ని కనబరుసు ్త వేగంగా అభివృద్ధి చెందుతున్న విశ్వవిద్యాలయంగా గుర్తింపు లభించింది.సోమవారం రాత్రి న్యూఢిల్లీలోని అశోక హోటల్లో ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ నిర్వహించిన ఆసియా ఎడ్యుకేషన్ సమ్మిట్ 2023వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేశారు.కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి డాక్టర్ రాజ్‌కుమార్ రంజన్‌సింగ్,పార్లమెంట్ సభ్యుడు రమేష్ పోక్రియాల్ చేతుల మీదుగా ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ చాన ్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా,కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియాలు పురస్కారాన్ని అందుకున్నారు.న్యూ ఢిల్లీలో ఉన్న ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ ఏటా దేశంలోని వివిధ ఉన్నత విద్యాసంస్థల పనితీరును విశ్లేషించి వాటికి పలు కేటగిరిలో ్ల జాతీయ స్థాయి పురస్కారాలను ప్రధానం చేస్తుంది.మౌలిక వసతుల కల్పన,ఫ్యాకల్టీ,ప్లేస్‌మెంట్,పరిశోధన,వార్షిక వృద్ధి వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకొని ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీను ఉత్తమ విద్యానైపుణ్య విశ్వవిద్యాలయంగా ఎంపిక చేసింది.ఐదేళ్ళ క్రితం ఏర్పాడ్డ యూనివరి ్సటీ అన్నింటా ప్రతిభను చూపుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ విశ్లేషించినట్లు ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వీఎస్ ప్రసాధ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేదికపై అంతర్జాతీయంగా విద్యావ్యాప్తి,విదా ్య సాంకేతిక అంశంపై జరిగిన బృంద చర్చలో ఏపి ఎస్ఆర్ఎం వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా పాలో ్గన్నారు.వ్యక్తిగత,సామాజిక బాధ్యత కోసం విద్యను అందించే బహుముఖ పరిశోధన విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రగతి సాధించడం తనకెంతో సంతోషంగా ఉందని వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి.సత్యనారాయణన్ పేర్కొన్నారు.యూనివర్సిటీ ఎదుగుదలకు కృషిచేస్తున్న ప్రొఫెసర్లు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు.

# బిజెపి కుట్రలో భాగమే..రాహుల్‌పై అనర్హత వేటు

## - ఈనెల 15 నుండి జై భారత్ సత్యాగ్రహం కార్యక్రమం

## - రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పన్నిన కుట్రలో భాగంగానే రాహుల్‌గాంధీపై లోక్‌సభలో సభ్యత్వం రద్దుచేస్తూ అనర్హత వేటు ప్రకటించడమని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు,రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్‌రెడ్డి మండిపడ్డారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత 2019 మార్చి 13న ఎన్నికల సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని కోలార్‌లో జరిగిన బహిరంగసభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు.ఈ క్రమంలో దొంగలందరికీ పేరు చివరన మోడీ ఉంటుంది ఎందుకో అర్థం కాదని రాహుల్ అన్నారు.దీనిపై గుజరాత్ బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ సూరత్ జిల్లా కోర్టులో రాహుల్‌పై పరువు నష్టం దావా వేయడం జరిగింది.అదే పూర్ణేష్ మోడీ 2022 మార్చి 7న గుజరాత్ హైకోర్టులో కేసు వేసి,తాను వేసిన కేసు విచారణను నిలుపుదల చేయాలని స్టే ఆర్డర్ తేవడం జరిగిందన్నారు.2023 ఫిబ్రవరి 7న పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ,కార్పొరేట్ దిగ్గజం అదానీల సంబంధంపై రాహుల్ చర్చించారు.వెంటనే 16వ తేదీ పూర్ణేష్ మోడీ రాహుల్‌పై స్టే ఉన్న కేసును ఉపసంహరించుకున్నారు.తిరిగి 27వ తేదీన గతంలో సూరత్‌లో వేసిన కేసు విచారణను మొదలెట్టారన్నారు.మార్చి 23న సూరత్ కోర్టు రాహుల్‌కు రెండేళ్ల జైలు శిక్ష విధించింది.24వ తేదీ లోక్‌సభ సెక్రెటేరియట్ రాహుల్‌పై అనర్హత వేటు వేయడం చూస్తుంటే..ఇందులో కేవలం కుట్రకోణం మాత్రమే కనబడుతోందన్నారు.కారణం పార్లమెంట్‌లో అదానీ అక్రమాలపై రాహుల్ గాంధీ సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము,ధైర్యం బిజెపి ప్రభుత్వానికి లేక,అతను సభలో ఉంటే తమ బతుకులు బట్టబయలు అవుతాయనే భయంతో మూలనపడిన కేసును తిరగదోడి రాహుల్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ధ్వజమెత్తారు.

అదే కాకుండా రాహుల్ గాంధీ,ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు పార్లమెంట్‌లో మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలగించారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాహుల్ లోక్‌సభ అనర్హత వేటుకు నిరసనగా ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా 'జై భారత్ సత్యాగ్రహం' కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ సిద్ధయ్య,బిసి సెల్ అధ్యక్షుడు చిరంజీవి,సీనియర్ నేత రామచంద్ర,రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# రామోజీకి నిజాయితీ ఉంటే.. డిపాజిటర్ల వివరాలు వెల్లడించాలి

## - మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్



**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** మార్గదర్శి చిట్ ్స వ్యాపారంలో అనేక నిబంధనలను ఉల్లంఘించిందని, ఇప్పుడు అవే అక్రమాలు బయట పడుతున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం తూరు ్ప గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ప్రకాశం నగర్‌లో ధర్మంచర కమ్యూనిటీ హాలులో మార్గదర్శి వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్గదర్శి నిబంధనలను ఉల్లంఘించిందనే విషయాన్ని తాను ఏనాడో చెప్పానని నష్టాల్లో నడుస్తోందని కూడా చెప్పానని, దానిపై ఆ సంస్థ ద్వారా తపు ్పలు బయటకు తీసినందుకు తనపై రామోజీరావు కేసులు పెట్టించారన్నారు. కాగా ప్రస్తుతం ఏపీ సీఐడీ విచారణలో అందుకు తగ్గట్లే చిట్ అక్రమాలు జరిగినట్లు ఇపు ్పడు తేలుతోంది. మార్గదర్శిని రామోజీ తన ఇష్టమొచ్చినట్లు నడిపిస్తూ డిపాజిటర్ల సొమ్మును సొంత వ్యాపారాలకు వినియోగిసు ్తన్నారన్నారు. చిట్ ఫండ్ వ్యాపారం చేసేవారు వేరే వ్యాపారాఆలు చేయకూడదని ఉండవల్లి స్పష్టం చేశారు. బ్రహ్మయ్య అండ్ కంపెనీకి చెందిన సీఏను అరెస్ట్ చేస్తే.. తరువాయి డిపాజిటర్ల వివరాలు వెల్లడించాలి.. అది అందరు సీఏలపై దాడి ఎలా అవుతుంది? తప్పు ఎవరు చేసినా తప్పే? చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఉండవల్లి వెల్లడించారు. రామోజీ అయినా ఇంకెవరైనా చట్టం ముందు అంతా సమానమేనన్నారు. సాక్షాత్తూ వెంకటేశ్వర సా ్వమికే రూ.10కోట్లు ఫైన్ వేశారని వెంకటేశ్వరస్వామి కంటే కూడా అతీతుడినని రామోజీ అనుకుంటారని కానీ, విజయ్ మాల్యా, రామోజీరావు ఈ ఇద్దరూ చేసింది ఒక్కటే అని ఉండవల్లి అన్నారు. సెక్షన్ 477 - ఏ ప్రకారం అకౌంట్స్ తారుమారు చేస్తే శిక్ష తప్పదన్నారు.

# సింహావాహనంపై శ్రీ స్వామి అమ్మవార్ల నగరోత్సవం

## - 5వ రోజు చైత్రమాస బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 4, ప్రభాతవార్త :**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 4వ రోజు సందర్భంగా మంగళవాయిద్యాలు కోలాటాలు, టక్కు టమార గోకర్ణ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ సింహ వాహనంపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు మల్లిఖార్జున మహా మండపం నుండి బయలుదేరి రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, శ్రీనివాస మహల్, కోమల్ విలాస్ సెంటర్, సామారంగం చౌక్, మెయిన్ రోడ్డు, రథం సెంటర్ మీదుగా రథం ఊరేగింపు మహా మండపాన్ని చేరుకున్నది. చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 5వ రోజు బుధవారం ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకొట్నోత్సవం, వసంతోత్సవం, అవభృత స్నానం, మూకబలి, ధ్వజారోహనం, బ్రహ్మోత్సవాల సమాప్తి, సాయంత్రం 5 గంటలకు శ్రీ గంగా దుర్గామల్లేశ్వర స్వామివార్ల వెండి రథోత్సవం నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఆలయ వైదిక మరియు అర్చక సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

\- 6న శ్రీ దుర్గామల్లేశ్వరుల పౌర్ణమి గిరి ప్రదక్షిణ :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్థం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రథములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా



పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రథయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖారు ్జన మహా మండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు హైకోర్టు న్యాయమర్తి జస్టిస్ ఎం.రంగారావు దంపతులు ఆలయానికి రాగా, వారిని ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతించి, స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

# రూ.4,121 కోట్ల డివిడెండ్ ప్రకటించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** గత 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) 4,121.08 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెంట్‌ను ప్రకటిచింది. ఈ మేరకు ఈ మొత్తాన్ని తన వాటాదారులకు చెల్లించింది. ఈ విధంగా చెల్లించిన డివిడెండ్ కంపెనీ యొక్క పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో (వాటాధనం) 42.50 శాతం అని ఎన్టీపీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్టీపీసీ డివిడెండ్ చెల్లించడం ఇది వరుసగా 30వ సంవత్సరం కావడం విశేషం. కాగా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కింద ఎన్టీపీసీ దేశంలోనే అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తిదారునిగా ఉంది. దేశంలోని మొత్తం విద్యుత్‌లో 24 శాతం వాటాను అందిస్తూ ఎన్టీపీసీ కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్టీపీసీలో ఉత్పత్తి అయ్యే 71594 మెగావాట్ల విద్యుత్‌లో దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలకు 18251.32 మెగావాట్లు, పాశ్చాత్య ప్రాంతాలకు 16298.5 మెగావాట్లు, దక్షిణాది రాష్ట్రాలకు 9925.18 మెగావాట్లు, తూర్పు రాష్ట్రాలకు 13691 మెగావాట్ల మేర సరఫరా చేస్తోంది.

అదే విధంగా దేశ వ్యాప్తంగా ఎన్టీపీసీకి 63 స్టేషన్లు ఉండగా, ఇందులో 26 బొగ్గు ఆధారిత, 7 గ్యాస్ ఆధారిత, ఒక హైడ్రో,

ఒక చిన్న హైడ్రో, 27 సోలార్ పివి, ఒక విండ్ ఆధారిత స్టేషన్లు ఉండగా, వీటన్నింటి ప్రస్తుత సామర్థ్యం 71594 మెగావాట్లు కాగా, మరో 25 జాయింట్ వెంచర్ స్టేషన్లు 8 బొగ్గు, 4 గ్యాస్ ఆధారిత స్టేషన్లు కాగా, 8 హైడ్రో, ఒక చిన్న హుడ్రో, 2 విండ్, 2 సోలార్ విపి స్టేషన్లు ఉన్నాయి.

# అలా బౌలింగ్‌చేస్తే కెప్టెన్సీ వదిలేస్తా

## సిఎస్కే బౌలర్లకు ధోనీ హెచ్చరిక

**చెన్నై:** సుదీర్ఘ విరామం తర్వాత సొంతగ్రౌండ్‌లో బరిలోకి దిగిన సిఎస్కే బ్యాటర్లు చెలరేగి ఆడటంతోనే విజయం సాధించింది. భారీ స్కోరుచేసినా బౌలర్లు ఆకట్టుకోలేకపోవడంతో ఎల్ఎస్జీపై కేవలం 12 పరుగుల తేడాతో గెలిచి హమ్మయ అని ఊపిరి పీల్చుకుంది. అయితే మ్యాచ్‌లో పేసర్ల తీరుపై కెప్టెన్‌ధోనీ అసంతృప్తి వ్యక్తంచేసాడు. తరచుగా ఎక్స్‌ట్రాలు ఇస్తుండటంపై బౌలర్లకు కెప్టెన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. చేపాక్ వేదికగా లక్నోతో జరిగినమ్యాచ్‌లో బౌలర్లు ఏకంగా 13 వైడ్లు, మూడు నోబాల్స్‌వేసారు. ఈ మూడు నోబాల్స్‌ను తుషార్‌పాండే వేసాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ రెండు మ్యాచ్‌లు ఆడిన చెన్నై 17 వైడ్లు, ఏడు నోబాల్స్‌వేయడం గమనార్హం. బౌలర్లు వైడ్లు, నోబాల్స్‌వేయడం ధోనీకి ఆగ్రహం రప్పించింది. మ్యాచ్ అనంతరం మహీ మాట్లాడుతూ బౌలర్లు సరిగ్గా బౌలింగ్‌చేయకపోతే తాను జట్టునుంచి బయటకు వెళ్తానని హెచ్చరించాడు. ఫాస్ట్‌బౌలింగ్‌లో మెరుగవ్వాలని పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్‌చేయాలని ప్రత్యర్థి బౌలర్లు ఏంచేస్తున్నారో గమనించడం ముఖ్యం అని ధోనీ చెప్పాడు. బౌలర్లు నోబాల్స్, లేదా ఎక్స్‌ట్రాలు వేయవద్దు. లేదంటే వాళ్ల కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది. ఇది నారెండో వార్నింగ్. ఆ తర్వాత నేను వైదొలుగుతాను. మేం అన్నిపరుగులుచేయడానికి పిచ్ బాగుంటమే కారణం అని ధోనీ తెలిపాడు. స్లో ఓవర్‌రేటింగ్‌కారణంగా కెప్టెన్‌పై ఓమ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉండటంతో కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది జాగ్రత్త అని మిస్టర్‌కూల్ తన బ్యాటర్లను హెచ్చరించాడు.



# వాంఖడే స్టేడియంలో ఒక సీటుకు ధోనీపేరు

**ముంబయి:** సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీకి అరుదైన గౌరవం లభిస్తోంది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ టీమిండియా మాజీ క్రికెటర్ అయిన ధోనీకి ఈ అపూర్వ గౌరవం ఇస్తోంది. 12 ఏళ్లక్రితం శ్రీలంకతోజరిగిన వన్డేప్రపంచకప్ ఫైనల్ స్మారకార్థం స్టాండ్స్‌లోని ఒక సీటుకు ధోనీ పేరుపెట్టాలనినిర్ణయించింది. 91 పరుగులు నాటౌట్‌గా నిలిచిన ధోనీ సిక్సర్‌తో విన్నింగ్‌షాట్‌కొట్టి 28 ఏళ్ల నిరీక్షణకు తెరదించాడు. శ్రీలంకతో ఫైనల్‌లో దోనీ కొట్టిన విన్నింగ్ షాట్ సిక్స్ స్టేడియంలో ఒకసీటుపై పడింది. ఆ సీటుకు ఇపుడు ధోనీపేరుపెట్టాలని ఎంసిఎ నిర్ణయించినట్లు ముంబయి క్రికెట్‌సంఘం అధ్యక్షుడు అమోల్‌ఖేల్ వెల్లడించారు. వాంఖడే స్టేడియంలో కొన్ని స్టాండ్స్‌కు ఇప్పటికే సచిన్ గవాస్కర్, విజయ్ మర్చంట్‌లపేర్లు ఉన్నాయి. ప్రస్తుతం క్రికెట్‌చరిత్రలోనే తొలిసారి వినూత్నంగా సీటుకు ధోనీ పేరుపెడుతున్నారు.

# వెన్నునొప్పి బ్యాటర్‌కు సర్జరీ



**ముంబయి:** భారతక్రికెటర్ శ్రేయస్ అయ్యర్ సర్జరీకి మొగ్గుచూపించాడు. గత కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతున్న ఈ మిడి లార్డర్ బ్యాటర్ ఐసిసి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడాలనే తలంపుతో సర్జరీకి దూరంగా ఉండాలని భావించాడు. కానీ ఫిట్‌నెస్ సాధించేక్రమంలో నొప్పి తీవ్రత పెరగడంతో శాశ్వత పరిష్కారంగా నర్జరీచేయించుకోవాలని ఆతడు నిర్ణయించుకున్నాడు. దాంతోకనీసం మూడునెలలు ఆటకి శ్రేయస్ అయ్యర్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2023కి దూరం అయిన అయ్యర్ సర్జరీ కారణంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కుసైతం దూరం అవుతోంది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 జరుగుతుంది. అప్పటికి పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌సాధించాలనేది అయ్యర్ టార్గెట్‌గా కనిపిస్తోంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 7నుంచి 11వరకూ భారత్‌ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే గాయంతో జస్‌ప్రీత్‌బుమ్రా యాక్సిడెంట్‌కారణంగా రిషబ్‌పంత్ డబ్ల్యుటిసికి ఫైనల్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ గతసీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టుకు శ్రేయస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈసారి దూరం కావడంతో కెప్టెన్సీని నితీష్‌రాణాకు అప్పగించారు. ఇప్పటికే ఒక మ్యాచ్‌లో ఆడిన కోల్‌కత్తా టీమ్ ఏడు పరుగుల తేడాతో డక్వర్త్‌లూయిస్ పద్ధతిలో పంజాబ్‌కింగ్స్‌చేతిలో ఓడిపోయింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా కోల్‌కత్తా ఆడుతుంది.



# ఐపిఎల్ కామెంటేటర్‌కు కరోనా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వ్యాఖ్యాతగా ఉన్న భారత మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా కరోనా బారినపడ్డాడు. హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్న ఆకాశ్ తనకు కరోనా పాజిటివ్ వచ్చినట్లు మంగళవారం వెల్లడించాడు. దాంతో కొన్ని రోజులు కామెంట్రీకి దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. ఐపిఎల్ హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్‌కుంబ్లే, రాబిన్ ఊతప్ప, ఆర్పీసింగ్; పార్థీవ్‌పటేల్ తదితర భారత మాజీ క్రికెటర్లు ఉన్నారు. వీరు ఆకాశ్‌చోప్రాతోకలిసి ఐపిఎల్ మ్యాచ్‌లకు కామెంట్రీ చెపుతున్నారు. కరోనా స్వల్ప లక్షణాలుకనిపించడంతో టెస్టులుచేయించుకోగా పాజిటివ్ వచ్చినట్లు ఆకాశ్ వెల్లడించగానే ప్యానెల్‌లోని మాజీ క్రికెటర్లలో టెన్షన్ బయల్దేరింది. నేటిమ్యాచ్ ఢిల్లీ, గుజరాత్ జట్లమధ్యజరుగుతోంది. ఈమ్యాచ్‌లో కామెంటేటర్‌గా ఆకాశ్ వ్యవహరించాలి. కానీ కొన్నిరోజులపాటు ప్యానల్‌నుంచి ఆతడు తప్పుకున్నాడు.



# ఐపిఎల్‌లో ఆర్సీబీనుంచి రజత్‌పటీదార్ ఔట్

**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ఫీల్డింగ్‌చేస్తూ మోకాలి గాయంతో న్యూజిలాండ్‌కువెళ్లిపోయిన కేన్ విలియమ్సన్ తరహాలోనే ఇపుడు ఆర్సీబీ జట్టులో స్టార్‌ప్లేయర్‌రజత్‌పటీదార్ సీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఆర్సీబీ ఈ సమాచారం తన అధికారిక ట్విట్టర్‌లో వెల్లడించింది. కోలుకోడానికి కనీసం మరో రెండు నెలలసమయం పడుతుందని, అందువల్ల ఐపిఎల్‌నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. కాలిమడమ గాయం కారణంగదా రజత్‌పటీదార్ ఐపిఎల్ 2023నుంచి తప్పుకున్నాడు. ఆతడు త్వరగా కోలుకోవాలనిమేం ఆకాంక్షిస్తున్నామని, గాయం నుంచి త్వరగా కోలుకునేందుకు ఆతడికి మేం సహకరిస్తామని, పటీదార్‌స్థానంలో ఎవరిని తీసుకోవాలన్నది కోచ్‌మేనేజ్‌మెంట్ ఇంకా నిర్ణయించలేదని ఆర్సీబీ ట్వీట్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో రజత్ పటీదార్‌మెరిశాడు. తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. గత ఏడాదిజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై రికార్డుస్థాయిలో సెంచరీచేసాడు. 2022 ఐపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన పటీదార్ 333 పరుగులుచేసాడు. ఈ ఏడాది దేశవాళీ టోర్నీలోనూ పటీదార్ మంచి ట్యాలెంట్‌చూపించాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న ఆతడు గాయంతో టోర్నీకి దూరం కావడం విచారకరం. ఆర్సీబీకి ఆసీస్‌స్టార్‌పేసర్ జోష్‌హేజిల్‌వుడ్‌కూడా గాయంతో ఇబ్బందిపడుతున్నాడు. ఆతడు ఆరంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.



# వెయిట్‌లిఫ్టర్ సంజితా చానుపై నిషేధం

**న్యూఢిల్లీ:** భారత వెయిట్ లిఫ్టర్, కామెన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ సంజితా చానుకు ఎడిఎ షాక్ ఇచ్చింది దోపింగ్ టెస్టులో విఫలం కావడంతో ఆమెపై నాలుగేళ్లపాటు నిషేధం విధిస్తూ నిర్ణయం ప్రకటించింది. భారత వెయిట్‌లిఫ్టింగ్‌సమాఖ్య అధ్యక్షుడు సహదేవ్ యాదవ్‌ధృవీకరించారు. నాడా నిర్ణయంతో సంజితాకు భారీ షాక్ తగులుతోంది. జాతీయ క్రీడల్లో వెండిపతకం గెలిచిన ఆమెనుంచి మెడల్ వెనక్కి తీసుకుంటున్నారు. గత ఏడాదినిర్వహించిన దోపింగ్ టెస్టులో సంజిత పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెనుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత అనబాలిక్‌స్టెరాయిడ్ డ్రోస్టానోలోన్ మెటాబొలైట్ ఆనవాలు లభించింది. నేషనల్‌గేమ్స్ ఈ సందర్భంగా టెస్టునిర్వహించారు. 49 కిలోల విభాగంలో పోటీపడిన సంజిత రజతం గెలిచింది. ఇపుడు ఆమెను దోషిగా తేలుస్తూ నాడా నిషేధం విధించడంతో ఆమెపతకం వదులుకుంటున్నది. అంతేకాక నాలుగేళ్లపాటునిషేధం కూడా భరించాల్సి ఉంది. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలు 2014లో 48 కిలోల విభాగంలో సంజిత స్వర్ణం గెలిచింది. 2018లో గోల్డ్‌కోస్ట్‌గేమ్స్‌లో 53 కిలోల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచింది. కాగా తనపై నిషేధం నేపథ్యంలోసంజితా చాను ఇంతవరకూ స్పందించలేదు.



95 యేళ్ల వృద్ధురాలే కానీ గొప్ప అథ్లెట్.. వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇండోర్ చాంపియన్‌షిప్స్- 2023లో గోల్డ్ మెడల్ సాధించిన ఆమెకు న్యూఢిల్లీ విమానాశ్రయంలో మంగళవారం ఘనస్వాగతం పలికిన అభిమానులు

# జిడిపి అంచనాలకు ప్రపంచబ్యాంకు కత్తెర..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన నూతన ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికం నెమ్మదిస్తుందని ప్రపంచ బ్యాంకు తాజా అంచనాల్లో ప్రకటించింది. అధిక ద్రవ్యోల్బణం కారణంగా డిమాండ్ తరుగుదల ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. ఈ క్రమంలో కొత్త యేడాది భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి 6.3 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇదే క్రమంలో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం 6.6శాతం నుంచి 5.2శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. అలాగే కరెంట్ ఖాతా లోటు 5.2శాతంగా ఉంటుందని వెల్లడించింది. ఆర్థిక సర్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం వృద్ధిని అంచనా వేయగా, ఆర్‌బిఐ మాత్రం 2024కి వృద్ధి అంచనాలను 6.4శాతానికి పరిమితం చేసింది. ఇదే క్రమంలో ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ ప్రపంచ స్థూ ఆర్థిక వ్యవస్థలో ఉన్న సవాళ్ల వాతావరణం కారణంగా 2024 నూతన ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6శాతంగా ఉండవచ్చని అంచనా వేసింది. తాజా ప్రకటనకు ముందు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిరేటు 6.6శాతంగా ఉంటుందని అంచనా వేసింది. అయితే మారుతున్న మైక్రో మ్యాక్రో ఎకనమిక్ కారణాల దృష్ట్యా దానికి 30 బేసిస్ పాయింట్ల మేర తగ్గింది. 6.3శాతానికి పరిమితం చేసింది. పెరుగుతున్న రుణ ఖర్చులు, నెమ్మదిగా ఆదాయ వృద్ధి వంటి కారణాలు ప్రైవేట్ వినియోగ వృద్ధిపై ప్రభావం చూపుతుందని ప్రపంచ బ్యాంకు తన రిపోర్టులో పేర్కొంది. కరోనా మహమ్మారి సంబంధిత ఆర్థిక సహాయ చర్యలను ఉపసంహరించుకున్నందున ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా పెరుగుతోందని అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు భారత ఆర్థికవ్యవస్థ నెమ్మదించడాన్ని చూడవచ్చని తాజా రిపోర్టులు చెబుతున్నాయి.




# టాప్ గేర్‌లో ఆటోమొబైల్ రిటైల్ సేల్స్

**బెంగళూరు, ఏప్రిల్ 4:** ఈ యేడాది మార్చి నెలలో దేశీయ వాహన పరిశ్రమలో వాహనాల రిటైల్ అమ్మకాలు 14 శాతం పెరిగి 20లక్షల యూనిట్లకు చేరుకున్నాయని డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. పండుగ డిమాండ్‌తో పాటు కొత్త ఉద్గార నిబంధనల అమలు నేపథ్యంలో కొనుగోళ్లు పుంజుకున్నాయి. ఫాడా గణాంకాల ప్రకారం, టూ-వీలర్లు 12శాతం, త్రీ-వీలర్లు 69 శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10శాతం పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు మాత్రమే 4శాతంతో సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసింది. సమీక్షించిన నెలలో మొత్తం రిజిస్ట్రేషన్లు 2022లో 17,92,802 వాహనాలతో పోలిస్తే గత నెల 13.89శాతం పెరిగి 20,41,847 యూనిట్లకు చేరుకున్నాయి. గత నెల ట్రాక్టర్లు మినహా అన్ని విభాగాల్లో వాహనాల అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయి. ఈ యేడాది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగడం, ఎలక్ట్రానిక్ పరికరాల కొరత, కొత్త ఉద్గార నిబంధనల కారణంగా పెరిగే ధరలు పరిణామాలమధ్య అమ్మకాలు సింగిల్ డిజిట్‌కి పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా చెప్పారు. ఈ యేడాది వాతావరణ మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు నెమ్మదించవచ్చని ఫాడా అభిప్రాయపడింది. ఇప్పటికే మార్చిలో పడిన అకాల వర్షాలు, వడగళ్ల వాన వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వాహన విక్రయాలు ప్రతికూలప్రభావాన్ని ఎదుర్కొన్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



# ఆపిల్ దారిలోనే వాల్‌మార్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన యుఎస్ సంస్థలు ఒకదాని తర్వాత మరొకటి ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. నెలలు గడిచేకొద్దీ ఈ లిస్టులో కొత్త వారి పేర్లు వచ్చి చేరుతున్నాయి కానీ పరిస్థితుల్లో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. ఈ క్రమంలో మాంద్యం ముప్పు మధ్య ఆపిల్, వాల్‌మార్ట్ తాజా తొలగింపులపై కీలక ప్రకటన చేశాయి. అమెరికాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం వాల్‌మార్ట్ తమ కేంద్రాలలో పనిచేస్తున్న 2వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేస్తోంది. ఆన్‌లైన్ కస్టమర్ల అవసరాలకు మెరుగైన సేవలందించేందుకు కంపెనీ తన కార్యకలాపాలను సర్దుబాటు చేయాలని యోచిస్తోందని పేర్కొంది. టెక్సాస్‌లోని ఫోర్ట్ వర్త్‌లో వెయ్యి మంది ఉద్యోగులను, పెన్సిల్వేనియాలో 600 మందిని, ఫోరిడాలో 400 మందిని, న్యూజెర్సీలో దాదాపు 200 మంది ఉద్యోగులను వాల్‌మార్ట్ తొలగించనున్నట్లు తెలుస్తోంది. కంపెనీ గత నెల రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ త్వరలో పెద్ద తొలగింపులను చూడబోతున్నట్లు వెల్లడించింది. అయితే తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు సంస్థలో ఇతర పాత్రలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని కంపెనీ నొక్కి చెప్పింది. జనవరితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో కంపెనీ అంతర్జాతీయ వ్యాపార నిర్వహణ ఆదాయం ఏకంగా 72శాతం తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోవడంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. గ్లోబల్ అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఐఫోన్ తయారీదారు ఆపిల్ కూడా తన వర్క్‌ఫోర్స్‌ను తగ్గించుకోవడానికి సన్నాహాలు ప్రారంభించింది. కంపెనీ తన కార్పొరేట్ రిటైల్ టీమ్‌లలోని కొన్ని స్థానాల నుంచి ఉద్యోగులను తొలగించబోతున్నట్లు తాజాగా వెల్లడైంది. అయితే వాస్తవంగా కంపెనీలో ఎంత మంది ఉద్యోగులను తొలగించారనే వివరాలు స్పష్టంగా వెల్లడికాలేదు. ఆపిల్ తాజా చర్యలను తొలగింపుల కంటే క్రమబద్ధీకరించే ప్రయత్నంగా చూస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా స్టోర్ల నిర్వహణను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయని కంపెనీ చెబుతోంది.




# పెట్రో ఉత్పత్తులపై విండ్ ఫాల్ టాక్స్ రద్దు

**ముంబై, ఏప్రిల్ 4:** చమురు ఉత్పత్తి దేశాలు ఆకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయంతో ఉత్పత్తిపై విధిస్తున్న విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించింది. దీనికి ముందు టన్నుకు రూ.3,500 చొప్పున చమురుపై పన్నును కేంద్రం వసూలు చేసింది. డీజిల్‌పై విండ్‌ఫాల్ పన్నును లీటరుకు గతంలో ఉన్న ఒక రూపాయి నుంచి 50 పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం, ఎటిఎఫ్‌పై విండ్‌ఫాల్ పన్నును పూర్తిగా తొలగిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. చమురు కంపెనీలు ఊహించని విధంగా భారీ లాభాలను ఆర్జించినప్పుడు విండ్‌ఫాల్ పన్నును కేంద్రప్రభుత్వం విధిస్తుంది. జులైలో కంపెనీలకు అధిక లాభాలు వస్తున్న తరుణంలో ఈ పన్నును విధించింది. బ్రెంట్ క్రూడాయిల్ ధరలను అనుకరిస్తూ జులై 2022లో ముడి చమురుపై విండ్‌ఫాల్ పన్నులు టన్నుకు 23,250రూపాయలుగా అప్పట్లో కేంద్ర ప్రభుత్వం వసూలు చేసింది. ఆ తర్వాత మార్చి 21, 2023న దానిని టన్నుకు రూ.3,500కి తగ్గించింది. అయితే తాజాగా ఒపెక్ దేశాల కూటమి ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో సోమవారం చమురు ధర దాదాపు 6శాతం పెరిగి బ్యారెల్‌కు 84.58 డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం రెండవ అర్ధభాగంలో భారత్ బ్యారెల్ చమురును 73.74 డాలర్ల శ్రేణిలో కొనుగోలు చేసింది. ప్రస్తుతం నిపుణుల అంచనా ప్రకారం రానున్న కాలంలో చమురు బ్యారెల్ ధర 100 డాలర్లకు చేరుకుంటుందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణం మొండిగా కొనసాగుతున్న తరుణంలో పెరుగుతున్న చమురు ధరలు పరిస్థితులను మరింత క్లిష్టతరంగా మారతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# వాణిజ్యం

# ఐపిఒకు మ్యాన్‌కైండ్ ఫార్మా!

**ముంబై, ఏప్రిల్ 4:** అమ్మకాలపరంగా దేశంలో నాలుగవ అతిపెద్ద ఔషధ సంస్థ. 2022 ఆర్థిక సంవత్సరానికి అమ్మకాల పరిమాణంలో రెండవ అతి పెద్దదిగా రికార్డు సృష్టించింది. తాజాగా కంపెనీ ఈ నెలలో తన ఐపిఒను మార్కెట్లోకి తీసుకొస్తోందని సమాచారం ఉన్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో కంపెనీ దాదాపు రూ.4,200 కోట్ల నుంచి రూ.4,700 కోట్లను ఐపిఒ ద్వారా సమీకరించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్లాన్ ఆచరణలోకి వచ్చినట్లయితే 2020లో గ్లాండ్ ఫార్మా చేపట్టిన రూ.6,480 కోట్ల ఐపిఒ తర్వాత ఈ విభాగంలో అతిపెద్దదిగా నిలవనుంది. ఢిల్లీకి చెందిన ఫార్మా మేజర్ గతంలో సెప్టెంబర్ 2022లో సెబీకి తన ఐపిఒకు సంబంధించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పేపర్లను దాఖలు చేసింది. ప్రస్తుతం మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రైవేట్ ఈక్విటీ సంస్థ క్రిస్ కేపిటల్, కేపిటల్ ఇంటర్నేషనల్ మద్దతుతో కొనసాగుతోంది. కంపెనీకి చెందిన మ్యాన్‌ఫోర్స్ కండోమ్‌లు, ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ప్రీగా న్యూస్ ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ బ్రాండ్ అన్‌వాంటెడ్-72 మార్కెట్లో చాలా పాపులర్ అయ్యాయి. పైగా మ్యాన్‌ఫోర్స్ అత్యధికంగా అమ్ముడైన కండోమ్ బ్రాండ్‌గా నిలిచింది. ప్రస్తుతం కంపెనీ వేగంగా వృద్ధి చెందుతోంది. అయితే ఐపిఒ వార్తలపై ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మాను రమేష్ జునేజా స్థాపించారు. సంస్థ 1995లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీగా అవతరించింది. కంపెనీ దీర్ఘకాలిక, తీవ్రమైన చికిత్సా రంగాల్లో మెడికల్ ఫార్ములేషన్లను అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ చేయడంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో కన్స్యూమర్ హెల్త్‌కేర్ ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చింది. 2022 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 97.60 శాతం దేశీయ మార్కెట్ల నుంచి వస్తోంది.




# మహావీర్ జయంతికి మార్కెట్లు క్లోజ్

**ముంబై, ఏప్రిల్ 4:** ఏప్రిల్ 4న దేశీయ స్టాక్ మార్కెట్లకు మహావీర్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో బాంబే స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లు మూతపడ్డాయి. అయితే దేశంలోని ప్రముఖ కమోడిటీ ఎక్ఛేంజ్ ఎంసిఎక్స్ కూడా మొదటి ట్రేడ్ సెషన్ కోసం మూసివేయబడింది. కానీ సాయంత్రం 5 గంటలకు రెండవ సెషన్ కోసం తెరవబడింది. వారాంతపు సెలవును పరిగణలోకి తీసుకుంటే 2023 సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్లు 12 రోజుల పాటు సెలవులను కలిగి ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ నెలలోని సెలవులను గమనించినట్లయితే బిఎస్ఇ వెబ్‌సైట్ ప్రకారం ఏప్రిల్ 4న మహావీర్ జయంతి, ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రేడింగ్ నిలిపివేయబడుతుంది. ఇవి కాకుండా వారాంతపు సెలవుల్లో కూడా మార్కెట్లు అందుబాటులో ఉండవని ఇన్వెస్టర్లు గమనించాలి. ఈ వారం స్టాక్ మార్కెట్లు చాలా ఒలటాలిటీని ఎదుర్కో నున్నాయి. సోమవారం మార్కెట్లు ప్రారంభానికి ముందుగానే ఒపెక్ దేశాలు తమ క్రూడాయిల్ ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ఆ ఒత్తిడి కనిపించింది. ఇప్పటికే ఉన్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు, వడ్డీరేట్ల పెంపు వల్ల కొనసాగుతున్న ఆందోళనలకు ఈ నిర్ణం ఆజ్యం పోసింది. దీనికి తోడు రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వడ్డీరేట్ల పెంపు ప్రకటర ఉంటుందా? లేఈసారికి రేట్ల పెంపును సభ్యులు వాయిదా వేస్తారా అనే ప్రకటన కోసం మార్కెట్లు ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు ఈ వారం పెట్టుబడులు ప్రయాణం కొంత ఆందోళనకరంగానే ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.